

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కర్నూలు
ఆదివారం 13 ఆగస్టు 2017 | 16





పర్యావరణ గణపతి

బంకమట్టితో భారీ విగ్రహాలు

పశ్చిమ బెంగాల్ కళాకారుల ప్రతిభ

కర్నూలులో మట్టి ప్రతిమలు

భక్తుల నుంచి తొలిపూజ అందుకునే వినాయకుడి వేడుక మరికొద్ది రోజుల్లో రానుంది. జిల్లాలో తొమ్మిది రోజుల పాటు నవరాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా నిర్వహిస్తారు. ఈ ఏడాది మంటపాల్లో పర్యావరణ పరిరక్షణ గణపతులు కొలువుదీరనున్నారు. నగర శివారులోని కల్లూరు రామాలయం పక్కన పశ్చిమ బెంగాల్ రాష్ట్రానికి చెందిన కొందరు కళాకారులు వీటిని తయారు చేస్తున్నారు. పర్యావరణ సమతుల్యాన్ని పాటిస్తూ బంకమట్టి, ఇసుక, కర్ర ముక్కలు, ఎండుగడ్డి, జనపనార తాళ్లు, నీటి రంగులతో ఈ ప్రతిమలను రూపొందిస్తున్నారు. 8

← కల్లూరులో రూపుదిద్దుకుంటున్న వినాయకుడి మట్టి విగ్రహం



14

నీటి లెక్కలు తేలేది నేడే

టీబీ డ్యాంలో 48 టీఎంసీలు

ఆయకట్టు కింద పంటల సాగుకు సమాయత్తమవుతున్న రైతులు

బెంగళూరులో నేడు సాగునీటి సలహా మండలి సమావేశం



గుబుల్.. గుబుల్‌గా!

ఓట్ల చీలికపై అభ్యర్థుల్లో ఆందోళన.. కాంగ్రెస్, ఆర్‌పీఎస్ పోటీ ఏం చేస్తుందో..?

నష్టపోతామని వైసీపీలో ఆందోళన.. ఓటు బ్యాంక్ చీలకుండా టీడీపీ కసరత్తు

సామాజిక వర్గాల వారీగా ఇరుపార్టీల అంచనాలు షురూ

నంద్యాల ఉప ఎన్నికలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఓట్ల కోసం కుస్తీ పడుతున్నారు. ఏ సామాజిక వర్గం ఎటు వైపు మొగ్గు చూపుతుంది? బరిలో ఉన్న ఇతర అభ్యర్థులు ఏ వర్గం ఓట్లు చీలుస్తారు? ఆ చీలికల వల్ల ఏ మేరకు నష్టం వాటిల్లుతుంది? తమ ఓటు బ్యాంక్ చేజారకుండా ఏం చేయాలి? అని అధికార, ప్రతిపక్ష అభ్యర్థులు ఓటర్ల జాబితాను ముందేసుకొని కసరత్తు చేస్తున్నారు. ప్రధానంగా కాంగ్రెస్, రాయలసీమ పరిరక్షణ సమితి అభ్యర్థులు బరిలో ఉండటంతో.. వారి వల్ల తమకు నష్టం జరుగుతుందేమోనని వైసీపీ నాయకులకు గుబులుగా ఉంది. తమకు పట్టు ఉన్న సామాజిక వర్గాల్లో ఓట్లు చీలకుండా టీడీపీ జాగ్రత్త పడుతోంది. 9

7



టీడీపీ ప్రచారం షురూ

నంద్యాలలో శనివారం టీడీపీ అభ్యర్థి తరపున ఎంపీ టీజీ, సినీ నటుడు వేణుమాధవ్ తదితరులు ప్రచారం చేశారు.



అభివృద్ధే వైసీపీ ధ్యేయం

అధికారంలోకి వస్తే ఆదర్శ నంద్యాలగా మారుస్తాం

6 రోడ్‌షోలో వైఎస్ జగన్



డబ్బులు పంపిణీ చేస్తున్నట్టు మంత్రి సోమిరెడ్డి బయటపెట్టిన వీడియోలోని దృశ్యం

ప్రచారం మాటున పంపిణీ

ఓటుకు రూ.500 నుంచి రూ. 2 వేల దాకా..


నంద్యాలలో దొరికిపోయిన వైసీపీ

వీడియోలను బయట పెట్టిన మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

మెయిన్‌లో.. వివరాలు 7లో

ఎడమైతేనేం..?

• లెఫ్ట్ హ్యాండర్స్‌లో విభిన్న నైపుణ్యాలు • ప్రముఖుల్లో ఎంతో మంది ఎడమ చేతి వాటమే • నేడు ప్రపంచ లెఫ్ట్ హ్యాండర్స్ డే



ఎడమ చేత్తో రాస్తున్న చిన్నారులు

కర్నూలు(హాస్పిటల్): కుడి చేతివాటం వారితో పోల్చితే.. ఎడమ చేతి వాటం వారికి విభిన్న నైపుణ్యాలు ఉంటాయి. నలుగురిలో ప్రత్యేకంగా కనిపిస్తారు. ప్రముఖులెందరో ఎడమ చేతి వాటం వాళ్లే. వారికి మెదడు చురుగ్గా పని చేస్తుందని చెబుతారు. అయితే ఎడమ చేతితో రాసేవారిని ఎగతాళి చేసే వాళ్లూ ఉంటారు. దీన్నుంచి వారిని బైటపడేయడానికి ఏటా ఆగస్టు 13న వరల్డ్ లెఫ్ట్ హ్యాండర్స్ డే నిర్వహిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా లెఫ్ట్ హ్యాండర్స్‌కు మద్దతుగా 1976 ఆగస్టు 13న తొలిసారి ప్రత్యేక దినోత్సవాన్ని నిర్వహించారు. ఎడమ చేతి వాటం ఉన్న వారు ఆత్మస్థైర్యం కల్పించడానికి ఇలా లెఫ్ట్ హ్యాండర్స్ డే చేపట్టారు. సమాజంలో అధికశాతం కుడిచేతి వాటం వాళ్లే ఉన్నారు. వాళ్లకు అనుగుణంగానే కొన్ని రకాల సాంకేతిక పరికరాలు రూపొందించారు. వాటిని ఉపయోగించడంలో ఎడమ చేతివాటం ప్రజలు తీవ్ర ఇబ్బందిపడతారు. ఇలాంటి సమస్యలు అధిగమించి కుడిచేతి వాటం వారితో పోటీ పడేలా స్ఫూర్తి ఇవ్వడానికి ఏటా లెఫ్ట్ హ్యాండర్స్ డే నిర్వహిస్తున్నారు.

లెఫ్ట్ హ్యాండర్స్‌లో ప్రముఖులు

ఎడమ చేతివాటం కలిగిన వారిలో ప్రపంచ వ్యాప్తంగా ఎంతో మంది ప్రముఖులు వున్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ, అమెరికా మాజీ అధ్యక్షుడు ఒబామా, బిల్ గేట్స్, అరిస్టాటిల్, అలెగ్జాండర్, మేడం క్యూరీ, జార్జ్‌బుష్, బిల్ క్లింటన్, రోనాల్డ్ రాగన్, క్రికెటర్లు అలెన్ బోర్డర్, సౌరవ్ గంగూలి, యువరాజ్ సింగ్, కరణ్‌జోహార్,అమితాబ్ బచ్చన్ వంటి ప్రముఖులు ఈ జాబితాలో ఉన్నారు. ఈ జాబితాలో ఉన్నవారు ఏదో ఒక సందర్భంలో ఎడమ చేతివాటం వల్ల ఇబ్బంది పడినవారే.

జన్యుపరమైన కారణాలతోనే..

ప్రపంచ వ్యాప్తంగా జనాభాలో 88-99 శాతం మంది రైట్ హ్యాండర్స్ ఉండగా, 7 నుంచి 9 శాతం మంది లెఫ్ట్ హ్యాండర్స్ ఉన్నారు. 1-2 శాతం మంది రెండు చేతులను వినియోగించగలరు. జన్యుపరమైన కారణాలే లెఫ్ట్ ఆర్ రైట్ అనేది నిర్ణయిస్తామని నిపుణులు చెబుతున్నారు. రైట్ హ్యాండర్స్ మెదడులోని ఎడమ వైపు 90 శాతం ప్రభావవంతంగా ఉంటే లెఫ్ట్ హ్యాండర్స్‌కు మెదడులోని కుడి, ఎడమలు సమాన ప్రభావవంతంగా పని చేస్తాయని చెబుతున్నారు.

ఇవి అనుకూలతలు

- కుడి చేతి వాటంగల వారితో పోల్చుకుంటే ఎడం చేతి అలవాటు ఉన్న వారిలో కొన్ని అనుకూలతలు ఉన్నట్లు పలు సర్వేల్లో వెల్లడైంది.
- డ్రైవింగ్ టెస్ట్‌లో కుడి చేతివాటం వారి కంటే ఎడమ చేతి వాటం వారు విశేషంగా రాణిస్తున్నారు.
- యుఎస్ నేషనల్ బ్యూరో ఆఫ్ ఎకనామిక్స్ రీసెర్చ్ ప్రకారం ఎడమ చేతి వాటం వాళ్లు కుడి చేతి వాటం వారి కంటే 15 శాతం అధికంగా అర్జించే పనులు చేస్తున్నారు.
- రైట్ హ్యాండర్స్‌తో పోల్చితే లెఫ్ట్ హ్యాండర్స్ అత్యంత వేగంగా కంప్యూటర్ కీ బోర్డుపై టైప్ చేయగలరు. నిర్ణీత సమయంలో రైట్ హ్యాండర్స్ 450 పదాలు టైప్ చేస్తే లెఫ్ట్ హ్యాండర్స్ 3400 వర్డ్ పదాలు టైప్ చేయగలరని సర్వే ద్వారా తేలింది.
- వేగంగా ఆలోచించడంలో, సమస్యలను పరిష్కరించుకోవడంలో రైట్ హ్యాండర్స్ కంటే లెఫ్ట్ హ్యాండర్స్ వేగంగా ఉంటారు.
- టెన్నిస్, బ్యాడ్మింటన్ వంటి క్రీడల్లో విజువల్ ఆర్ట్స్ క్రియేషన్స్‌లో అద్భుతంగా రాణించగల సామర్థ్యం కుడిచేతి వారికంటే ఎడమ చేతి వారికే ఎక్కువగా ఉంటుంది.

ప్రతికూలతలు

- కంప్యూటర్ వినియోగించే సమయంలో కీబోర్డు, మౌస్ విషయంలో కొంత ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది.
- సమాజంలో చిన్న ఎడమచేతితో పనులు చేస్తున్న వారిని అదోలా చూస్తారు.

నలుగురిలో ప్రత్యేకంగా కనిపిస్తాం



చిన్నప్పటి నుంచి ఎడమచేతితో రాయడం అలవాటు. టీచర్లు, తల్లిదండ్రులు కూడా అభ్యంతరం చెప్పలేదు. ఎడమ చేత్తో రాసినా పరీక్షల్లో ఇతర విద్యార్థుల కంటే నేనే ముందుండేవాడిని. షటిల్ కూడా ఎడమచేత్తోనేఆడతా.ఇలా నలుగురిలో ప్రత్యేకంగా కనిపించడం సంతోషంగా ఉంటుంది.

- సామెల్ సుకుమార్ సమాచార శాఖ

ఎలాంటి ఇబ్బందీ లేదు



చిన్నప్పటి నుంచీ లెఫ్ట్‌హ్యాండ్‌తో రాస్తున్నా.మిగతా పనులు కూడా ఎడం చేత్తోనే. ఎలాంటి ఇబ్బందులు లేవు. ఎడమచేతివాటం వారిపై సమాజంలో చిన్న చూపు ఉంటుంది. కానీ వాటిని పెద్దగా పట్టించుకోలేదు.

- ఎం. నాగరాజు, రక్ష మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, కర్నూలు

వేగంగా రాస్తాను



ఎడమచేత్తో రాయడం అలవాటు. మా ఇంట్లో వాళ్లు వద్దని చెప్పలేదు. అలవాటైంది కాబట్టి చాలా వేగంగా రాస్తాను. మా క్లాస్‌లో నేను ఒక్కడినే ఎడమచేతితో రాస్తాను. ఇది ఒక ప్రత్యేకతగా ఫీలవుతున్నాను.

- జునైద్, 10వ తరగతి, రవీంద్రభారతి పాఠశాల

దేవుడిచ్చిన వరం



అందరూ ఎడమ చేత్తో రాయలేరు. ఇది నాకు దేవుడిచ్చిన వరం అనుకుంటా. నన్ను ఎవ్వరూ ఎడమచేత్తో రాస్తున్నావని హేళన చేయడం లేదు. అన్ని పనులు బాగానే చేసుకుంటా. పాఠశాలలో నిర్వహించే పరీక్షలు కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా రాస్తున్నా. అందరికితో సమానంగా రాయగలుగుతున్నా.

- మౌలాలి, 8వ తరగతి, రవీంద్రభారతి పాఠశాల

జైన్ పరిశ్రమ భూముల్లో వాగుల పూడ్చివేత

అనుమతి లేదంటున్న మైనర్ ఇరిగేషన్ అధికారులు



వాగుల మళ్లింపునకు కొత్తగా తీసిన కాలువ

జూపాడుబంగ్లా: మండలంలోని తంగడంచలో జైన్ పరిశ్రమ ఏర్పాటు కోసం ఇచ్చిన భూముల్లో వాగులను పూడ్చి నీటిని పక్కకు మళ్లిస్తున్నారు. జైన్ పరిశ్రమ భూముల్లో పగిడిచెర్ల, సుద్దవాగులు ప్రవహిస్తాయి. మండ్లెం, తంగడంచ చెరువులు నిండిన తరువాత మిగిలిన నీరు ఈ వాగుల ద్వారానే పరిశ్రమ భూముల నుంచి కేసీ కాలువ కింది భాగానున్న నేలగండి వాగులో మీదుగా శ్రీశైలం బ్యాక్‌వాటర్‌లో కలుస్తాయి. సహజసిద్ధంగా ఏర్పడిన వాగులను జైన్ పరిశ్రమ నిర్వాహకులు ఎలాంటి అనుమతులు లేకుండా పూడ్చి పక్కకు మళ్లించడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో రైతుల సమాచారం మేరకు వాగును పరిశీలించేందుకు మీడియా ప్రతినిధులు వెళ్లగా జైన్ పరిశ్రమ అధికారులు అడ్డుకున్నారు. మండల, జిల్లా అధికారులు,కలెక్టర్‌తో అనుమతి లెటర్ తీసుకుని వస్తేనే ఫొటోలు తీసేందుకు, వాగును పరిశీలించేందుకు అనుమతి ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం భూములను తమకు అప్పగించిందని, ఈ భూముల్లోకి ఎవరు అడుగు పెట్టకూడదని అడ్డుకున్నారు. వాగులను మళ్లించడం, పూడ్చడం తమ ఇష్టమని, తమపై అధికారుల అనుమతి లేనిదే ఎవరినీ లోపలికి రాన్వీమని పత్రిక విలేకర్లతో వాగ్వివాదానికి దిగారు. వాగుల పూడ్చివేత, మళ్లింపుపై మైనర్ ఇరిగేషన్ రవికుమార్‌ను వివరణ కోరగా జిల్లా కలెక్టర్ అనుమతి తీసుకుని వాగులను పూడ్చి మళ్లించాలని జైన్ పరిశ్రమ నిర్వాహకులను ఆదేశించామన్నారు. ఇంత వరకు వారు ఎలాంటి అనుమతి పత్రాలు తమకు ఇవ్వలేదని మైనర్ ఇరిగేషన్ డీఈ తెలిపారు. వాగులను పరిశీలించి పూడ్చివేత, మళ్లింపుపై పై అధికారులకు నివేదిస్తామని తెలిపారు.

బీజేపీ చేతిలో టీడీపీ, వైసీపీ కీలు బొమ్మలు: పీసీసీ



ప్రచారం నిర్వహిస్తున్న రఘువీరారెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): బీజేపీ చేతిలో టీడీపీ, వైసీపీలు కీలుబొమ్మలుగా మారాయని పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పాదయాత్ర శనివారం మండలంలోని చాబోలు మీదుగా విజయ పాల డెయిరీ, పొన్నాపురం, ఎన్‌జీవో కాలనీ, సాయిబాబా నగర్, దేవనగర్, వీసీ కాలనీ, చర్చి సెంటర్, చామకాల్వ సెంటర్ మీదుగా సంజీవనగర్ వరకు చేరుకుంది. ఈ సందర్భంగా రఘువీరారెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు, జగన్‌లు తమ కేసుల నుంచి బయట పడేందుకు మోదీని ప్రసన్నం చేసుకుంటున్నారని, వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రయోజనాలను పక్కన పెట్టి బాబు, జగన్‌లు ఇద్దరూ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని ధ్వజమెత్తారు. రాష్ట్ర విభజన చట్టం హామీలను ఎన్‌డీఏ ప్రభుత్వం ఒక్కటి కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్‌లోనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పిస్తుందని అన్నారు. గతంలో నంద్యాల పార్లమెంట్ నియోజకవర్గం నుంచి ప్రధాని అభ్యర్థిగా పీవీ నరసింహారావుకు భారీ మెజార్టీని ఇవ్వటంతో నంద్యాలలో భారీ ఎత్తున అభివృద్ధి జరిగిందని, కేవలం ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీ అభివృద్ధి జపం చేస్తూ ఓట్లను దండుకోవాలని చూస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ తోనే సుపరిపాలన, రాష్ట్ర సమగ్రాభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు. ఉప ఎన్నిక ల్లో కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతోందని, ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందని చెప్పారు. కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సీహెచ్ మోహన్‌రావు, వెంకటరావు, లక్ష్మీనరసింహయాదవ్, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి: జేఏసీ

కర్నూలు(రాజ్‌విహార్): విద్యుత్ శాఖలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న వేలాది మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులు జేఏసీ చైర్మన్ వై. శరత్‌కుమార్, జిల్లా కన్వీనర్ మధుకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక ఐటీఐ కళాశాలలో కాంట్రాక్ట్ ఉద్యోగుల సమావేశం జరిగింది. తెలంగాణలో విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు 20,907 మందిని క్రమబద్ధీకరించేందుకు మార్గదర్శకాలు జారీ అయ్యాయన్నారు. నేడో రేపో తెలంగాణలో కార్మికులు రెగ్యులర్ అవుతారని, ఇక్కడ కూడా 22,000 మంది కాంట్రాక్ట్ కార్మికులను సంస్థలో విలీనం చేయాలని కోరారు. ఏళ్ల తరబడి పనిచేస్తున్నా ఉద్యోగ భద్రత లేక దీనస్థితిలో ఉన్న తమ కుటుంబాల ఆవేదనను అర్థం చేసుకోవాలన్నారు.

రెగ్యులర్ ఉద్యోగ సంఘాల మద్దతు

ఉద్యోగ భద్రత లేకుం డా ఏళ్ల తరబడి పనిచేస్తున్న విద్యుత్ కాంట్రాక్ట్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగ సం ఘాలు 1104 యూనియన్, బీసీ యూనియన్, ఎస్సీ, ఎస్టీ, ఇం జనీర్స్ అసోసియేషన్, బహుజన సంఘాలు అండగా నిలిచాయి. ఈ సందర్భంగా కృష్ణయ్య, రామరాజు, బెళగల్ హుసేనీ, దేవసాయం మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ద్వారా విద్యుత్ యాజమాన్యాలపై ఒత్తిడి తీసుకొచ్చి పర్మినెంట్ చేయించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జునప్రసాద్, ఉశేనయ్య, సతీష్, చంద్రశేఖర్, శ్రీనివాసులు, రమేష్, ప్రతాప్, కాంట్రాక్ట్ కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

దొర్నిపాడు: మండలంలోని దొర్నిపాడు ఎస్సీ కాలనీకి చెందిన పెద్దమాదిగ గంగాధర్ (27) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. దేవరాయపురం గ్రామానికి చెందిన లక్ష్మీనర్సమ్మతో ఏడేళ్ల క్రితం పెళ్లైంది. మూడేళ్ల నుంచి దేవరాయపురంలోని అత్తమామల వద్ద నే ఉంటున్నారు. కొన్ని నెలల నుంచి స్వ గ్రామం దొర్నిపాడుకు వెళ్దామని భార్యకు చెబుతుండేవాడు. ఆమె రాకపోవడంతో మనస్తాపం చెంది శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని మృతి చెందాడని మృతుడి కుటుంబ సభ్యులు చెప్పాడు. గంగాధర్ తల్లి అంకాలమ్మ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ రామ్మోహన్‌రెడ్డి శనివారం తెలిపారు.

పెళ్లికి వచ్చి అనంత లోకాలకు..


మృతి చెందిన రామచంద్రారెడి

ఆళ్లగడ్డ: పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాలులో జరుగుతున్న వివాహానికి వచ్చి ఆర్టీసీ బస్సు ఢీ కొన్న ప్రమాదంలో రుద్రవరం మండలం ముత్తలూరు గ్రామానికి చెందిన నంద్యాల రామచంద్రారెడ్డి (35) అక్కడికక్కడే శనివారం మృతి చెందాడు. మైదుకూరు నుంచి ఆళ్లగడ్డకు వస్తున్న ఆర్టీసీ బస్సు మోటార్‌సైకిల్‌పై రోడ్డు దాటుతున్న రామచంద్రారెడ్డిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అదే పెళ్లికి వచ్చిన పుచ్చకాయల పల్లెకు చెందిన నర్సిరెడ్డి, వెంకట్రామిరెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. రామచంద్రారెడ్డి అక్కడిక్కడే చనిపోయాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఎస్‌ఐ చంద్రశేఖర్ రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గణేశ్ నిమజ్జనోత్సవాన్ని ప్రశాంతంగా నిర్వహించాలి

ఉత్సవ సమితి ప్రతినిధులకు కలెక్టర్ సూచన


నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై మాట్లాడుతున్న కలెక్టర్ సత్యనారాయణ

కర్నూలు (కల్చరల్): కర్నూలు నగరంలో గణేశ్ నిమజ్జనోత్సవాన్ని అధికారులు, గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి సభ్యులు సమన్వయంతో, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సత్యనారాయణ ఆదేశించారు. శనివారం రాత్రి కలెక్టర్ కార్యాలయం సమావేశ భవనంలో గణేశ్ నిమజ్జనోత్సవ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జేసీ-2 రామస్వామి, డీఆర్వో గంగాధర్ గౌడ్, డీఎస్పీ రమణమూర్తి, గణేశ్ ఉత్సమ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఏడాది నిర్వహించిన నిమజ్జనంలో వచ్చిన ఇబ్బందులు, సమస్యలు పునరావృతం కాకుండా, ప్రజలంతా అన్నదమ్ముల్లా కలిసి మెలసి నిమజ్జనోనత్సవాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరపున ఏర్పాట్లు చేస్తామన్నారు. సెప్టెంబర్ 2న గణేశ్ నిమజ్జనం, బక్రీదు పండుగ ఒకేరోజు రావడంతో ఇరువర్గాల వారికి ఇబ్బందులు లేకుండా సామరస్యంగా ఉత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు, పోలీసు బందోబస్తు, విద్యుత్తు సరఫరా ఏర్పాట్లపై గతంలో లాగే నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. సుంకేసుల రిజర్వాయర్‌లో కూడా నీటి కొరత ఉందని, ఆ రోజులోగా వర్షాలు వస్తే సమస్య ఉండదని, లేని పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాల్సి వస్తుందని అన్నారు. విగ్రహాలు కూడా సూచించిన రూట్లలోనే అనుమతించాలని అన్నారు. కేసీ కెనాల్, నగరంలో పారిశుధ్యంతోపాటు భక్తులకు తాగునీటి సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. విగ్రహ మంటపాలు ఊరేగింపులో సౌండ్ పొల్యూషన్ లేకుండా నియంత్రించాలని కమిటీ సభ్యులకు కలెక్టర్ సూచించారు. విద్యుత్తు అంతరాయం లేకుండా చూడటంతోపాటు ఊరేగింపులో విద్యుత్తు తీగల సర్దుబాటు చేసేందుకు కూడా ప్రత్యేక సిబ్బందిని కేటాయించాలని ఏపీఎస్‌పీడీసీఎల్ ఎస్‌ఈని ఆదేశించారు. నగర ప్రజల క్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని కెనాల్ చుట్టూ, అవసరమైన రద్దీ ప్రాంతాల్లో బారికేడింగ్ ఏర్పాటు చేయాలని ఆర్‌అండ్‌బీ ఈఈని ఆదేశించారు. కెనాల్‌లో మూడు షిఫ్టులలో గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ డీడీని ఆదేశించారు. అక్రమ మద్యం నిషేధించడంతోపాటు ఊరేగింపులో మద్యం తాగి పాల్గొనకుండా చూడాలని పోలీసులను కోరారు. డీఎస్పీ రమణమూర్తి మాట్లాడుతూ ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కేంద్ర కమిటీ ప్రధాన కార్యదర్శి రంగస్వామి మాట్లాడుతూ 400 కేవీ క్రేన్‌తోపాటు కండీషన్‌లో ఉన్న మరో 4 క్రేన్లు, సిబ్బందిని సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి నగర కార్యాధ్యక్షుడు క్రిష్టన్న, ప్రధాన కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, కోశాధికారి సందడి సుధాకర్, ఉప ప్రధాన కార్యదర్శి కాళింగి నరసింహ వర్మ, నగర ఉపాధ్యక్షుడు సందడి మహేశ్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితుడి అరెస్టు

● హత్యకు ఉపయోగించిన మంగలి కత్తి స్వాధీనం


నిందితుడి వివరాలను వెల్లడిస్తున్న సీఐ శ్రీనివాస రెడ్డి

కోవెలకుంట్ల: మద్యం మత్తులో ఘర్షణ తలెత్తి హత్యకు దారి తీసిన ఘటనలో నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. సీఐ శ్రీనివాస రెడ్డి కథనం మేరకు.. కోవెలకుంట్ల మండలం సౌదరదిన్నెకు చెందిన రంగాపురం హుస్సేన్‌సాహెబ్, కలుగొట్ల గ్రామానికి చెందిన మంగళి మద్దయ్య చాలాకాలం క్రితం మద్యం తాగుతూ ఘర్షణ పడ్డారు. అదే రోజు హుస్సేన్ సాహెబ్‌ను మంగలి మద్దయ్య తన వద్ద ఉన్న మంగళి కత్తితో గొంతు కోసి సెల్‌ఫోన్‌తో పారిపోయాడు. గుంటూరు జిల్లా గురుజాల మండల కేంద్రంలో మద్దయ్యకు అక్క లక్ష్మీదేవి ఉంది. ఆమె గోపి అనే వ్యక్తితో వివాహేతర సంబంధ కొనసాగించేంది. గోపిని కూడా మద్దయ్య గొడ్డలితో నరికి చంపడంతో అక్కడ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని సీఐ చెప్పారు. నిందితుడు శనివారం కోవెలకుంట్లలో సంచరిస్తుండగా అరెస్టు చేసి హత్యకు ఉపయోగించిన మంగళి కత్తిని స్వాధీనం చేసుకొని కోర్టులో హాజరు పరిచారు. న్యాయమూర్తి మద్దయ్యను రిమాండుకు ఆదేశించారు.

నాయకత్వ లక్షణాలు పెంచుకునేందుకు ఎన్నికల కార్యక్రమం

నంద్యాల (ఎడ్యుకేషన్): విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు ఎన్నికల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక చామకాలవ సెంటర్‌లోని చైతన్య పాఠశాలలో నమూనా ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు. వీటిలో భాగంగా హెడ్‌బాయ్, హెడ్‌గర్ల్, సీసీప కెప్టెన్, స్పోర్ట్స్ కెప్టెన్ తదితర విభాగాల్లో ఎంపికలు చేశారు. విద్యార్థులు ఓటు ఎలా వేయాలో, ఎలాంటి నాయకులను ఎన్నుకోవాలో చైతన్య విద్యాసంస్థల అసిస్టెంట్ ఏజీఎం ప్రశాంత్‌కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుధీర్, ఏవో బాబు, అకడమిక్ డీన్ మద్దిలేటి, వీణ, కళ్యాణి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులు చరిత్ర హీనులే

టీడీపీ ప్రచారంలో ఎంపీ ఎస్పీవై రెడ్డి కుమార్తెలు




ప్రచారం నిర్వహిస్తున్న సుజల, అరవిందరాణి

నంద్యాల టౌన్: అభివృద్ధి నిరోధకులు చరిత్ర హీనులుగా మిగిలిపోతారని నంది సంస్థల యజమాని సుజల అన్నారు. ఉప ఎన్నికలో భాగంగా సుజల కాంత్రినగర్‌లో పర్యటించగా రెండో కుమార్తె అరవిందరాణి 31వ వార్డులో పర్యటించారు. అల్లుడు సురేష్ 29వ వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా సుజల మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి టీడీపీ వల్లనే జరుగుతుందన్నారు. చరిత్రలో ఎప్పుడూ లేని విధంగా నంద్యాల అభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు రూ.1400 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. పేదలకు 13 వేల ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదన్నారు. అరవిందరాణి మాట్లాడుతూ ఎస్పీవై రెడ్డి ఆశీస్సులతో ప్రజా సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పట్టణంలో వేలాది మంది వీధి వ్యాపారులకు సొంత నిధులతో పన్నులు చెల్లించి వారిని ఆదుకున్నట్లు తెలిపారు. పేదల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. పట్టణ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో సర్పంచ్ కొండారెడ్డి, అమానుల్లా, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఓటు వేయండి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాలలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓటు వేయాలని ఎంపీ ఎస్పీవై రెడ్డి కూతురు, నంది గ్రూపు సంస్థల ఎండీ సుజల అన్నారు. శనివారం ఎంపీ కుటుంబ సభ్యులు సుజల, సురేష్, అరవిందరాణిలు 29,30 వార్డుల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నంద్యాల అసెంబ్లీ నియోజకవర్గ అభివృద్ధి టీడీపీతోనే సాధ్యమవుతుందన్నారు. అభివృద్ధిని చూసి ఓటమి భయం పట్టుకొని వైసీపీ నేతలు చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వార్డు కో-ఆర్డినేటర్ అజమీల్, టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నంద్యాల అభివృద్ధి చరిత్రలో నిలిచిపోతుంది

మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి



ఓట్లు అడుగుతున్న మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి

నంద్యాల: నంద్యాల నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులు చరిత్రలో నిలిచిపోతాయని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఎన్ అమర్‌నాథ్‌రెడ్డి అన్నారు. శనివారం భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించాలని కోరుతూ భీమవరం, పుసులూరు గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. రాత్రి పాండురంగాపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం, రోడ్ షో, ఇంటింటి ప్రచారాన్ని మరో మంత్రి భూమా అఖిల ప్రియ, ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డిలతో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ప్రతి పథకాన్ని ప్రజల చెంతకు చేర్చడమే టీడీపీ ధ్యేయమని అన్నారు. భూమా నాగిరెడ్డి నంద్యాల సమగ్రాభివృద్ధి కోసం ప్రతిపాదించిన ప్రతి పనిని పూర్తి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా దాదాపు 7 వేల రేషన్, 3 వేల కొత్త పింఛన్లను మంజూరు చేయించుకొని వారందరికీ కూర్చోబెట్టి భోజనాలు పెట్టించి కార్డులను పంపిణీ చేసిన నేతగా జనం గుండెల్లో భూమా నాగిరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు. సాంప్రదాయానికి విరుద్ధంగా పోటీ పెట్టి పదవీ కాంక్షతో ముందుకు వస్తున్న వైసీపీ నేతలకు ఓటుతోనే సమాధానం చెప్పాలని ప్రజలను కోరారు. ఓట్లను కొనుగోలు చేసేందుకు వైసీపీ నాయకులు రూ.కోట్లు ఇప్పటికే గుమ్మరించారని విమర్శించారు. అభివృద్ధికి ప్రజలందరూ పట్టం కట్టాలని పిలుపు నిచ్చారు. మంత్రి అఖిలప్రియ మాట్లాడుతూ తనతండ్రి మరణాంతరం అసెంబ్లీ సాక్షిగా తమ కుటుంబానికి అండగా నిలుస్తానని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు నంద్యాల అభివృద్ధికి నిధులను చంద్రబాబు మంజూరు చేశారని పేర్కొన్నారు. ఉప ఎన్నికల కోసమే నిధులు మంజూరు చేశారని వైసీపీ నాయకులు చేస్తున్న విమర్శలు అర్థరహితమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టీడీపీతోనే అభివృద్ధి సాధ్యం: చమన్



42వ వార్డులో ప్రచారం చేస్తున్న చమన్, డాక్టర్ బాబన్

నంద్యాల (ఎడ్యుకేషన్): టీడీపీ ప్రభుత్వంతోనే నంద్యాల అభివృద్ధి సాధ్యమవుతుందని అనంతపురం జడ్పీ చైర్మన్ చమన్, నూర్‌బాషా దూదేకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బాబన్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో శనివారం 42వ వార్డులో చమన్, డాక్టర్ బాబన్‌లు టీడీపీకి మద్దతుగా విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నంద్యాల అభివృద్ధిని విస్మరించిన వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ప్రజలు అభివృద్ధిని ఆకాంక్షిస్తున్నారని, రానున్న ఉప ఎన్నికల్లో టీడీపీ విజయం తథ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా పామిడి మున్సిపల్ చైర్మన్ గౌస్‌పీర్, కౌన్సిలర్ గోరేముర్తుజా, డీడీజీ దస్తగిరి, నూర్‌బాషా, డాక్టర్ పర్ల దస్తగిరి, జయరామిరెడ్డి, సాల్మన్‌రాజు, మున్నా, ఆజాద్ పాల్గొన్నారు.

‘ఓట్లతో టీడీపీ రుణం తీర్చుకుంటాం’



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న దేవన్న

పాణ్యం: ఓట్లతో టీడీపీ రుణం తీర్చుకుంటామని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు కలబండి దేవన్న తెలిపారు. శనివారం పాణ్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల అభివృద్ధికి టీడీపీ ఎంతో కృషి చేసిందని పేర్కొన్నారు. మాలల అభ్యున్నతికి కృషి చేసిన చంద్రబాబుకు నంద్యాల ఉప ఎన్నికలో తమ సంపూర్ణ మద్దతు అందిస్తామన్నారు. సీఎంను కాల్చి చంపాలన్న జగన్ అభిప్రాయం మూర్ఖత్వమని పేర్కొన్నారు. మాలమహానాడు నాయకుడు దేవదత్తు, బనగానపల్లె, సంజామల మండలాల అధ్యక్షులు తిరిపాలు, జయరాముడు పాల్గొన్నారు.

పేకాటరాయుళ్లు అరెస్ట్

కోడుమూరు(రూరల్): మండలంలోని గోరంట్ల హంద్రీనది వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేశ్ కుమార్ తెలిపారు. స్థానిక హంద్రీ నది వద్ద కంపచెట్లలో పేకాట ఆడుతుండగా అందిన సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి నిర్వహించామని, వారి వద్ద నుంచి రూ. 3,800 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

వార్డులో టీడీపీ విస్తృత ప్రచారం

నంద్యాల: నంద్యాల పట్టణంలోని 15,16 వార్డుల్లో టీడీపీ ఎన్నికల ప్రచారం జరిగింది. డోన్ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్, ఏపీఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డిలు రోడ్ షో నిర్వహించారు. ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కేఈ ప్రతాప్ మాట్లాడుతూ అభివృద్ధి అంటేనే టీడీపీ ప్రభుత్వమని పేర్కొన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో టీడీపీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయమని పేర్కొన్నారు. ఈ ప్రచారంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సూర్య



మాట్లాడుతున్న ఆనంద్ సూర్య

నంద్యాల: రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ఘనత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వానిదేనని కార్పొరేషన్ చైర్మన్ ఆనంద్ సూర్య అన్నారు. శనివారం రాత్రి సూరజ్ గ్రాండ్ సమావేశ భవనంలో బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశం జరిగింది. కార్యక్రమానికి రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, కదిరి ఎమ్మెల్యే చాంద్‌బాషా, భూమా నాగిరెడ్డి కుమారుడు భూమా జగత్ విఖ్యాతరెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ డాక్టర్ ఎస్ఎండీ నౌమాన్‌లు పాల్గొన్నారు. రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల సంక్షేమానికి సమర్థవంతమైన చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తున్నదని అన్నారు. పేద విద్యార్థులకు భరోసా, యువతకు నైపుణ్యం, రాయితీ రుణాలు, వృద్ధులకు ఆసర, ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదని అన్నారు. ఆనంద్‌సూర్య మాట్లాడుతూ 271 బ్రాహ్మణ కుటుంబాలు కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆర్డినేటర్లు దుర్గా ప్రసాద్, హనుమంతరావు, పుట్టపర్తి కో-ఆర్డినేటర్ పార్వతమ్మ, డైరెక్టర్ శ్యామారావు, సూర్యనారాయణ, చిట్టిబొట్ల భరద్వాజశర్మ పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీని గెలిపించండి'

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ విజ్ఞప్తి చేశారు. శనివారం అయ్యప్పనగర్, మార్కెట్, రోజాకుంట, శ్రీనివాసనగర్, సంజీవనగర్, నాగులకుంట రోడ్డు, బైర్మల్ స్ట్రీట్, బస్టాండ్ ప్రాంతాల్లో అభ్యర్థి అబ్దుల్‌ఖాదర్, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహించారు. నాయకులు జంగాగౌతమ్, రమణ, వాసు, పర్వేజ్, చింతలయ్య, సిద్దయ్య, ఓబులేసు పాల్గొన్నారు.

'విప్లవం విజయవంతానికి కార్మిక వర్గం ముందుండాలి'

నంద్యాల టౌన్: విప్లవం విజయవంతం కావాలంటే కార్మిక వర్గం ముందుండాలని సీపీఎం జిల్లా నాయకుడు రమేష్‌కుమార్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు కార్మికులు గుండెకాయ వంటివారని, ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రైవేటీకరణ వల్ల కార్మికులు దుర్భర స్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. పార్టీని ప్రజలలోకి తీసుకొని వెళ్లడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్మిక, కర్షక యువజన, మహిళా, విద్యార్థి రంగాల్లో ఉన్న వారికి సూత్రబద్ధమైన నిర్మాణం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, మస్తాన్‌వలి, తోట మద్దులు, గౌసు, సద్దాం ఉసేన్, లక్ష్మణ్, శ్రీనివాసులు, సురేష్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రసంగిస్తున్న రమేష్‌కుమార్

రాయలసీమ వాదానికి ఓటు వేయండి: బైరెడ్డి

నంద్యాల టౌన్: రాయలసీమ వాదానికి ఓటు వేసి గెలిపించాలని రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఉప ఎన్నికలో భాగంగా పట్టణంలోని నడిగడ్డలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారం నిర్వహిస్తూ రాయలసీమ అన్యాయానికి గురవుతున్నదని, రాయలసీమను పరిరక్షించు కోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాయలసీమ కరువు సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాయలసీమ అభివృద్ధిపై మాట్లాడటం లేదని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీలు డబ్బుల పంపిణీకి పోటీ పడుతున్నాయని, ఆ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రచారంలో ఆర్‌పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న ఆర్‌పీఎస్ నాయకుడు బైరెడ్డి

టీడీపీ, వైసీపీకి చుక్కలు చూపిస్తున్నాం

పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి


మాట్లాడుతున్న తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ పార్టీలకు కాంగ్రెస్ పార్టీ గట్టిపోటీ ఇస్తుందని, ఆ పార్టీలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నామని మాజీ రాజ్యసభ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బరిలోకి దిగి ద్విముఖ పోటీని, త్రిముఖ పోటీగా మార్చిందన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అపూర్వంగా ఆదరించడం శుభపరిణామమని అన్నారు. గెలుపు కోసం టీడీపీ, వైసీపీ పార్టీల ప్రధాన ప్రజాప్రతినిధులు, ద్వితీయ శ్రేణి నాయకులు నంద్యాలలోనే మకాం వేసి ప్రచారం నిర్వహించడం ఆయా పార్టీల ఓటమి భయానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. మద్యం, డబ్బు ఏరులై పారుతోందని, దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని ఆయన కోరారు. భూమా, శిల్పా కుటుంబాల నుంచి నంద్యాల నియోజకవర్గ ప్రజలు విముక్తి పొందాలని కోరుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు నియంత పాలన, జగన్ అపరిపక్వ రాజకీయాలతో జనం విసిగిపోయారని అన్నారు. ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసు, జిల్లా అధికార ప్రతినిధి శీలం ఓబులేసు, మహిళా నాయకురాలు సుగుణమ్మ పాల్గొన్నారు.

ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ రేషన్ షాపు

దళిత కాలనీ నుంచి అనుమతి లేకుండా చౌక దుకాణం మార్పు ● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

పాణ్యం: అధికారుల అధికారాలు.. ఆదేశాలు రాజకీయాల ముందు నిరుపయోగంగా మారాయి. దీంతో అధికారులు ఉత్సవ విగ్రహాల్లా మారి కళ్లు మూసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్‌కు సైతం 1100 ద్వారా ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదు. దీంతో ప్రభుత్వ రేషన్ దుకాణం సయితం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే దుస్థితి ఏర్పడింది. పాణ్యం మండలంలో 32 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటిలో కౌలూరు రేషన్ షాపు డీలరు సాదు ఏసేపు 2016 నవంబర్ 23న హత్యకు గురయ్యాడు. ఖాళీ ఏర్పడిన ఈ షాపును బలపనూరు డీలర్లకు ఇన్‌చార్జి బాధ్యతలను అధికారులు అప్పజెప్పారు. కాగా 7 నెలల క్రితం అధికారుల అనుమతి లేకుండా ఎస్సీ కాలనీలో ఉండే ఈ షాపును దళితులకు దూరంగా ప్రధాన రహదారిపై ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేశారు. దీంతో ఎస్సీలు షాపు నుంచి సరుకులు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. షాపును గోనవరం -బలపనూరు ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేయడంతో వినియోగదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. అలాగే తొగర్చేడు రేషన్ షాపు యజమాని కందనూరి అనురాధ మూడు నెలల క్రితం నంద్యాలకు మకాం మార్చడంతో పాటు ప్రైవేటు వ్యక్తులకు రూ.20 వేలకు అమ్మినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ షాపును అధికారులు నిర్ణయించిన స్థలం నుంచి అగ్రవర్ణాల ఇళ్లల్లోకి మార్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడితో రేషన్ షాపులను ప్రైవేటు వ్యక్తులు తమ చేతుల్లోకి తీసుకోవడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.


ప్రైవేటు వ్యక్తి ఇంటి వద్ద సరుకుల కోసం వేచిఉన్న వినియోగదారులు

1100 ఫిర్యాదు నిరుపయోగం

రేషన్ షాపు స్థల మార్పుపై గ్రామస్థులు గత నెల 3వ తేదీన 1100కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయినా ఇంత వరకు ఎటువంటి చర్యలు లేకపోగా స్థానిక రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.

దళిత కాలనీలోనే ఏర్పాటు చేయాలి: దేవదత్తు, మాలమహానాడు



కౌలూరులోని రేషన్ షాపును ప్రైవేటు వ్యక్తుల ఇళ్ల నుంచి ఎస్సీ కాలనీలోకి మార్చాలి. గతంలో పలుమార్లు తహసీల్దార్, ఆర్డీవో దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేదు. రెవెన్యూ అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు. దీనిపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం.

నేడు ఆర్యవైశ్యుల ఆత్మీయ సభ.. హాజరవుతున్న ప్రముఖులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీకి మద్దతుగా ఆర్యవైశ్యుల ఆత్మీయ సభను ఆదివారం స్థానిక వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఆర్యవైశ్య విభాగం నాయకుడు సముద్రాల సూరయ్య తెలిపారు. ఈ సభకు రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మంత్రులు కాల్వ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, టీడీపీ నంద్యాల నియోజకవర్గ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్ తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

'ఓటు వేసి ఆశీర్వదించండి'


ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

నంద్యాల టౌన్: వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని ఆయన కుమారుడు రవిచంద్రకిశోర్‌రెడ్డి, కోడలు నాగినిరెడ్డి శనివారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 26,27 వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో రవిచంద్ర కిషోర్‌రెడ్డి మాట్లాడారు. శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు ఉపయోగపడే విధంగా సేవను అందించామని తెలిపారు. వైఎస్ఆర్ నగర్‌లో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చినట్లు తెలిపారు. శిల్పా కోడలు నాగినిరెడ్డి 19వ వార్డులో చైర్‌పర్సన్ దేశం సులోచనతో కలిసి ప్రచారం నిర్వహించారు.

ఘనంగా శ్రీకృష్ణష్టమి వేడుకలు


వేషధారణల్లో చిన్నారులు

నంద్యాల (ఎడ్యుకేషన్): శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని నంద్యాలలోని చైతన్య విద్యాసంస్థల్లో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన వేషధారణ ఆకట్టుకున్నాయి. వివిధ విభాగాల్లో చిన్నారులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు మనోరమ, వెంకటేశ్వర్లు, రఘునాథ్‌రెడ్డి, ఏజీఎం సురేష్, సహాయ ఏజీఎం ప్రశాంత్ పాల్గొన్నారు.


చిన్నారుల సందడి

విషగుళికలు మింగి మహిళ ఆత్మహత్య

జూపాడుబంగ్లా: మండల పరిధిలోని మండ్లెం గ్రామంలో పావని(26) అనే మహిళ విష గుళికలు మింగి ఆత్మహత్య చేసుకుంది. అనారోగ్యంతో బాధపడుతున్న పావని శుక్రవారం సాయంత్రం విష గుళికలు మింగింది. అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. రాత్రి చికిత్సపొందుతూ చనిపోయింది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్‌ఐ అశోక్ తెలిపారు.

అభివృద్ధే ధ్యేయం

- అధికారంలోకి వస్తే నంద్యాలను ఆదర్శ పట్టణంగా మారుస్తాం
- అధికార పార్టీ మాయ చేస్తుంది
- నంద్యాల రోడ్‌షోలో జగన్


ఆంధ్రజ్యోతి-కర్నూలు: 'నంద్యాల నాకు ఎంతో ఇష్టమైన నియోజకవర్గం. పులివెందుల తర హాలో అభివృద్ధి చేసి ఆదర్శ టౌన్‌గా మారుస్తా' అని వైసీపీ అధినేత జగన్ పేర్కొన్నారు. నంద్యాల ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డితో కలిసి గోస్పాడు మండలంలోని గోస్పాడు, యాలూరు గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించారు. ఈ సందర్భంగా జగన్‌కు వైసీపీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. రోడ్‌షోలో జగన్ మాట్లాడుతూ నంద్యాల పట్ల ఐంలో ఒకటి రెండు కిలోమీటర్లు రోడ్డు ఇరు వైపులా భవనాలను పగలగొడితే అభివృద్ధి జరిగినట్టేనా..! అభివృద్ధి పేరుతో చంద్రబాబు మాయ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మూడున్నర ఏళ్లల్లో చేయని అభివృద్ధి ఇప్పుడు గుర్తుకు వచ్చిందా? అని నిలదీశారు. నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ తన అభ్యర్థిని పోటీకి నిలబెట్టింది కాబట్టిచంద్రబాబుకు నంద్యాల గుర్తుకు వచ్చిందని జగన్ అన్నారు. ప్రజలను మోసం చేయడానికి అభివృద్ధి పేరుతో చంద్రబాబు, ఆయన కొడుకు లోకేష్ రోడ్లపై తిరుగుతున్నారనిఅన్నారు. చంద్రబాబు క్యాబినెట్ మొత్తం నంద్యాలలో మకాం వేసిందని, వైసీపీ పోటీ చేయకుండా ఏకగ్రీవానికి వదిలేసి ఉంటే చంద్రబాబు నంద్యాలకు ఒక్క రూపాయి నిధులు ఇచ్చేవాడా..? ముఖ్యమంత్రి, ఇంత మంది మంత్రులు నం ద్యాలకు వచ్చే వారా? అని నిలదీశారు. దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో కేసీ కాల్వ కింద పుష్కలంగా రెండు పంటలకు సాగునీరు అందేదని, ఇప్పుడు ఒక్క పంటకు కూడా నీరు రావడం లేదని అన్నారు. కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటీగా చేస్తామన్న హామీ ఏమైందని ప్రశ్నించారు. ఎమ్మెల్యేలను కొనుగోలు చేసినట్టే ఓటర్లను కొనుగోలు చేసేందుకు డబ్బు మూటలతో చంద్రబాబు మీ వద్దకు వచ్చినప్పుడు ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.



ప్రచారంలో మాట్లాడుతున్న వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి

ఈవీఎంలపై అపోహలు వద్దు: ఆర్వో

నంద్యాల: ఉప ఎన్నికలో పోలింగ్ రోజున వినియోగించే ఈవీఎంలపై ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులకు ఎన్నికల నిర్వహణాధికారులు స్పష్టం చేశారు. శనివారం ఆర్డీవో కార్యాలయంలో ఉప ఎన్నికల్లో వినియోగించే ఈవీఎంలకు రెండో రాండమైజేషన్ నిర్వహించి మూడు సెట్లను అభ్యర్థుల సమక్షంలో తీసి అందులో మూడు సెట్లను అభ్యర్థులతో అంగీకరింపచేశారు. ఎన్నికల పరిశీలకుడు హిమాంగ్ షు జ్యోతి చౌదరి, రిటర్నింగ్ అధికారి ప్రసన్న వెంకటేష్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గానికి 647 బీయూలు, 342 సీయూలు, 326 వీవీ ప్యాన్లకు ఈవీఎంలు వచ్చాయని తెలిపారు. అందులో శిక్షణ నిమిత్తం 15బీయూలు,15 సీయూలు, 10వీవీ ప్యాన్లను వినియోగించినట్లు తెలిపారు. ఉపఎన్నికల్లో మొత్తం 255 పోలింగ్‌బూత్‌లకు కంప్యూటర్ ద్వారా 225పోలింగ్‌బూత్‌ల వారీగా నంబర్లు కేటాయించినట్లు తెలిపారు. ఈవీఎంలు నిల్వ ఉంచిన స్ట్రాంగ్ రూమ్‌లను తెరవాలంటే ఆయా పార్టీల నాయకుల సమక్షంలోనే తెరుస్తామని, ప్రతి కదలిక కూడా వీడియోలో చిత్రీకరిస్తామని తెలిపారు. అభ్యర్థుల ఎన్నికల గుర్తును ఈవీఎంలలో ఎలక్షన్ కమిషన్ ఉన్నతాధికారులు ఇన్‌స్టాల్ చేస్తారన్నారు. ఏ పోలింగ్ స్టేషన్‌కు సంబంధించిన ఈవీఎంలు అక్కడే ఉంటాయన్నారు. ఈ సమావేశంలో ఉపఎన్నికలో పోటీ చేసే అభ్యర్థులు, అభ్యర్థుల తరఫున ప్రతినిధులు హాజరయ్యారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్వో ప్రసన్న వెంకటేష్

పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయండి



వీడియోకాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న సీఈవో భన్వర్‌లాల్

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి భన్వర్‌లాల్

కర్నూలు (కల్చరల్): నంద్యాల ఉప ఎన్నిక నిర్వహించనున్న 255 పోలింగ్ కేంద్రాల్లో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి భన్వర్‌లాల్ అధికారులను ఆదేశించారు. హైదరాబాదు నుంచి శనివారం వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లలో ఓటింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అదనపు పోలీసు బలగాలను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్ల నిర్వహణ, తాగునీటి వసతి, పోలింగ్ కేంద్రాల్లో అవసరమైన విద్యుత్, టాయిలెట్లు ఇతర ఏర్పాట్లు సరి చూసుకోవాలన్నారు. ఓటర్లకు సంబంధించిన ఓటర్ల స్లిప్పుల పంపిణీపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. పోటీ చేస్తున్న అభ్యర్థులు, రాజకీయ పార్టీలతో సమావేశాలు ఏర్పాటువ చేసి పోలింగ్ ప్రక్రియపై అనుసరించాల్సిన విధి విధానాలపై వివరించాలని సూచించారు. అనంతరం కలెక్టర్ ఎస్.సత్యనారాయణ మాట్లాడుతూ 255 పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ర్యాంప్ లేని 25 పోలింగ్ కేంద్రాల్లో తాత్కాలిక ర్యాంప్ లు ఏర్పాటు చేశామని వివరించారు. ఓటర్ స్లిప్ ముద్రణ పూర్తయిందని, ఈనెల 17వ తేదీ నుంచి ఓటర్లకు స్లిప్పుల పంపిణీ చేస్తామన్నారు. నంద్యాల నుంచి రిటర్నింగ్ అధికారి మాట్లాడుతూ ఓటర్ స్లిప్పులతోపాటు ఈవీఎం, వీవీపీఏటీ విధానంపై ముద్రించిన కరపత్రాల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేస్తున్నామని, ఇప్పటి వరకు దాదాపు రూ.25 లక్షలు నగదు సీజ్ చేశామన్నారు. అలాగే పెయిడ్ న్యూస్‌కు సంబంధించి ఛానెళ్లకు నోటీసులు జారీ చేశామని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కోసం కేటాయించిన బడ్జెట్‌కు అదనంగా రూ.3.5 కోట్ల బడ్జెట్ అవసరమౌందని సీఈఓ దృష్టికి తీసుకురాగా, అందుకు సంబంధించిన పునఃప్రతిపాదనలు పంపాలని కలెక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జేసీ-2 రామస్వామి, నంద్యాల నుంచి జాయింట్ కలెక్టర్ ప్రసన్న వెంకటేష్, ఎస్పీ గోపీనాథ్ జెట్టి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఉప ఎన్నిక: కలెక్టర్

కర్నూలు (కల్చరల్): పకడ్బందీగా నంద్యాల ఉప ఎన్నిక నిర్వహించాలని కలెక్టర్ సత్యనారాయణ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ఉప ఎన్నికలో అనుసరించాల్సిన విధానంపై మైక్రో అబ్జర్వర్లకు శనివారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక నిర్వహించే పోలింగ్ కేంద్రాల వివరాలను రికార్డుల్లో నమోదు చేయాలన్నారు.పోలింగ్ జరిగే సమయానికి గంట ముందుగా పోలింగ్ కేంద్రానికి చేరుకొని మాక్ పోలింగ్ విధానాన్ని, పోలింగ్ అధికారులు, ఇతర సిబ్బంది హాజరు, ఈవీఎంలు, వీవీప్యాడ్స్, పోలింగ్ సామాగ్రిని రాజకీయ పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఫారం-4లో నమోదు చేయాలన్నారు. ఫారం-4లో నమోదు చేసి అబ్జర్వర్‌కు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డీఆర్వో గంగాధర గౌడ్, జడ్పీ సీఈఓ ఈశ్వర్, కర్నూలు, ఆదోని ఆర్డీవోలు హుసేన్ సాహెబ్, ఓబులేసు, సూక్ష్మ పరిశీలకులు పాల్గొన్నారు.

వ్యక్తిగత దూషణలు సరికాదు: ఎంపీ టీజీ వెంకటేష్

నంద్యాల (ఎడ్యుకేషన్): సీఎం చంద్రబాబుపై జగన్ వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదని రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్ అన్నారు. పట్టణంలోని 37వ వార్డులో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సంధ్బంగా మాట్లాడుతూ ఓటమి భయంతోనే జగన్ మాటల యుద్ధానికి దిగుతున్నారన్నారు. ఎమ్మెల్సీ ఎన్ఎండీ ఫరూక్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధే ఉప ఎన్నికల్లో గెలిపిస్తాయన్నారు. విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే బోండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర విభజనతో లోటు బడ్జెట్‌లో ఉన్న రాష్ట్రాన్ని సీఎం అభివృద్ధి పథంలో నడిపిస్తుంటే వైసీపీ ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. 37వ వార్డులోని పలు వీధుల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, సినీ హాస్యనటుడు పరుచూరి వేణుమాధవ్, కౌన్సిలర్ మామిడి ఉషారాణి, టీడీపీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అభిమానమే.. నంద్యాలకు రప్పించింది: వేణుమాధవ్


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న వేణుమాధవ్

నంద్యాల (ఎడ్యుకేషన్): తెలుగుదేశం పార్టీ అన్నా.. భూమా కుటుంబం అన్నా.. తనకు ఎంతో అభిమానమని.. ఆ అభిమానమే నంద్యాలకు రప్పించిందని సినీ హాస్యనటుడు పరుచూరి వేణుమాధవ్ అన్నారు. టీడీపీకి మద్దతుగా పట్టణంలోని 37వ వార్డులో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలో భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆ గెలుపే దివంగత నేత భూమా నాగిరెడ్డి ఘన నివాళి అని తెలిపారు.

పురుగు మందు తాగి వ్యక్తి మృతి

మంత్రాలయం రూరల్: పురుగు మందు తాగి వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని సుంకేస్వరి గ్రామంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన కురువ పూజారి బీరప్ప (45) అనారోగ్యంతో బాధపడుతుండగా వైద్య పరీక్షలకు డబ్బులు లేక అప్పుల బాధ భరించలేక ఇంట్లో ఉన్న పురుగు మందును తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అయితే ప్రభుత్వ ఆస్పత్రిలో కోలుకోలేక మృతి చెందాడు. మృతునికి భార్య, ఒక కొడుకు, ఒక కుమార్తె ఉన్నారు.

రౌడీయిజం మీదే

- డబ్బులు పంచుతూ అడ్డంగా దొరికారు
- చంద్రబాబు ప్రాణాలకు హానీ ఉంది
- ధర్మానికి-అరాచకత్వానికి మధ్య ఉప ఎన్నిక
- మంత్రులు సోమిరెడ్డి, ఆదినారాయణరెడ్డి

నంద్యాల: 'రౌడీయిజం చేస్తున్నారు.. ఉన్మాదిలా పిచ్చిపట్టినట్లు మాట్లాడుతున్నారు.. మీరే డబ్బులు పంచుతూ అడ్డంగా దొరికిపోయారు..' మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వైసీపీపై నిప్పులు చెరిగారు. ఓటర్లకు డబ్బులు పంచుతూ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయిన వైసీపీ ప్రచార వీడియోను చూపిస్తూ జగన్‌మోహన్ రెడ్డిపై సోమిరెడ్డి విరుచుకుపడ్డారు. తాము డబ్బులు పంచుతూ.. టీడీపీ పెద్దమొత్తంలో డబ్బులు పంచేందుకు సిద్ధంగా ఉందని వైసీపీ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి,ఆ పార్టీ నాయకులు ఆరోపించడం దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లుగా ఉందని ధ్వజమెత్తారు. నంద్యాల ఉప ఎన్నికలు ధర్మానికి, ఆరాచకత్వానికి మధ్య పోటీ అని అన్నారు. నంద్యాలలో రౌడీయిజం, దౌర్జన్యాలు చేస్తున్నది వైసీపీ నాయకులు కాదా అని ప్రశ్నించారు. ఇద్దరు టీడీపీ కార్యకర్తలను కిడ్నాప్ చేసి బెదిరించి, తమ పత్రికలో మాత్రం టీడీపీ నాయకులు బెదిరించారంటూ పచ్చి అబద్ధాలు రాశారని విమర్శించారు.చంద్రబాబు ప్రాణాలతో ఉండకూడదని జగన్ కుట్ర పన్నుతున్నారన్న అనుమానాలు రోజు రోజుకూ బలపడుతోందని ఆయన అన్నారు. ఎన్నికల కమిషన్ నిబంధనలంటే జగన్‌కు లెక్కలేదని, ఈసీ నోటీసులను చెత్తబుట్టలో వేస్తూ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి రోజూ వివాదాస్పదంగా మాట్లాడుతున్నారని అన్నారు.

నిజం చెప్పకపోవడం జగన్ నైజం

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులు, నంద్యాలలో జరుగుతున్న రూ.1200 కోట్ల అభివృద్ధి పనులు జగన్‌మోహన్ రెడ్డి కంటికి కనిపించవని, నిజం చెప్పకపోవడమే ఆయన నైజమని రాష్ట్ర మార్కెటింగ్ గిడ్డంగుల శాఖమంత్రి ఆదినారాయణరెడ్డి అన్నారు. జగన్‌కు ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లు చెప్పడం అలవాటైందని అన్నారు. వైసీపీ ప్లీనరీలో చంద్రబాబు 2019 నాటికి చనిపోతారని ఎమ్మెల్యే కొడాలినాని చెప్పడం, చంద్రబాబును బాగా తిట్టాలని రోజాకు చెప్పడం లాంటి చర్యలను ప్రజలు ప్రత్యక్షంగా చూశారని అన్నారు. ఈ సమావేశంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాస రెడ్డి, ఎమ్మెల్యేలు సూర్యనారాయణ, చాంద్‌బాషా, నీటి పారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ కేఈ ప్రభాకర్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

ప్రచారం మాటున పంపిణీ

- ఓటుకు రూ.500 నుంచి రూ. 2 వేలు..
- దొరికిపోయిన వైసీపీ కార్యకర్తలు
- వీడియోలను బయట పెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి

ఆంధ్రజ్యోతి - కర్నూలు: "చంద్రబాబు అవినీతి డబ్బు సంచులతో వస్తాడు.. రూ. 5000 ఇస్తాడు.. మీరు మాత్రం లౌక్యంతో ఓటు వేయండి.. నంద్యాల ప్రచార రోడ్డుషోలో జగన్ వ్యాఖ్యలు' డబ్బులు పంచుతున్నది ఎవరు..? ఈ వీడియో చూస్తే మీకే అర్థమవుతుంది. వైసీపీ కార్యకర్తలు ప్రచారం పేరుతో ఓటర్లకు రూ. 500 - 2000 పంపిణీ చేస్తున్నారు. ఇది అవినీతి డబ్బు కాదా..? పంపిణీ చేసిన ఈ డబ్బును మీ అభ్యర్థి ఖర్చు ఖాతాలో చూపిస్తారా..?' అంటూ వైసీపీ కార్యకర్తలు డబ్బులు పంపిణీ చేస్తున్న వీడియోలను విలేఖరులకు చూపిస్తూ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఫైర్ అయ్యారు. ఆ వీడియోలు చూస్తే ఓటర్లను ప్రలోభాలకు ఎలా గురిచేస్తున్నారో ఇట్టే తెలిసిపోతుంది. వైసీపీ కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి జగన్ మోహన్‌రెడ్డిని గెలిపించండి.. వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటు వేయండి అంటూ ఓ చేతితో కరపత్రం, మరో చేత్తో నోటు తీసి ఓటర్ల చేతిలో పెడుతున్నారు. కెమెరాలు చూస్తున్నాయన్న కనీస భయంలేకుండా నిర్భయంగా పంపిణీ చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో వైసీపీ అభ్యర్థిగా శిల్పా మోహన్‌రెడ్డి, టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి బరిలో ఉన్నారు. వారి గెలుపుకోసం ముఖ్య నాయకులు ప్రచారం చేస్తున్నారు. వైసీపీ అధినేత జగన్ ప్రచారం చేస్తూనే.. సీఎం చంద్రబాబు అవినీతి డబ్బు సంచులతో వస్తారని, రూ. 5వేలు ఇచ్చి దేవుడి పటం చూపి ప్రమాణం చేయించుకుంటారని, దేవుడ్ని తలుచుకొని లౌకికంగా ఓటు వేయాలని ఓటర్లను కోరుతున్నారు. కానీ వైసీపీ డబ్బులు పంచుతూ ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తోందని టీడీపీ నాయకులు ఆరోపిస్తున్నారు.

ముందే కార్యకర్తల ఇళ్లకు చేరిన డబ్బు

ఎన్నికల నోటిఫికేషన్ రాకముందే ఓ కీలక పార్టీ నుంచి బరిలో దిగేందుకు ముందునుంచే తహతహలాడిన అభ్యర్థి ఒకరు రాష్ట్ర నలుమూలల నుంచి వచ్చిన ముఖ్య నాయకుల ద్వారా భారీ మొత్తం వార్డు, గ్రామకార్యకర్తల ఇళ్లకు చేర్చినట్లు సమాచారం. ప్రచారం జోరందుకోవడంతో డబ్బు అందుకున్న కార్యకర్తలు రహస్యంగా పంపిణీకి శ్రీకారం చుట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే పట్టణం, పల్లెల్లో సగానికి పైగా పంపిణీ చేశారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి.ఓటుకు రూ. 500 నుంచి రూ. 2వేల వరకు పంపిణీ చేసినట్లు సమాచారం. ఖచ్చితంగా తమకే ఓటు వేస్తారని, ప్రత్యర్థి పార్టీకి అనుకూలంగా ఉన్న ఓటర్లు ఈ సారి తమకు అనుకూలంగా ఓటు వేస్తారని భావిస్తే ఓటుకు రూ. 5000 కూడా పంపిణీ చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ప్రచార జోరు సాగుతుండగానే అదే స్థాయిలో నోట్ల పంపిణీ కూడా జోరందుకుంది. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు రకాల రకాల ఎత్తులు వేస్తున్నారు.

ప్రచార కార్యకర్తల ముసుగులో పంపిణీ

వార్డుల్లో అభ్యర్థుల తరుపున 50 నుంచి 100 మందికిపైగా ప్రచారం చేస్తున్నారు. వారికి రోజుకు రూ. 500 ఇస్తున్నట్లు సమాచారం.అలాగే సాయంత్రం అయితే మందు, బిర్యానీ పొట్లాలు సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.

సీఎం ప్రతిష్ఠ దిగజార్చేందుకే జగన్ యత్నం

డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి, కుడా చైర్మన్ సోమిశెట్టి

కర్నూలు(కార్పొరేషన్): తలకిందులుగా తపస్సు చేసినా చంద్రబాబు స్థాయికి జగన్ ఎదగలేరని డిప్యూటీ సీఎం కేఈ కృష్ణమూర్తి అన్నారు. అందుకే చంద్రబాబు ప్రతిష్ఠ దిగజార్చేందుకు జగన్ ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. శనివారం టీడీపీ జిల్లా కార్యాలయంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ 70ఏళ్ల స్వతంత్ర భారతంలో రాజకీయ నాయకుల్లో విలువలు దిగజారి పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల ఉప ఎన్నికలో ఓటమి భయంతో సీఎంను తుపాకితో కాల్చాలని, ఉరి వేయాలని ప్రతిపక్ష నేత జగన్ రెచ్చగొడుతున్నారన్నారు. తన వాఖ్యల ద్వారా ప్రజలను రెచ్చగొట్టి ఒకరిపై ఒకరిని ఉసిగొల్పి ఎన్నిక వాయిదా వేయించేందుకు కుట్రపన్నుతున్నారని ఆరోపించారు. తెలుగుదేశం పార్టీ అభివృద్ధిని నమ్ముకుందన్నారు. అయితే వైసీపీ నాయకులు ప్రజలను రెచ్చగొట్టి లబ్ధి పొందాలను కోవడం విడ్డూరంగా ఉందన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జగన్ వాఖ్యలతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారన్నారు. అందుకే ఆయన సభలకు ప్రజలు వెళ్లడం లేదన్నారు. సమావేశంలో టీడీపీ నాయకులు పర్వేజ్, సోమిశెట్టి నవీన్, మహేశ్‌గౌడ్, నంద్యాల నాగేంద్ర, హనుమంతరావుచౌదరి, సత్రం రామకృష్ణ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న కేఈ, సోమిశెట్టి

తల్లిదండ్రులను కోల్పోయిన బిడ్డలను ఆశీర్వదించండి

దురహంకారంతోనే సీఎంపై జగన్ వ్యాఖ్యలు: మంత్రి కాల్వ శ్రీనివాసులు

నంద్యాల: రాజకీయాల్లో ప్రజల పక్షాన నిలబడి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేసి చూపించి, ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్న భూమా నాగిరెడ్డి, భూమా శోభా నాగిరెడ్డి వారసులను ఉప ఎన్నికల్లో ఆశీర్వదించి గెలిపించాలని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు అన్నారు. శనివారం 20,21వ వార్డుల్లో ఏపీఆర్ ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ భూమా వీరశేఖర్‌రెడ్డి చనిపోతే ఆయన స్థానంలో భూమా నాగిరెడ్డి రాజకీయాల్లోకి వచ్చారని, నాగిరెడ్డి చనిపోతే ఆ స్థానంలో శేఖర్‌రెడ్డి కుమారుడు భూమా బ్రహ్మానందరెడ్డి పోటీ చేస్తుంటే వైసీపీ నాయకులు విమర్శలు చేయడంలో అర్థమే లేదని ధ్వజమెత్తారు. రాజకీయాల్లో దేశం లోనే ఒక ప్రత్యేకమైన, సమర్థవం తమైన నాయకుడిగా పేరున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును నోటికొచ్చినట్లు జగన్ విమర్శించడం ఆయన దురహంకారా నికి నిదర్శనమని అన్నారు. వేల కోట్ల రూపాయల అక్రమాస్తులు, 12 సీబీఐ కేసుల్లో మొదటి ముద్దాయి, 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తి మచ్చలేని చంద్రబాబు నాయుడును విమర్శించడమా అంటూ ఎద్దేవా చేశారు. దివంగత భూమానాగిరెడ్డి తన ప్రాణం పోయేంత వరకు నంద్యాల అభివృద్ధి గురించే పరితపించాడని అన్నారు. ఒక్కరోజు ముందు సీఎంను కలిసినప్పుడు కూడా భూమా నంద్యాల అభివృద్ధి గురించే మాట్లాడటం ప్రజల పట్ల భూమా నాగిరెడ్డికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. జబర్దస్త్‌లో రోజా ఎలాంటి డ్రస్సులు వేసుకొని యాక్టింగ్ చేస్తుందో ప్రజలందరికీ తెలుసునని, అలాంటి రోజా మంత్రి అఖిలప్రియ వేసుకుంటున్న చుడీదార్ డ్రస్‌లపై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఏపీఆర్ఐసీ మాజీ చైర్మన్ ఏవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ నంద్యాల అభివృద్ధి కోసం చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధతో నిధులు కేటాయిస్తున్నారని, ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థికి భారీ మెజార్టీ రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పర్చూరు ఎమ్మెల్యే సాంబశివరావు, స్థానిక నాయకులు మంచాల విజయభాస్కర్‌రెడ్డి, తోట పెద్దవెంకటసుబ్బయ్య, బాలతిమ్మయ్య, సగినాల తిమ్మయ్య, భారీ ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మంత్రి కాల్వ శ్రీనివాసులు

పర్యావరణ గణపతి



- బంకమట్టితో భారీ విగ్రహాల రూపకల్పన
- పశ్చిమ బెంగాల్ కళాకారుల అద్భుత ప్రతిభ
- కొలువుదీరనున్న మట్టి ప్రతిమలు

కర్నూలు (కల్చరల్): నగర శివారులోని కల్లూరు రామాయలం వద్దకు వెళ్తే కొందరు పశ్చిమ బెంగాల్ కళాకారులు కనిపిస్తారు. వినాయక విగ్రహాల తయారీలో తలమునకలై ఉంటారు. మట్టిని ఉపయోగిస్తూ పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతున్నారు.

బంకమట్టితోనే భారీ విగ్రహాలు

కోల్‌కతా నగరానికి సమీపాన ఉన్న ఈస్ట్ మేదినీపూర్ జిల్లా కొంటాయ్‌కు చెందిన రాజ్ కుమార్ బేరా ఇంజనీరింగ్‌లో డిప్లమో చేశారు. కొన్నాళ్లు ఉద్యోగం చేసినా అందులో సంతృప్తి లభించలేదు. దీంతో తాత, తండ్రులు వారసత్వంగా చేస్తున్న మట్టి విగ్రహాల తయారీపై తాను కూడా దృష్టి పెట్టారు. తనతోపాటు మరో పదిమంది యువకులను సమకూర్చుకుని రెండేళ్ల క్రితం కర్నూలు వచ్చారు. తొలిసారిగా 2015లో రాజ్‌కుమార్ రూపొందించిన విగ్రహాలకు మంచి స్పందన లభించింది. నీటిలో అంత సులువుగా కరిగిపోని ప్లాస్టరాఫ్ ప్యారిస్ (పీఓపీ) విగ్రహాలు కొనుగోలు చేసే వారిలో కొందరు ఈ మట్టి విగ్రహాలవైపు దృష్టి పెట్టారు. పైగా పీఓపీ విగ్రహాలకు వినియోగించే రంగుల రసాయనాలు, ఇనుప చువ్వలు నీటిలోని జీవరాశులకు హాని కలిగిస్తాయి. అయితే, బంకమట్టి, కర్రముక్కలు, ఎండుగడ్డి, సహజ రంగులతో తయారు చేసే ఈ విగ్రహాలు నదీ జలాలకు ఎలాంటి హాని కలిగించవు. మట్టి విగ్రహాలకు మంచి స్పందన లభిస్తోందని ఈ యువకుడు చెబుతున్నారు.



శ్రమైక జీవన సౌందర్యం



పీఓపీతో విగ్రహాలు తయారు చేయడం చాలా సులువు. విగ్రహాల శిరస్సు, చేతులు, ఉద రం, కాళ్లు వంటివి వేరువేరుగా అచ్చుల్లో పీఓపీ మట్టిని వేసి, ఆరబెట్టి బయటకు తీసి, ఆయా విభాగాలను అతికిస్తారు. కానీ బంకమట్టితో భారీ విగ్రహాలు తయారు చేయాలంటే ఓర్పు, నేర్పు ఉండాలి. ముందుగా కర్రముక్కలకు ఎండుగడ్డి జనపనార తాళ్తో కట్టి విగ్రహ ఆకృతిని మలుచుకుంటారు. తర్వాత రాళ్లు లేకుండా జల్లించిన ఎరుపు, నలుపు మట్టికి కాస్త ఇసుక, నీళ్లు చేర్చి చిక్కటి ముద్దలా చేస్తారు. ఈ మట్టిని గోళాల్లో వేసుకొని ముందే సిద్ధం చేసుకున్న గణేశ్ ఆకృతిపై పొరలు పొరలుగా వేస్తూ పోతారు. ఐదో పొరతో తల నుంచి కాలి వేళ్ల వరకు నున్నటి ఫినిషింగ్ తీసుకువచ్చి విగ్రహాన్ని పూర్తి చేస్తారు. రోజుకు 8 నుంచి 10 వరకు విగ్రహాలు చేసి, తేమలేని ప్రదేశంలో ఆరబెడతారు. తర్వాత చింత పిక్కల పొడితోపాటు వివిధ చెట్ల బెరడ్లతో తయారు చేసిన నీటిరంగులను చేర్చి అందంగా ముస్తాబు చేస్తున్నారు.

పదహారు అడుగుల విగ్రహాల తయారీ

నున్నటి బంక మట్టితో తయారయ్యే ఈ విగ్రహాలు రెండు నుంచి పదహారు అడుగుల వరకు ఈ కళాకారులు తయారు చేస్తున్నారు. కేవలం మట్టితో తయారయ్యే విగ్రహాలే అయినా ఇవి ఏమాత్రం విరిగిపోకుండా కర్రలు, ఎండుగడ్డితో పటిష్ఠంగా రూపొందిస్తున్నారు. విగ్రహం చుట్టూ వేసే డిజైన్లు, చెక్కే నగిషీలు, అదనపు అలంకరణలు, ఆకృతుల అనుసారంగా వీటిని అమ్ముతున్నామని నిర్వాహకులు చెబుతున్నారు. ముందస్తుగా ఇచ్చిన ఆర్డరు ప్రకారంగానే వీటిని తయారు చేస్తున్నామని, అప్పటికప్పుడు కావాలంటే వీలు పడదని పేర్కొంటున్నారు. గతంలో తాము అదనంగా తయారు చేసిన విగ్రహాలు అమ్ముడుపోక పెట్టిన పెట్టుబడి, శ్రమ వృథాగా మారినందున కొనుగోలుదారుల ఆర్డరు వరకే ప్రస్తుతం వీటిని రూపొందిస్తున్నామని చెప్పారు.



మట్టి విగ్రహాల అమ్మకాలకు మంచి స్పందన



మట్టి విగ్రహాలకు మంచి స్పందన లభిస్తోంది. గణేశ్ మహోత్సవ కేంద్ర సమితి వారితోపాటు స్థానికులు మమ్మల్ని ప్రోత్సహిస్తున్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి మట్టి విగ్రహాలు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇంజినీరింగ్‌లో డిప్లమో చేసిన నేను కొంత ఉపాధి పొందుతూ, మరో పది మందికి ఉపాధి కల్పిస్తున్నాను. ఇతర సమయాల్లో మా గ్రామంలో వ్యవసాయం పనులతోపాటు, దుర్గామాత, కాళీ మాత విగ్రహాలు తయారు చేస్తుంటాను.

- రాజ్‌కుమార్ బేరా, తయారీదారుడు, కల్లూరు

పర్యావరణానికి మేలు చేసేవి మట్టి విగ్రహాలే:



మట్టితో తయారు చేసిన విగ్రహాలే ఉపయోగించాలని పర్యావరణ వేత్తలు పదేపదే చెబుతున్నారు. ఇవి సులువుగా నీటిలో కరిగిపోతాయి. ఎలాంటి జల కాలుష్యం ఉండదు. నీటిలోని జీవరాశులకు మేలు కలుగుతుంది. మేము గత 18 ఏళ్లుగా ఎమ్మిగనూరులోని ముగతిపేటలో విగ్రహాలు నెలకొల్పి ఉత్సవాలు చేస్తున్నాం. ఈ ఏడాది మట్టి విగ్రహం ఏర్పాటు చేసి, పర్యావరణ పరిరక్షణలో మేము సైతం భాగస్వామ్యం అయినందుకు ఆనందంగా ఉంది.

- కృష్ణ, కొనుగోలుదారుడు, ఎమ్మిగనూరు

అమరం..అవయవ దానం

- అవయవ దాన కేంద్రంగా కర్నూలు పెద్దాసుపత్రి
- నేడు ప్రపంచ అవయవ దాన దినోత్సవం



కర్నూలు(హాస్పిటల్): అవయవ దానంపై ఇటీవల అవగాహన పెరిగింది. ముఖ్యంగా అమెరికా, యూరప్ దేశాల్లో వీటి పట్ల ఆదరణ పెరిగింది. ఇక మన దేశంలో కూడా బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తుల నుంచి అవయవాలు సేకరించి ఇతరులకు అమర్చుతున్నారు. మానవ శరీరంలో కన్ను, కిడ్నీ, లివర్, హార్ట్ తదితర ఇతర ముఖ్యమైన అవయవాలను దానంగా తీసుకోవచ్చు. రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం, గుంటూరు, తిరుపతి ప్రభుత్వాసుపత్రుల్లో అవయవదాన కేంద్రాలను ఏర్పాటు చేసింది. రోడ్డు ప్రమాదాల్లో, అనారోగ్య కారణాలతో కొందరికి బ్రెయిన్‌డెడ్ అవుతుంటుంది. అలాంటి రోగి నుంచి వారి బంధువుల అనుమతితో ఇతర రోగికి అవయవాలను తీసుకునే వెసులుబాటును ప్రభుత్వం కల్పించింది. అవయవాల ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆపరేషన్ అవసరాలకు కొన్ని పాశ్చత్యదేశాల్లో హెలిక్యాప్టర్ అంబులెన్స్‌లను వాడుతున్నారు. దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించటం కోసం ప్రపంచ ఆరోగ్య సంస్థ ఏటా ఆగస్టు 13న ప్రపంచ అవయవదాన దినోత్సవంగా నిర్వహిస్తోంది.

త్వరలో కర్నూలులో అవయవ దాన కేంద్రం

రాష్ట్ర విభజన తర్వాత కర్నూలు ప్రభుత్వాసుపత్రికి ప్రాధాన్యత పెరిగింది. రాయలసీమలో కర్నూలు వైద్యశాల ప్రాధాన్యత రీత్యా రాష్ట్ర ప్రభుత్వం అవయవదాన కేంద్రానికి అనుమతి ఇచ్చింది. దీంతో త్వరలో హార్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ కేంద్రాలు ప్రారంభమవుతున్నట్లు ఆసుపత్రి అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే ఈ కేంద్రాల అనుమతులకు అధికారులు, ప్రతిపాదనలను పంపించారు. ఇటీవల కాలంలో హార్ట్,



కిడ్నీలు అధికంగా దెబ్బతింటున్నాయి. వాటి స్థానంలో ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం వందలాది మంది ఎదురు చూస్తున్నారు.

260 కళ్లు సేకరణ



జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఐ బ్యాంకు ఆధ్వర్యంలో ఇప్పటి దాకా 2017లో 260 కళ్లను సేకరించారు. 2016లో 372 మంది నుంచి కళ్లను సేకరించారు. ఇలా సేకరించిన కళ్లను టెక్నిషియన్ ఎల్‌వీ ప్రసాద్, ఐ ఇన్‌స్టిస్ట్యూట్‌కు గానీ, కర్నూలు ప్రాంతీయ కంటి ఆసుపత్రికి కానీ పంపుతున్నారు.

హార్ట్, కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రారంభం



అవయవదానం కింద ఆసుపత్రిలో త్వరలో హార్ట్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్ ప్రారంభమవుతుంది. కిడ్నీ, హార్ట్‌లను మార్పిడి చేసే విభాగాలు, వైద్యులు అందుబాటులోకి వస్తారు. ప్రభుత్వం కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిని అవయవ దానం కేంద్రంగా ప్రకటించింది.

- డాక్టర్ పి. చంద్రశేఖర్, సూపరింటెండెంట్, కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రి

గుబులు

● కాంగ్రెస్, ఆర్‌పీఎస్ పోటీ ఏం చేస్తుందో..? ● నష్టపోతామని వైసీపీ నాయకుల ఆందోళన
● ఓటు బ్యాంక్ చీలిపోకుండా టీడీపీ కసరత్తు

గుబులేగా..!





ఆంధ్రజ్యోతి-కర్నూలు: నంద్యాల నియోజకవర్గంలో 2014లో జరిగిన ఎన్నికల్లో 2,42,742 ఓట్లు ఉంటే 1,72,999 ఓట్లు పోల్ అయ్యాయి. ఆ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి భూమా నాగిరెడ్డికి 82,194 ఓట్లు రాగా, టీడీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి 78,598 ఓట్లు వచ్చాయి. నాడు రాష్ట్ర విభజనతో కాంగ్రెస్ పూర్తిగా దెబ్బతిన్నా ఆ పార్టీ అభ్యర్థి జూపల్లె రాకేష్‌రెడ్డికి 2,459 ఓట్లు వచ్చాయి. ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన ఎస్‌డీపీఐ అభ్యర్థి హబీబుల్లాకు 6,091 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం జరుగుతున్న ఉప ఎన్నికల్లో నాడు బరిలో ఉన్న ప్రధాన పార్టీల అభ్యర్థులే తాజాగా పార్టీలు మారారు. శిల్పా మోహన్‌రెడ్డి వైసీపీ తరపున, భూమా కుటుంబసభ్యుడు బ్రహ్మానందరెడ్డి టీడీపీ తరపున బరిలో ఉన్నారు. కాంగ్రెస్, ఆర్‌పీఎస్‌లతో పాటు బీఎస్‌పీ, నవతరం, సమాజ్‌వాదీ పార్టీ తదితర పార్టీల అభ్యర్థులు పోటీలో ఉన్నారు. వీరు చీల్చే ఓట్లు ఎవరికి నష్టం.. ఎవరికి లాభం..? అంటూ ఈ రెండు ప్రధాన పార్టీలు అంచనాలు వేస్తున్నాయి.

రాయలసీమ సెంటిమెంట్ ఎవరిని ముంచేనో




నవ్యాంధ్రలో కోస్తాంధ్ర అభివృద్ధికే పాలకులు మొగ్గు చూపుతున్నారు.. రాయలసీమను విస్మరిస్తున్నారు.. ఈ ఎన్నికల్లో అధికార, ప్రతిపక్ష పార్టీలకు బుద్ధి చెప్పి రాయలసీమ వాదాన్ని బలంగా వినిపించాలని రాయలసీమ పరిరక్షణ సమితి(ఆర్‌పీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి ఉప ఎన్నిక వేదికగా గళమెత్తారు. ఆ పార్టీ నుంచి భవనాశి పుల్లయ్యను బరిలో నిలిపారు. ఆర్‌పీఎస్ ఓట్లను భారీగా చీల్చే అవకాశం కనిపిస్తోంది. అదే క్రమంలో రాయలసీమ వాదాన్ని బలపరిచే వ్యక్తులు ఎలాగూ అధికార పార్టీకి ఓటు వేయరు. వైసీపీకే వేసే అవకాశం ఉంటుంది. ఈ ఎన్నికల్లో రాయలసీమ హక్కులను భుజాన వేసుకొని బరిలో దిగిన ఆర్‌పీఎస్ బలమేమిటో ప్రభుత్వానికి చెప్పాలని రాయలసీమవాదులు అనుకునే అవకాశం ఉంది. ఎంత తక్కువనుకున్నా 5 వేలకుపైగా ఓట్లయినా చీల్చవచ్చుననే అంచనా ఉంది. దీని ప్రభావం వైసీపీ మీద భారీగా ఉంటుందనే అంచనా ఉంది. ఈ భయంతోనే కాంగ్రెస్, ఆర్‌పీఎస్ అభ్యర్థులు పోటీలో ఉండకుండా చూసేందుకు ప్రధాన ప్రతిపక్ష నేతలు తీవ్రస్థాయిలో ప్రయత్నించినట్లు సమాచారం. అలాగే అన్న వైఎస్ఆర్ పార్టీ నుంచి షేక్ మహమ్మద్ బాషా, బీసీ యునైటెడ్ ఫ్రంట్ నుంచి గాజుల అబ్దుల్ సత్తార్ బరిలో ఉన్నారు. వీరు ముస్లిం మైనార్టీల ఓట్లను కొంతైనా చీల్చే అవకాశం ఉంది. దీని వల్ల కూడా తమకు నష్టం వాటిల్ల వచ్చని ప్రధాన ప్రతిపక్షం ఆందోళన చెందుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కీలక నేతలు ప్రచారం చేయకుండా కట్టడి చేసేందుకు ఎత్తులు వేస్తున్నట్లు సమాచారం. ఇలా ఓట్ల చీలికలపై ఆయా పార్టీలు ఎవరికి వారే అంచనాలు వేసుకుంటూ, ఓట్లు చీలితే ఎవరికి నష్టం.. ఎవరికి లాభమంటూ బేరీజు వేసుకుంటున్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి మైనార్టీ ఓట్లను చీలిస్తే..?

పట్టణంలో 1.35 లక్షలకుపైగా ఓటర్లు ఉన్నారు. ప్రధానంగా ముస్లిం మైనార్టీ సామాజిక వర్గానికి చెందిన ఓట్లు 45 వేలకుపైగా ఉన్నాయన్న అంచనా. ఈ ఎన్నికల్లో ముస్లిం ఓటర్లు తమకు అనుకూలంగా ఉంటారని వైసీపీ.., పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి, ఆ సామాజిక వర్గానికి చెందిన ముఖ్య నాయకులకు కీలక నామినేటెడ్ పదవులు ఇచ్చి గౌరవించడంతో ఆ సామాజిక వర్గం తమవైపే ఉంటారని టీడీపీ భావిస్తోంది. అయితే.. అదే సామాజిక వర్గానికి చెందిన అబ్దుల్ ఖాదర్‌ను కాంగ్రెస్ బరిలో నిలిపింది. రాష్ట్ర విభజనతో కాంగ్రెస్‌పై తీవ్ర స్థాయిలో కసిగా ఉన్నప్పటికీ 2014 ఎన్నికల్లోనే ఆ పార్టీకి 2,459 ఓట్లు వచ్చాయి. ప్రస్తుతం కాంగ్రెస్ విషయంలో ప్రజలు కొంత మెత్తబడ్డారు. అదే క్రమంలో సీఎం చంద్రబాబు, ప్రతిపక్ష నేత జగన్ ప్రత్యేక హోదాను ప్రధాని మోడీ వద్ద తాకట్టుపెట్టారని, ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ కాంగ్రెస్ ప్రత్యేక హోదా సెంటిమెంట్‌ను భుజాన వేసుకుంది. ప్రజలు సైతం హోదా ఇంకా కోరుకుంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ 10 నుంచి 15 వేలకుపైగా ఓట్లు సాధించే అవకాశం ఉందని ఆ పార్టీ నేతలు ధీమాతో ఉన్నారు. అదే జరిగితే మైనార్టీ ఓటు బ్యాంక్‌కు గండిపడి తమకు నష్టం జరిగే అవకాశం ఉందని వైసీపీ ఆందోళన చెందుతోంది. అభివృద్ధి పేరుతో మైనార్టీలకు చేరువ అవుతున్న అధికార పార్టీలోనూ ఓట్ల చీలిక భయం వెంటాడుతోంది.

నంద్యాల అసెంబ్లీ





భూమా బ్రహ్మానంద రెడ్డి (టీడీపీ)



శిల్పా మోహన్ రెడ్డి (వైసీపీ)

2014 ఎన్నికల్లో వివిధ పార్టీల తరపున బరిలో ఉన్న అభ్యర్థులు, వారికి వచ్చిన ఓట్ల వివరాలు

అభ్యర్థి	పార్టీ	పోలైన ఓట్లు
జూపల్లె రాకేష్‌రెడ్డి	కాంగ్రెస్	2,459
పేరిపోగు విజయ్‌కుమార్	బీఎస్‌పీ	1,498
శిల్పా మోహన్‌రెడ్డి	టీడీపీ	78,590
బి.కరిముల్లా	ఎంఐఎం	840
సుధాకర్‌రావు	బీసీ యు	160
జలపాల శౌరెడ్డి	లోక్‌సత్తా	686
మహమ్మద్ జహీర్‌బాషా	జై సమైక్యాంధ్ర	994
భూమా నాగిరెడ్డి	వైసీపీ	82,194
రాఘవేంద్రకుమార్	ఎస్‌పీ	255
హబీబుల్లా	ఎస్‌డీపీఐ	6091

ఉప ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు, పార్టీ

అభ్యర్థి	పార్టీ
భూమా బ్రహ్మానందరెడ్డి	టీడీపీ
ఎస్. చంద్ర మోహన్‌రెడ్డి	వైసీపీ
జి. అబ్దుల్ ఖాదర్	కాంగ్రెస్
ఆర్ సుబ్రహ్మణ్యం	నవతరం పార్టీ
షేక్ మహబూబ్‌బాషా	అన్నా వైఎస్ఆర్‌పార్టీ
గాజుల అబ్దుల్ సత్తార్	బీసీ యునైటెడ్ ఫ్రంట్
భవనాశి పుల్లయ్య	రాయలసీమ పరిరక్షణ సమితి
రాఘవేంద్ర	సమాజ్‌వాదీ పార్టీ
రెడ్డెప్ప వల్లిగట్ల	రాజ్యాధికార పార్టీ

(వీరు కాకుండా ఇండిపెండెంట్లు ఆరుగురు ఉన్నారు)

● ప్రచార దృశ్యమాలిక



ప్రచారం చేస్తున్న కేఈ ప్రతాప్, ఏవీ



దేవనగర్‌లో ఓటు అభివాదం చేస్తున్న పీసీసీ చీఫ్ రఘువీరా



ప్రచారంలో మంత్రి కాల్వ శ్రీనివాసులు



టీడీపీ తరపున సినీ నటుడు వేణుమాధవ్ ప్రచారం

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్

నియామకం

ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అపర్ణ

గుజరాత్ కేడర్ ఐఏఎస్ అధికారిణి, గుజరాత్ ముఖ్యమంత్రి విజయ్ రూపానీ ప్రిన్సిపల్ సెక్రటరీ అపర్ణ ప్రపంచ బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 1988 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన అపర్ణ మూడేళ్లు ఈ పదవిలో కొనసాగుతారు. ప్రపంచ బ్యాంకులో భారత్, బంగ్లాదేశ్, భూటాన్, శ్రీలంక దేశాలకు ఆమె ప్రాతినిధ్యం వహిస్తారు.

నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా రాజీవ్ కుమార్



నీతి ఆయోగ్ వైస్ చైర్మన్‌గా ప్రముఖ ఆర్థికవేత్త రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. 2015 జనవరి నుంచి వైస్ చైర్మన్‌గా సేవలందించిన అరవింద్ పనగడియా రాజీనామా చేయడంతో రాజీవ్‌ను ఆ స్థానంలో నియమించారు. ఆక్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయం నుంచి ఆర్థికశాస్త్రంలో డాక్టరేట్ పొందిన రాజీవ్ వివిధ సంస్థల్లో కీలక బాధ్యతలు నిర్వహించారు. ఫిక్కీ సెక్రటరీ జనరల్‌గా, సీఐఐ ముఖ్య ఆర్థిక సలహాదారుగా సేవలందించారు. పరిశ్రమలు, ఆర్థిక మంత్రిత్వశాఖల్లో, ఆసియా అభివృద్ధి బ్యాంకులో కీలక బాధ్యతలు నిర్వహించారు. 2006 నుంచి 2008 మధ్య నేషనల్ సెక్యూరిటీ అడ్వైజరీ బోర్డు సభ్యుడిగా పనిచేశారు. రాజీవ్ కుమార్‌తో పాటు ఎయిమ్స్ వైద్యుడు వినోద్ పాల్‌ను కూడా నీతి ఆయోగ్ సభ్యుడిగా కేంద్రం నియమించింది.

45వ సీజేగా దీపక్ మిశ్రా

సుప్రీంకోర్టు 45వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ దీపక్ మిశ్రా నియమితులయ్యారు. ప్రస్తుత సీజే జస్టిస్ జగదీష్ ఖేహర్ ఆగస్టు 27న పదవీ విరమణ చేయనున్నారు. ఆయన స్థానంలో దీపక్ మిశ్రా బాధ్యతలు చేపడతారు. మిశ్రా 2018 అక్టోబరు 3 వరకు పదవిలో ఉంటారు. 1990-91లో సుప్రీంకోర్టు 21వ ప్రధాన న్యాయమూర్తిగా సేవలందించిన రంగనాథ్ మిశ్రా మేనల్లుడే దీపక్ మిశ్రా. దీపక్ గతంలో పట్నా, ఢిల్లీ హైకోర్టు సీజేగా సేవలందించారు.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్య ప్రమాణం

భారత 13వ ఉపరాష్ట్రపతిగా ముప్పవరపు వెంకయ్యనాయుడు ఆగస్టు 11న ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి భవన్‌లోని దర్బార్‌హాల్‌లో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆయనతో ప్రమాణం చేయించారు. ఆగస్టు 6న జరిగిన ఉపరాష్ట్రపతి ఎన్నికలో ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థి గోపాలకృష్ణ గాంధీపై వెంకయ్య విజయం సాధించారు. ఏపీ నుంచి ఉపరాష్ట్రపతి పదవి అలంకరించిన మూడో వ్యక్తి వెంకయ్యనాయుడు. గతంలో సర్వేపల్లి రాధాకృష్ణన్, వి.వి.గిరి. ఉపరాష్ట్రపతిగా ఎన్నికై రాష్ట్రపతి అయ్యారు.

కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

తొలి ప్రైవేట్ క్షిపణి తయారీ

దేశంలోనే తొలిసారిగా ప్రైవేట్ రంగంలో క్షిపణి విడిభాగాల తయారీ సంస్థ 'కళ్యాణి-రఫెల్ అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్'ను ఆగస్టు 3న హైదరాబాద్‌లో తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. మేకిన్ ఇండియాలో భాగంగా భారత్‌కు చెందిన కళ్యాణి గ్రూప్, ఇజ్రాయెల్‌కి చెందిన రఫెల్ అడ్వాన్స్‌డ్ డిఫెన్స్ సిస్టమ్స్ సంయుక్తంగా ఈ పరిశ్రమను హార్డ్‌వేర్ పార్కులో ఏర్పాటు చేశాయి. రక్షణ రంగంలో విదేశీ పెట్టుబడులకు అనుమతి లభించడంతో కళ్యాణి గ్రూప్ 51 శాతం, రఫెల్ 49 శాతం వాటాతో ఈ ప్రాజెక్టు చేపట్టాయి. ఈ కర్మాగారంలో రిమోట్ ఆయుధాలను, యాంటీ ట్యాంక్ మిస్సైల్స్‌ను, అత్యాధునిక క్షిపణి వ్యవస్థ పరికరాలను తయారు చేయనున్నారు.

అవార్డులు

గోరటి వెంకన్న, సుద్దాలకు 'జాలాది'

సినీ రచయిత జాలాది జయంతిని పురస్కరించుకొని విశాఖలో ఆగస్టు 9న జాలాది జాతీయ పురస్కారాలను అందజేశారు. ప్రజాకవి గోరటి వెంకన్నకు జాలాది జీవితకాల సాఫల్య పురస్కారం, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్‌తేజకు జాలాది జాతీయ పురస్కారం అందించారు. ఏపీ మంత్రి గంటా శ్రీనివాసరావు అవార్డులను అందజేశారు. జాలాది రాజారావు 1500కి పైగా సినీ గేయాలు రాశారు. గుడివాడలో జన్మించిన జాలాది ఎక్కువగా జానపద గేయాలను రచించారు.

భారత డిజిటల్ గ్రంథాలయ యాప్‌కి 'గ్లోబల్'

జాతీయ డిజిటల్ గ్రంథాలయ యాప్‌కు 'ఎంబిలియంత్ దక్షిణాసియా-2017' అవార్డు దక్కింది. అభ్యసనం, విద్య విభాగంలో విద్య సంబంధ అభివృద్ధిలో మొబైల్ యాప్ ఆధారిత ఆవిష్కరణకుగానూ ఈ అవార్డు లభించింది. ఖరగ్‌పూర్ ఐఐటీ ఈ యాప్‌ను రూపొందించగా కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆమోదించింది. దేశంలోని మారుమూల ప్రాంతాలకు సైతం భారతీయ భాషల్లో విద్య విషయ, బోధన అంశాలు అందరికీ అందుబాటులో ఉంచాలన్నదే ఈ డిజిటల్ గ్రంథాలయం ప్రధాన లక్ష్యం. ఈ డిజిటల్ గ్రంథాలయ యాప్‌లో కోటికి పైగా విషయాంశాలు 200 భాషల్లో అందుబాటులో ఉన్నాయి.

దేవ్ పటేల్‌కి 'ఏషియన్ గేమ్ చేంజర్స్'



స్లమ్‌డాగ్ మిలియనీర్ చిత్ర నటుడు దేవ్ పటేల్ 'ఏషియన్ గేమ్ చేంజర్స్ అవార్డు-2017'కి ఎంపికయ్యారు. దేవ్ లయన్ హార్ట్ ప్రచారం ద్వారా దేశంలోని ఇల్లులేని చిన్నారుల కోసం 2.5 లక్షల డాలర్ల నిధులను సేకరించారు. పేద పిల్లల సంక్షేమం కోసం దేవ్ చేస్తున్న కృషికి ఈ అవార్డు దక్కింది. ఆగాఖాన్‌కు లైఫ్ టైం ఎచీవ్‌మెంట్ అవార్డు లభించింది. తదాషి యనాయ్, నుర్గేవ్, సౌనిటా అలిజాదేలకు కూడా గేమ్‌చేంజర్స్ అవార్డు దక్కింది. 2017 నవంబరు 1న ఐక్యరాజ్య సమితి వీరికి అవార్డులను ప్రదానం చేస్తుంది.

క్రీడలు

పరుగుకు బోల్ట్ వీడ్కోలు



దిగ్గజ అథ్లెట్ ఉసేన్ బోల్ట్ తన చివరి వంద మీటర్ల పరుగును కాంస్యంతో ముగించాడు. లండన్‌లో జరుగుతున్న ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్‌లో 100 మీటర్ల పరుగులో బోల్ట్ 9.95 సెకన్లతో మూడో స్థానంలో నిలిచాడు. అమెరికాకు చెందిన జస్టిన్ గాట్లిన్ 9.92 సెకన్లతో రేసు పూర్తిచేసి స్వర్ణం గెలుచుకొన్నాడు. మరో అథ్లెట్ కోల్‌మన్ 9.94 సెకన్లతో రజతం సాధించాడు. 100మీ. 9.58 సెకన్లు, 200మీ. 19.19 సెకన్లతో బోల్టు రికార్డులను నెలకొల్పాడు. 2008, 2012, 2016లో వరుసగా మూడు సార్లు 100మీ., 200మీ. పరుగులో స్వర్ణాలు గెలిచిన ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. 8 ఒలింపిక్ పసిడి పతకాలను సొంతం చేసుకొన్నాడు. 11 సార్లు ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్ విజేతగా నిలిచాడు.

టెస్టుల్లో నెంబర్‌వన్ బౌలర్ జడేజా

ఐసీసీ తాజా ర్యాంకింగ్స్‌లో భారత బౌలర్ రవీంద్ర జడేజా బౌలింగ్, ఆల్‌రౌండర్ విభాగాల్లో మొదటి స్థానంలో నిలిచాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచుల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన జడేజా ఆల్‌రౌండర్ల జాబితాలో బంగ్లాదేశ్‌కు చెందిన షకీబుల్ హసన్‌ను వెనక్కు నెట్టి నంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బౌలింగ్‌లో కూడా జడేజా నెంబర్‌వన్ ర్యాంకు సాధించాడు. బ్యాటింగ్‌లో పూజారా 3, కోహ్లీ 5, రహానే 6వ స్థానంలో నిలిచారు. బౌలింగ్‌లో అశ్విన్ మూడో స్థానానికి పడిపోయారు.

ముంబై అథ్లెట్ సరికొత్త రికార్డు

ముంబైకి చెందిన అథ్లెట్ సమీర్‌సింగ్ 100 రోజుల్లో 9964 కి.మీ. పరిగెత్తి సరికొత్త రికార్డు సృష్టించాడు. రన్నింగ్ కోచ్ అయిన సమీర్ 100 రోజుల్లో 10 వేల కి.మీ. పరిగెత్తే లక్ష్యంతో ఏప్రిల్ 29న పరుగు మొదలు పెట్టాడు. 100వ రోజు ఆగస్టు 6న 150 కి.మీ. పరిగెత్తాల్సి ఉండగా 114 కి.మీ.కే పరుగు ముగించాడు. సమీర్ మూడు నెలల మారథాన్ అంతా ముంబై మురికివాడలు, నగరంలోని ఇతర ప్రాంతాల్లో సాగింది.

విజేందర్ జైత్రయాత్ర

భారత ప్రొఫెషనల్ బాక్సర్ విజేందర్ సింగ్ మరోసారి తన సత్తా చాటాడు. ఆగస్టు 5న ముంబైలో జరిగిన ఆసియా పసిఫిక్ సూపర్ మిడిల్ వెయిట్ టైటిల్ పోరులో చైనా బాక్సర్ జుల్ఫికర్ మైమైతి యాలిని ఓడించి టైటిల్ సాధించాడు. విజేందర్‌కు వరుసగా ఇది తొమ్మిదో బౌట్ విజయం, ప్రొఫెషనల్ కెరీర్‌లో అడుగు పెట్టిన నాటి నుంచి విజేందర్ ఓటమిని ఎరుగక విజయాలు సాధిస్తున్నాడు.

స్వయం ఉపాధి



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

దుస్తులను ఉతకడానికి సబ్బు, పొడి రూపంలో డిటర్జెంట్లను ఉపయోగించడం మనందరికీ తెలిసిందే. నాణ్యత ఆధారంగా పలు ధరల్లో రకరకాల డిటర్జెంట్లు అన్ని వర్గాలవారికి ప్రస్తుతం అందుబాటులోకి వస్తున్నాయి. ఫ్యాబ్రిక్ కేర్ మీద పెరుగుతున్న అవగాహన వల్ల సువాసన భరితమైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతూ వస్తోంది. మన దేశంలో మొత్తం డిటర్జెంట్స్ మార్కెట్ 2015కిగాను రూ.16184 కోట్లు ఉందని అంచనా వేశారు. ఇది 2019 నాటికి 19 శాతం వరకు వృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఒకప్పుడు కేవలం నగరాలు, పట్టణాలకే పరిమితమైన డిటర్జెంట్స్ వినియోగం నేడు గ్రామాలకు, చిన్న చిన్న పల్లెలకు విస్తరించింది.

లిక్విడ్ డిటర్జెంట్స్



తక్కువగా ఉన్న తలసరి వినియోగం: అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మన దేశంలో డిటర్జెంట్స్ తలసరి వినియోగం చాలా తక్కువగా అంటే ఏడాదికి 2.7 కేజీలు మాత్రమే ఉంది. ఫిలిప్పీన్స్, మలేషియా దేశాల్లో 3.7 కిలోలు, అమెరికాలో 10 కిలోలు ఉండటం గమనార్హం. అయితే ఇటీవల మన దేశంలో కూడా వీటి వినియోగం చెప్పుకోదగిన రీతిలో పెరుగుతుందని మార్కెటింగ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

ద్రవరూప డిటర్జెంట్స్: మనదేశంలో డిటర్జెంట్ ఉత్పత్తుల్ని ప్రధానంగా రెండు రకాలుగా వర్గీకరించవచ్చు. అవి డిటర్జెంట్ పొడి, డిటర్జెంట్ సబ్బు. వీటిని మళ్లీ రెండు రకాలుగా విభజించవచ్చు.

పాపులర్ / ఎకానమి ఉత్పత్తులు: ఇవి తక్కువ ధరలో లభిస్తాయి. వీటిని పేద, దిగువ మధ్యతరగతి వారికోసం ఉద్దేశించారు.

మధ్యస్థ ధర ఉత్పత్తులు: వీటిని మధ్య తరగతి కుటుంబాలకు ప్రత్యేకించారు.

ప్రీమియం ఉత్పత్తులు: వీటిని ధనిక, సంపన్న వర్గాలకోసం కేటాయించారు.

నాణ్యత ఆధారంగా ధరలను సమతౌల్యం చేస్తూ ఉత్పత్తులను మార్కెట్‌లోకి విడుదల చేస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఇప్పటికే సర్వసాధారణమైనప్పటికీ మనదేశంలో మాత్రం ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతున్న ఉత్పత్తి 'లిక్విడ్ డిటర్జెంట్'. బార్ సబ్బులు, లిక్విడ్ & పొడి రూప డిటర్జెంట్ల కంటే సమర్థంగా పనిచేయకపోవడం, వినియోగదారుల చేతులకు హానికారకంగా మారడం వల్ల వాటి వినియోగం క్రమంగా తగ్గుతూ వచ్చింది. మనదేశంలో కూడా సబ్బులకు బదులుగా ద్రవరూప డిటర్జెంట్స్ వాడకం ప్రారంభమైందనే చెప్పాలి.

లిక్విడ్ డిటర్జెంట్స్ వినియోగం: ఇతర డిటర్జెంట్స్ లాగే ద్రవరూప డిటర్జెంట్స్‌ను కూడా బకెట్ వాషింగ్‌లో, టాప్ లోడ్& ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషిన్లలో సైతం ఉపయోగించవచ్చు. 2008లో భారతదేశ లిక్విడ్ డిటర్జెంట్స్ మార్కెట్ రూ.60 కోట్లు ఉండగా ప్రస్తుతం రూ.350 కోట్ల స్థాయికి వృద్ధి పొందినట్లు అంచనా. అంటే ఏటా 35 శాతం వరకు పెరుగుతున్నట్లు చెప్పవచ్చు.

యంత్ర పరికరాలు:

- స్టెయిన్‌లెస్ స్టీల్ కెటిల్ మిక్సర్
- వాటర్ ఫెజ్
- లిక్విడ్ పంప్
- వాటర్ చిల్లర్
- ఎయిర్ కంప్రెషర్
- వాటర్ హీటింగ్ సిస్టం
- సెమి ఆటోమెటిక్ బాటిల్ ఫిల్లింగ్ యంత్రం
- షింక్ ర్యాపింగ్ ప్యాకింగ్ యంత్రం
- ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

- పాలిమర్
- ఎఐఎస్
- యాసిడ్ స్లరి
- ఎస్ఎల్ఎస్
- ఎస్ఎల్ఇఎస్
- యూరియా
- ఫైన్ సాల్ట్
- కాస్టిక్ సోడా
- పర్ఫ్యూమ్స్
- కలర్స్

తయారీ విధానం: ముందుగా నిర్ణయించిన వివిధ ముడి పదార్థాలను నిర్ణీత నిష్పత్తుల్లో కెటిల్ మిక్సర్‌లో వేడిచేసి బాగా కలుపుతారు. ఎటువంటి ముక్కలు లేకుండా బాగా కలిపి చిల్లర్ ద్వారా చల్లబరుస్తారు. చల్లని లిక్విడ్ డిటర్జెంట్‌ను 100మిలీ, 250 మిలీ, 500 మిలీ, 1 లీ బాటిల్స్‌లో నింపి ప్యాకింగ్ చేసి మార్కెటింగ్‌కు పంపుతారు. బల్క్ వినియోగదారుల కోసం 5 లీ, 10 లీ ప్లాస్టిక్ క్యాన్లలో ప్యాక్ చేసి మార్కెటింగ్ కోసం పంపుతారు.

మార్కెటింగ్: లిక్విడ్ డిటర్జెంట్ క్రమేణా ప్రాచుర్యం పొందుతోంది కాబట్టి నగరాలు, పట్టణాల్లోని సూపర్ మార్కెట్లు, కిరాణాషాపుల ద్వారా వినియోగదారులకు అందుబాటులో ఉండేలా ప్రత్యక్ష/ పరోక్ష మార్కెటింగ్ విధానాలను అనుసరించవచ్చు.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: 400 లీ/ రోజుకు(ఒక షిఫ్ట్‌లో)

పరిశ్రమ వ్యయం: రూ.45 లక్షలు

How much did the member gain?

QUANTITATIVE APTITUDE

1. The difference between compound interest and simple interest on a sum for 2 years at 10% per annum, when the interest is calculated compounded annually is ₹ 16. If the interest were compounded half yearly, then the difference in two interests will be:
(1) ₹ 24.81 (2) ₹ 31.61 (3) ₹ 32.40
(4) ₹ 26.90 (5) None of these


2. Efficiency of Alka is 25% more than Nisha and Nisha takes 25 days to complete a piece of work. Alka started the work alone and then Nisha joined her 5 days before completion of the work. For how many days Alka worked alone?
(1) 13 days (2) 11 days (3) 10 days (4) 16 days
(5) None of these

3. In a Journey of 600 km, a Streamer was slowed down due to bad weather and its average speed for the trip was reduced by 200 km/hr and the time of trip increased by 30 minutes. What is the duration of the Journey?
(1) 1 hour (2) 2 hour (3) $\frac{4}{3}$ hour
(4) $\frac{3}{2}$ hour (5) $\frac{5}{3}$ hour

4. 9 kg of wheat costs as much as 4 kg of oil, 14 kg of oil costs as much as 1.5 kg of tea, 2 kg of tea costs as much as 5 kg of coffee. Find the cost of 2.5 kg of wheat, if 11 kg of coffee costs ₹ 462.
(1) ₹ 13.60 (2) ₹ 14 (3) ₹ 16 (4) ₹ 12.50
(5) None of these

5. A box contains 30 balls out of which 6 are red. Two balls are chosen at random. What is the probability that at least one of the chosen balls is red?
(1) $\frac{53}{145}$ (2) $\frac{63}{145}$ (3) $\frac{51}{145}$ (4) $\frac{57}{145}$ (5) $\frac{48}{145}$

Direction (6-10): Study the following Pie-chart carefully to answer the given question.
Pie-chart show the percentage distribution of number of students who likes different subject
Total number of students = 1800



6. If two-ninth of the students who like Physics are female, then number of male who likes Physics are is approximately what percentage of the total number of students who like Chemistry?
(1) 57% (2) 42% (3) 63% (4) 69%
(5) None of these

7. What is the total number of students who like Chemistry, English and Biology together?
(1) 1126 (2) 1116 (3) 1176 (4) 998
(5) None of these

8. What is the difference between the total number of students who like English and Physics together and the total number of student who like Mathematics and Biology together?
(1) 352 (2) 342 (3) 643 (4) 653 (5) None of these

9. What is the ratio between the number students who likes Mathematics and the number of students who like Hindi?
(1) 13 : 7 (2) 7 : 13 (3) 7 : 26 (4) 8 : 15
(5) None of the above

10. If the percentage of students who like Mathematics are increased by 50% and percentage of students who like Hindi are decreased by 25%, then what will be the total number of students who like Mathematics and Hindi together?
(1) 390 (2) 379 (3) 459 (4) 480 (5) None of these

11. A train leaves from Delhi for Bhagalpur at 6 AM, Another train leaves Bhagalpur for Delhi at 9 AM on the same day. Distance from Delhi to Bhagalpur is 2375 km. If the first train runs at the speed of 150 kmph and second train runs at the speed of 200 kmph, then at what time will both trains meet?
(1) 10:15 AM (2) 02:30 PM (3) 11:30 AM
(4) 01:45 PM (5) 01:35 PM

12. A cycle travels 7.7 km in 3500 revolution of wheels. How much should be the diameter of the wheels to cover double distance in same revolutions?
(1) 0.7 m (2) 1.4 m (3) 2.1 m (4) 2.8 m (5) 3.2 m

13. A man offers 5% discount to all his customers and for members he offers 15% additional discount. Also, an additional discount of 3% is given to anyone who pays in cash. If the man, by mistake, took ₹ 39,000 in cash, from a member for an article whose original price was ₹ 50,000, then how much did the member gain?
(1) ₹ 175 (2) ₹ 163.75 (3) ₹ 230 (4) ₹ 170.25
(5) ₹ 170

14. Three pipe A, B and C can fill up a tank in 6 hours, 10 hours, and 15 hours respectively If the pipe A and C is opened alternatively for 1 hour each and pipe B are opened for forever, when will the tank be filled up?
(1) $4\frac{1}{2}$ hours (2) 3 hours (3) $2\frac{1}{2}$ hours
(4) 1 hours (5) 5 hours



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching
Centre, Guntur.

RRB, PO's & Clerks Special

Answers With Explanation

1. (1) $C.I - S.I = P\left(\frac{R}{100}\right)^2$

$\Rightarrow 16 = P \times \left(\frac{10}{100}\right)^2$

$\Rightarrow P = ₹1600$

When interest compounded half-yearly,

$C.I = 1600\left[\left(1+\frac{5}{100}\right)^4 - 1\right]$

$= 1600 \times \left(\frac{194481}{160000} - 1\right)$

$= 1600 \times \frac{34481}{160000} = ₹344.81$

$S.I = \frac{1600 \times 2 \times 10}{100} = ₹320$

∴ Required difference

= 344.81 − 320 = ₹24.81

2. (2) Nisha takes 25 days to complete the work.

Alka is 25% efficient than Nisha

So, she takes $25 \times \frac{4}{5} = 25$ days.

Let Alka x days to complete the work.

$\frac{x}{20} + 5\left(\frac{1}{20} + \frac{1}{25}\right) = 1$

$\Rightarrow \frac{x}{20} + 5 \times \frac{9}{100} = 1$

$\Rightarrow \frac{x}{20} = 1 - \frac{9}{20}$

$\Rightarrow \frac{x}{20} = \frac{11}{20} \Rightarrow x = 11$ days

3. (1) Let the duration of Journey be x hours.

$\frac{600}{x} - \frac{600}{x+\frac{1}{2}} = 200$

$\Rightarrow \frac{600}{x} - \frac{1200}{2x+1} = 200$

$\Rightarrow 2x^2 + x - 3 = 0$

$\Rightarrow 2x^2 - 2x + 3x - 3 = 0$

$\Rightarrow 2x(x-1) + 3(x-1) = 0$

$\Rightarrow (2x+3)(x-1) = 0 \Rightarrow x = \frac{-3}{2}, 1$

Ignore the −ve vanue of x.

∴ Time = 1 hour

4. (4) Here, $\frac{\text{Wheat}}{\text{Oil}} = \frac{4}{9}$

$\frac{\text{Oil}}{\text{Tea}} = \frac{1.5}{14} = \frac{3}{28}$

$\frac{\text{Tea}}{\text{Coffee}} = \frac{5}{2}$

∴ Ratio of Wheat, Oil, Tea and Coffee

= 20 : 45 : 420 : 168

Cost of coffee per kg $= \frac{462}{11} = ₹ 42$

∴ Cost of 2.5 kg wheat

$= \frac{42}{168} \times 20 \times 2.5 = ₹ 12.5$

5. (5) Required probaliy

$= \frac{6c_1 \times 24c_1}{30c_2} + \frac{6c_2}{30c_2}$

$= \frac{6 \times 24}{435} + \frac{15}{435} = \frac{48}{145}$

(6-10):

6. (1) No. of male who likes Physics

$= 1800 \times \frac{17}{100} \times \frac{7}{9} = 238$

Total no. of students who like Chemistry $= 1800 \times \frac{23}{100} = 414$

∴ Required % $= \left(\frac{238}{414} \times 100\right)\%$

= 57.48% ≈ 57%

7. (2) Required total

$= 1800 \times \left(\frac{23+12+27}{100}\right)$

$= 1800 \times \frac{62}{100} = 1116$

8. (2) Total no. of students who like English and Physics together

$= 1800 \times \left(\frac{27+17}{100}\right) = 792$

Total no. of students who like Mathematics and Biology together

$= 1800 \times \left(\frac{13+12}{100}\right) = 450$

∴ Required difference

= 792 − 450 = 342

9. (5) Required ratio

= 13 : 8

10. (3) No. of students who like Mathematics

$= 1800 \times \frac{13}{100} \times \frac{150}{100}$

= 351

No. of students who like Hindi

$= 1800 \times \frac{8}{100} \times \frac{75}{100} = 108$

∴ Required total

= 351 + 108 = 459

11. (2) Let both trains meet t hours after first train leaves Delhi. By then first train have been running for t hours and second train have been running for $(t-3)$ hours

Distance travelled by first train

$= 150t$ km

Distance travelled by second train

$= 200(t-3)$ km

ATQ,

Total distance covered = 2375 km

$\Rightarrow 150t + 200(t-3) = 2375$

$\Rightarrow 350t = 2375 + 600$

$\Rightarrow 350t = 2975$

$\Rightarrow t = 8.5$ hours

∴ Required time at both trains meet = 6 AM + 8.5 hours

= 2 : 30 PM

12. (2) Distance travelled by a wheel in one revolution = Circumference of the whell

$= 2\pi r = \pi d$

The wheel of a circle completes 3500 revolution to complete a distance of 7.7 km = 7700 m.

∴ Distance travelled in one revolution

$= \frac{7700}{3500} = \frac{11}{5}$ m.

$\Rightarrow \pi d = \frac{11}{5}$

$\Rightarrow \frac{22}{7} \times d = \frac{11}{5}$

$\Rightarrow d = 0.7$ m

We need to double the distance covered in 3500 revolution.

∴ Distance covered in one revolution should be doubled.

∴ New diameter of wheel should be 2 × 0.7 = 1,4 m.

13. (2) M.P of an article = ₹ 50,000

Discount given = 5% on M.P

∴ $S.P = 50000 \times \frac{95}{100}$

= ₹ 47,500

S.P of members

$= 47{,}500 \times \frac{85}{100} = ₹40{,}375$

and additional discount for cash payment

$= 40{,}375 \times \frac{97}{100}$

= ₹ 39,163.75

∴ Gain = 39,163.75 − 39000 = ₹ 163.75

14. (1) The part of tank filled by pipe A and B in 1 hour

$= \left(\frac{1}{6} + \frac{1}{10}\right) = \frac{4}{15}$

The part of tank filled by pipe B and C in 1 hour

$= \left(\frac{1}{10} + \frac{1}{15}\right) = \frac{1}{6}$

So, the part of tank filled up in 2 hrs

$= \frac{4}{15} + \frac{1}{6} = \frac{13}{30}$

Then, in 4 hours $= 2 \times \frac{13}{30}$

$= \frac{13}{15}$

∴ Empty part $= 1 - \frac{13}{15} = \frac{2}{15}$

So, the empty part of tank will be filled up by pipe A and B.

∴ Required time $= \left(\frac{2}{15} \times \frac{15}{4}\right)$

$= \frac{1}{2}$ hours

∴ Total time taken $= 4 + \frac{1}{2} = 4\frac{1}{2}$ hours

ఉద్యోగాలు

ఇంటెలిజెన్స్ బ్యూరో

ఇంటెలిజెన్స్ బ్యూరో - **'అసిస్టెంట్ సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఆఫీసర్'** పోస్టుల భర్తీకి ఉద్దేశించిన **ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ - 2017**కు ప్రకటన విడుదల చేసింది.

మొత్తం ఖాళీలు: 1300(జనరల్ వర్గానికి 951, ఒబిసిలకు 184, ఎస్సీలకు 109, ఎస్టీలకు 56 పోస్టులు కేటాయించారు)

అర్హత: డిగ్రీ ఉత్తీర్ణతతోపాటు కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.

వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్, ఇంటర్వ్యూ, మెడికల్ ఎగ్జామినేషన్ ద్వారా

ఎగ్జిక్యూటివ్ ఎగ్జామ్ వివరాలు: ఇందులో టైర్ 1, టైర్ 2 విభాగాలు ఉంటాయి. గంటసేపు జరిగే టైర్ 1 పరీక్షలో అన్నీ మల్టిపుల్ చాయిస్ ఆబ్జెక్టివ్ టైప్ ప్రశ్నలే ఇస్తారు. జనరల్ అవేర్‌నెస్, క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, లాజికల్/ అనలిటికల్ ఎబిలిటీ, ఇంగ్లీష్ లాంగ్వేజ్‌లకు సంబంధించి ఒక్కోదానిలో 25 ప్రశ్నలు ఇస్తారు. ఈ విభాగానికి 100 మార్కులు కేటాయిం చారు. ప్రతి తప్పు సమాధానానికి పావు మార్కు కట్ చేస్తారు. ఇందులో అర్హత పొందినవారిని మాత్రమే టైర్ 2కు అనుమతిస్తారు. డిస్క్రిప్టివ్ టైప్‌లో జరిగే టైర్ 2 పరీక్షకు కూడా గంట సమయం ఉంటుంది. దీనికి 50 మార్కులు కేటాయిం చారు. వ్యాసానికి 30 మార్కులు, ఇంగ్లీష్ కాంప్రహె న్షన్& ప్రీసెస్ రైటింగ్‌కు 20 మార్కులు ఉంటాయి.

టైర్ 1, టైర్ 2 పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మెరిట్ ఆధారంగా వారిని ఇంటర్వ్యూకి ఎంపిక చేస్తారు. ఇంటర్వ్యూ 100 మార్కులకు ఉంటుంది.

టైర్ 1 ఎగ్జామ్ పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల అభ్యర్థులు హైదరాబాద్, విజయవాడ కేంద్రాలను ఎంచుకోవచ్చు.

పరీక్ష ఫీజు: రూ.100

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2

వెబ్‌సైట్: www.mha.nic.in

అడ్మిషన్స్

తెలంగాణ డిఎంఇ

హైదరాబాద్‌లోని డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ (డిఎంఇ)- ప్రభుత్వ/ ప్రైవేట్ మెడికల్ విద్యా సంస్థల్లో **జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీ** కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతున్నారు.

కోర్సు కాలవ్యవధి: మూడేళ్లు

గవర్నమెంట్ సంస్థలు - సీట్లు: ఉస్మానియా జనరల్ హాస్పిటల్ 62, గాంధీ హాస్పిటల్ 62, ఎంజిఎం హాస్పిటల్ 62, నిజామాబాద్ ఏరియా హాస్పిటల్ 27, కరీంనగర్ హెడ్ క్వార్టర్స్ హాస్పిటల్ 42, నిజామాబాద్ జనరల్ హాస్పిటల్ 32

ప్రైవేట్ సంస్థల్లోని సీట్ల వివరాల కోసం వెబ్‌సైట్‌లోని ప్రకటన చూడవచ్చు.

అర్హత: 40 శాతం మార్కులతో ఇంటర్/ ఇంటర్ ఒకేషనల్ పూర్తిచేసి ఉండాలి.

వయసు: జూలై 1 నాటికి 17 నుంచి 35 ఏళ్ల మధ్య ఉండాలి.

ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా

గవర్నమెంట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 18

ప్రైవేట్ సంస్థల్లో ఎంపిక ప్రక్రియకు ఆఖరు తేదీ: అక్టోబరు 7

క్లాసులు ప్రారంభం: అక్టోబరు 21 నుంచి

రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.200

రిజిస్ట్రేషన్‌కు ఆఖరు తేదీ: ఆగస్టు 24

ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 28

ప్రభుత్వ సంస్థల్లో దరఖాస్తు హార్డు కాపీ సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4

వెబ్‌సైట్: http://dme.telangana.gov.in

నేడు చాగలమ్మ రజతోత్సవం

చాగలమర్రి: చాగలమర్రి గ్రామ దేవత చాగలమ్మ దేవత రజతోత్సవాన్ని ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు నర్సిరెడ్డి, రామదాసు తెలిపారు. అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 25 సంవత్సరాలు కావడంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. గణపతి పూజ, కలశస్థాపన, గణపతి హోమం, శాంతి హోమం, పూర్ణాహుతి నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. అన్నదానం ఏర్పాటు చేశామని తెలిపారు.

వర్షం కోసం ఆంజనేయస్వామి వ్రతం



పూజలు చేస్తున్న మహిళలు

చాగలమర్రి: మండ ల కేంద్రంలోని గాంధీ బజార్‌లోని ఆంజనేయస్వామి ఆలయంలో వర్షం కోసం శనివారం మహిళలు వ్రతం నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా లోక కల్యాణార్థం ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. ఆకు పూజ, పుష్పాలతో అభిషేకాలు చేశారు. భజన కార్యక్రమాలు కూడా నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీ మహిళా మండలి సభ్యులు, ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామికి పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

రుద్రవరం: నల్లమల తీరంలో కొలువుదీరిన గుట్టకొండ లక్ష్మీనరసింహస్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి కాయకర్పూరం సమర్పించారు. ఈ పందకంజబంగా అర్చకులు స్వామికి అభిషేకం చేశారు. అనంతరం వేద మంత్రోచ్ఛరణల మధ్య పూజలు ప్రారంభించారు. రుద్రవరం, తువ్వపల్లె, లింగందిన్నె, నాగులవరం, నంద్యాల తదితర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు.

రుద్రవరం మండలం

అధికారి	హోదా	నెంబర్
శివరాముడు	తహసీల్దార్	8333988981
నీరజ	ఎంపీడీవో	9704234594
ప్రసాదరావు	ఏవో	8886613110
తులసీరాణి	వైద్యాధికారిణి	9491379701
సాహేబ్‌హుసేన్	ఎంఈవో	9493325452
హనుమంతయ్య	ఎస్‌ఐ	9440795543
రామకృష్ణనాయక్	ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	9441068176
చంద్రశేఖర్	ఎంఐ ఏఈ	9985120817
మదన్‌మోహన్	పీఆర్ ఏఈ	8886111417
మహమ్మద్ ఇస్మాయిల్	ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్	7032996494
రాజారఘువర్మ	హౌసింగ్ ఏఈ	7093931275
షాజహాన్	విద్యుత్ ఏఈ	9440813407
జార్జి	డిప్యూటీ తహసీల్దార్	944102 8647
శ్రీరాములు	ఫారెస్టు రేంజర్	7093008687
మనోరంజన్‌ప్రతాప్	ఆలమూరు పశువైద్యుడు	9642736020
వెంకటేశ్వర్లు	పశువైద్య సంచాలకుడు	9440589254
నాగమ్మ	ఏపీఎం	9177904923

రేపు కబడ్డీ పోటీలు

శిరివెళ్ల: శ్రీకృష్ణ జయంతి సందర్భంగా శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నంద్యాలలోని పద్మావతి నగర్‌లో నూతన నిర్మాణంలో ఉన్న కృష్ణ దేవాలయం ప్రాంగణంలో సోమవారం జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆళ్లగడ్డ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం శనివారం తెలిపారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ.15 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేలు, మూడో బహుమతిగా రూ.8 వేలు, నాల్గో బహుమతిగా రూ.5 వేలు, ఐదో బహుమతిగా రూ.2 వేలు, ఆరో బహుమతిగా రూ.1000 చొప్పున నిర్వాహకులు అందజేస్తారని ఆయన తెలిపారు. ఆసక్తి కలిగిన కబడ్డీ క్రీడాకారులు రూ.300 ఎంట్రీ ఫీజు చెల్లించి తమ జట్ల వివరాలను నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. క్రీడాకారులకు భోజన వసతి కల్పిస్తున్నట్లు తెలిపారు. పోటీల వివరాలకు 9441243601 నెంబర్‌ను సంప్రదించాలని ఆయన సూచించారు.

రహస్య విచారణ

రుద్రవరం: రుద్రవరం రేంజిలో భాగంగా ఫారెస్టు కిందిస్థాయి సిబ్బందిపై విధి నిర్వహణలో భాగంగా అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. అటవీ నుంచి అక్రమంగా చేతి బ్యాగు కర్రలు, వెదుర్లు తరలి పోవటానికి సహకారం అందిస్తున్నారన్న సమాచారంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రేంజి అధికారులు విచారణ చేపట్టినట్లు తెలిసింది. విచారణ రహస్యంగా కిందిస్థాయి సిబ్బందితో విచారించినట్లు సమాచారం. ఫారెస్టు అధికారులు విధి నిర్వహణలో కొందరికి సహకరిస్తున్నారని ఆరోపణలు రావటంతో విచారణ చేసినట్లు తెలుస్తోంది.

'11 గ్రామాల్లో మొక్కల పెంపకం'

చాగలమర్రి: మండలంలోని 11 గ్రామ పంచాయతీలలో అవెన్యూ ప్లాంటేషన్ కింద మొక్కలు పెంచుతున్నట్లు ఏపీఎం రాజశేఖర్ రెడ్డి తెలిపారు. వెలుగు కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపులా ఉపాధిహామీ నిధులతో మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. హార్టికల్చర్ పథకం కింద 250 ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా 100 ఎకరాలు గుర్తించామని ఆయన తెలిపారు. 80 ఎకరాల్లో నిమ్మ, 20 చీని మొక్కల పెంపకాన్ని రైతులు చేపట్టినట్లు తెలిపారు. మండలంలో 26 పాఠశాలలకు స్కావేంజర్ వేతనాలు పంపిణీ చేశామని తెలిపారు. మరో 19 పాఠశాలల్లో పని చేసే స్కావేంజర్లకు వేతనాలు మంజూరు కావాల్సి ఉందని తెలిపారు. ఈ వేతనాల కోసం జిల్లా అధికారులకు నివేదికలు పంపించినట్లు ఆయన తెలిపారు.

గ్రామ సేవకుడి మృతి

ఉయ్యాలవాడ: మండలంలోని రూపనగుడి గ్రామ సేవకుడు కొమెర బాలతిమ్మయ్య (60) అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. ఆయన కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. శనివారం వీఆర్వో ప్రసాద్ గ్రామ సేవకుడికి మృతి పట్ల తెలిపి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అంత్యక్రియల కోసం ప్రభుత్వం నుంచి రూ.10 వేలు ఆర్థిక సాయం అందించారు. మృతుడికి భార్య మరియమ్మ, కుమారుడు, నలుగుకుమార్తెలు ఉన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన రూ.5 వేలు త్వరలో అందిస్తామని వీఆర్వో తెలిపారు.

సంజీవరాయుడికి ప్రత్యేక పూజలు



సంజీరాయుడుకి పూజలు

చాగలమర్రి: మండలంలోని మల్లేవేముల గ్రామ సమీపంలో వెల్లాల క్షేత్రంలో వెలసిన సంజీవరాయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. తమలపాకులతో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం కుంకు, పూలతో అభిషేకాలు నిర్వహించారు. వర్షం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, ఈవో మద్దిలేటి, ఆలయ కమిటీ సభ్యులు, దేవలయ సిబ్బంది పాల్గొన్నారు.

'దళిత హక్కుల సాధనకు పోరాటం'

శిరివెళ్ల: దళిత హక్కుల సాధనకు పోరాటం చేస్తున్నట్లు దళిత హక్కుల పోరాట సమితి జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు మహేష్ తెలిపారు. నియోజకవర్గ స్థాయి సమావేశాన్ని శిరివెళ్లలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ దళితుల సంక్షేమం పట్ల ప్రభుత్వం చిన్న చూపు చూస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగం ద్వారా అందాల్సిన అభివృద్ధి ఫలాలు దళితులకు సక్రమంగా అందటం లేదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశించిన రాజకీయ, ఆర్థిక, సామాజీక న్యాయం దళితులకు అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీబీఐ తాలుకా కార్యదర్శి మురళీ, న్యాయవాది పాములేటి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

దళిత హక్కుల పోరాట జిల్లా సమితి ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నియోజకవర్గ కన్వీనర్‌గా ఈశ్వరయ్య, కో-కన్వీనర్లుగా లాజరస్, జోసఫ్, నాగార్జున, కృష్ణుడు, అబ్రహంను ఎన్నుకున్నారు.

'గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి'



సీమంతం చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు

చాగలమర్రి: గర్భిణులు పౌష్టికాహారం మండల కేంద్రంలోని 13, 17 అంగన్‌వాడీ కేంద్రాల్లో గర్భిణులకు శనివారం సామూహిక సీమంతాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పసుపు, కుంకుమ, పండ్లు, రవికలను అందించారు. గర్భిణులకు సీమంతం అనంతరం పౌష్టికాహారం అనే అంశంపై వివరించారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసనం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు చంద్రకళ, రెహెనా, ఏఎన్‌ఎం మంజుల, ఆశా వర్కర్లు శివలక్ష్మి, విజయక్ష్మి, సలౌమి, మహిళలు పాల్గొన్నారు.

పారిశుధ్య మెరుగునకు చర్యలు: ఈవోపీఆర్డీ



పనులను పరిశీలిస్తున్న ఈవోపీఆర్డీ

ఉయ్యాలవాడ: పారిశుధ్య మెరుగునకు చర్యలు తీసుకుంటున్నామని ఈవోపీఆర్డీ పాపారాయుడు మండలంలోని పలు గ్రామాల్లో స్వచ్ఛ భారత్ కింద పారిశుధ్య పనులు చేపట్టామని తెలిపారు. ఉయ్యాలవాడ గ్రామంలో పారిశుధ్య పనులను శనివారం ఆయన పరిశీలించారు. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపడుతున్నామని తెలిపారు. దోమల నివారణకుల ప్రత్యే చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్రామాల్లో మురుగు కాలువల వెంట, తడిగా ఉన్న ప్రదేశాల్లో బ్లీచింగ్ పౌడర్, వేస్టు ఆయిల్ చల్లిస్తున్నామని తెలిపారు. మురుగు కాలువల్లో పూడిక తీయించి చర్యలు తీసుకుంటున్నామని, 15 రోజులకు ఒక సారి నీటి ట్యాంకులను, నీటి తొట్లను శుభ్రం చేయిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లు బాలన్న తదితరులు పాల్గొన్నారు.

వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దు: డా. రామకృష్ణారెడ్డి

చాగలమర్రి: ప్రజలు వ్యాధుల పట్ల నిర్లక్ష్యం వద్దని వైద్యుడు రామకృష్ణారెడ్డి సూచించారు. మండలంలోని చిన్న వంగలి, పెద్దవంగలి గ్రామాల్లో చంద్రన్న సంచార వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆయా గ్రామాలలో వైద్యుడు రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ శిబిరాలను నిర్వహించి బీపీ, షుగర్, వివిధ వ్యాధులకు చికిత్సలు చేశారు. 98 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఫార్మాసిస్టు సంజీవరాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాసులు, ఏఎన్ఎం మేరీ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అందని తాగునీరు

- ఒట్టిపోయిన ఎస్ఎస్ ట్యాంకు
- ఏడు గ్రామాలకు సరఫరా బంద్
- పట్టించుకోని అధికారులు


ఒట్టిపోయిన ఎస్ఎస్ ట్యాంకు
ముళ్ల కంపల మధ్య ఫిల్టర్‌బెడ్లు, పంప్‌హౌస్

చాగలమర్రి: మండలంలోని మల్లేవేముల గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్ ట్యాంకుకు నీరు లేక పోవటంతో నిరుపయోగంగా మారింది. రూ.1.18 కోట్లతో 3 లక్షల లీటర్ల నీటి సామర్థ్యంతో ఈ ట్యాంకును నిర్మించారు. మల్లేవేముల నుంచి చాగలమర్రి, గొడిగనూరు, ముత్యాలపాడు, తోడెండ్లపల్లె, చక్రవర్తులపల్లె, పెద్దబోదనం, నేలంపాడు గ్రామాలకు ఫ్లోరైడ్ రహిత నీటిని అందించాలన్న ఉద్దేశంతో ఎస్ఎస్ ట్యాంకు నిర్మించారు. కర్నూలు-కడప ప్రధాన కాలువ నుంచి పైపుల ద్వారా ఈ ట్యాంకుకు నీటి సరఫరా కల్పించేందుకు పంప్‌హౌస్ పథకం చేపట్టారు. కేసీ కాలువకు నీరు ప్రవహించే సమయంలో విద్యుత్ మోటార్ల ద్వారా ఈ ట్యాంకుకు నీటి సరఫరా అయ్యేలా పైపులు అమర్చారు. అయితే గత ఏడాది కేసీ కెనాల్‌కు నీరు ప్రవహించినా అధికారులు ట్యాంకుకు నీటి సరఫరా చేయకుండా వదిలేశారు. ట్యాంకులో నిల్వ ఉన్న లక్ష లీటర్ల నీరు ఎండ వేడిమికి ఇంకిపోయి ఒట్టిపోయింది. ప్రస్తుతం ట్యాంకులో చుక్క నీరు లేక వెలవెలబోతోంది. దీంతో ఏడు గ్రామాలకు నీటి సరఫరా నిలిచి పోయింది. కేసీకి నీరు విడుదల చేయక పోవటంతో ఈ ఏడాది కూడా ఎస్ఎస్ ట్యాంకు ద్వారా గ్రామాలకు నీటి సరఫరా ఉంటుందోలేదోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజల దాహార్తి కోసం వెచ్చించిన నిధులు దుర్వినియోగమయ్యాయే తప్ప ఆశించిన ఫలితం చేకూరలేదని ప్రజలు అంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి ఎస్ఎస్ ట్యాంకు ద్వారా నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నీరు సరఫరా చేయాలి



ఎస్ఎస్ ట్యాంకు ద్వారా 7 గ్రామాలకు నీరు సరఫరా చేయాలి. శుద్ధజల నీరు సరఫరా కాక పోవటంతో చాలా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు వెంటనే స్పందించి ఆయా గ్రామాలకు నీరు సరఫరా చేయాలి.

- మస్తాన్, చాగలమర్రి

వర్షం కురిస్తేనే నీరు సరఫరా



వరుణ దేవుడు కరుణించి వర్షాలు సమృద్ధిగా కురిస్తేనే ఎస్ఎస్ ట్యాంకు ద్వారా నీటి సరఫరాకు చర్యలు తీసుకుంటాం. ఇంత వరకు ట్యాంకులో నీరు లేక ఒట్టి పోవటంతో సరఫరా చేయలేక పోయాం. కేసీ కాలువకు నీరు వస్తేనే ట్యాంకుకు నీరు నింపి నీరు సరఫరా చేస్తాం.

- సిద్ధారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు


ఉట్టిని కొడుతున్న చిన్నారి

ఆళ్లగడ్డ: పట్టణంలోని రవింద్ర భారతీ పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషాదారణలో ఉట్టి పగలగొట్టే ప్రదర్శన ఆకట్టుకుంది. గోపికలు కృష్ణుడు చుట్టూ నృత్య ప్రదర్శన చేశారు. కృష్ణాష్టమి పండుగ ఆనందంగా జరుపుకోవాలని ప్రిన్సిపాల్ స్వరూపారాణి అన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి జోనల్ ఇన్‌చార్జి పవన్‌కుమార్, డీన్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

అహోబిలేశుడికి ప్రత్యేక పూజలు

ఆళ్లగడ్డ: అహోబిల లక్ష్మీనరసింహ స్వామికి శనివారం ప్రత్యేక పూజలు చేశారు. వరుసగా నాలుగు రోజులు సెలవులు రావటంతో భక్తుల రద్దీ పెరిగింది. భక్తులు ఎగువ, దిగువ అహోబిల లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకొని పూజలు చేసి మొక్కుబడులను తీర్చుకున్నారు. అహోబిల క్షేత్రానికి భారీగా భక్తులు తరలి రావటంతో వాహనాల రద్దీ పెరిగింది. భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు.

రంగనాథన్ సేవలు మరువరానివి

గ్రంథాలయ అధికారి గోవిందరెడ్డి


రంగనాథన్ చిత్రపటానికి నివాళి

ఆళ్లగడ్డ: గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్ఆర్ రంగనాథన్ సేవలు మరువరానివని గ్రంథాలయ అధికారి గోవిందరెడ్డి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో రంగనాథన్ 125వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. రంగనాథన్ గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేశారని, ఆయన ఉపాధ్యాయుడిగా చేరి ఎన్నో సేవలు అందించారని తెలిపారు. ఆయన అమెరికా, రష్యా, లండన్, జర్మని, జపాన్ దేశాలలో గ్రంథలయాల ఔన్నత్యాన్ని గురించి వివరించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో చరణ్‌కుమార్, గుర్రప్ప, పుల్లయ్య, బాబు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాదారుల ఇబ్బందులు

చాగలమర్రి: బ్యాంకులకు నాలుగు రోజులు వరుస సెలవులు కావటంతో ఖాతాదారులు నానా అవస్థలు పడుతున్నారు. 12న రెండో శనివారం, 13న ఆదివారం, 14న శ్రీకృష్ణాష్టమి, 15న స్వాతంత్ర్య దినోత్సవం కావటంతో ఈ నాలుగు రోజులు బ్యాంకుల్లో లావాదేవీలు పూర్తిగా నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. ఆన్‌లైన్, డిజిటల్ లావాదేవీలు యధావిధిగా సాగుతాయి. ఇప్పటికే అరకొర నగదు, పనిచేయని ఏటీఎంలతో ఇబ్బందులు మరింత పెరిగాయని ఖాతాదారులు చెబుతున్నారు. ఈనెల 25 నుంచి వరుసగా మూడు రోజులు బ్యాంకులకు సెలవులు రానున్నాయి. 25న వినాయక చవితి, 26న నాల్గో శనివారం, 27న ఆదివారం కావటంతో మూడు రోజులు బ్యాంకు కార్యకలాపాలు నిలిచి పోనున్నాయి. నెలలో 7 రోజులు బ్యాంకుల సేవలు కొనసాగక పోవటంతో ఇబ్బందులు తప్పవని ఖాతాదారులు అంటున్నారు.

మన పట్టణంలో..

సినిమాలు

ప్రతాప్:	లై
భవాని:	నేనే రాజు నేనే మంత్రి
శ్రీరామ మినీ:	నక్షత్రం
ఏవీ:	జయ జానకి నాయక
రామలక్ష్మి:	బహుబలి-2

మార్కెట్ ధరలు

కూరగాయలు	కిలో(రూ.లలో)
టమోట	40
వంకాయలు	60
బంగాళాదుంప	30
మట్టికాయలు	30
బీన్స్	40
కాకరకాయలు	30
క్యాలిఫ్లవర్	30
బెండకాయలు	30
క్యారెట్	30
క్యాబేజీ	30
ముల్లంగి	30
బీరకాయలు	40
దొండకాయలు	30
బీట్రూట్	40
పచ్చిమిర్చి	50
ఉల్లిగడ్డలు	40
చిక్కుడు కాయలు	40
అల్లం	85

చందాలతో రహదారి ఏర్పాటు


రస్తాను చూపుతున్న రైతులు

రుద్రవరం: మండలంలోని నరసాపురం రైతులు చందాలు వేసుకొని పొలాలకు వెళ్లే రహదారిని ఏర్పాటు చేసుకున్నట్లు రైతులు శనివారం తెలిపారు. గతంలో పొలాలకు వెళ్లేందుకు రహదారి లేక నానా ఇబ్బందులు పడేవారమని తెలిపారు. ఈ రహదారి వెంట 600 నుంచి 800 ఎకరాల భూములు ఉన్నాయని తెలిపారు. దిగుబడులను ఇంటికి చేరవేసుకోవాలన్న, పంట పొలాలకు ఎరువులు, విత్తనాలు తీసుకెళ్లాలన్న నానా ఇబ్బందులు పడేవారమని తెలిపారు. ఎద్దుల బండ్లు, ట్రాక్టర్లు రహదారిలో వెళ్లేందుకు వీలు పడకుండా ఉండడంతో, చందాలు వేసుకొని రహదారి ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

వాటర్ సంపు ప్రారంభానికి మోక్షమెప్పుడో?


నిరుపయోగంగా వాటర్ సంపు

రుద్రవరం: ప్రజలకు రక్షిత మంచి నీరు అందించాలని రుద్రవరం పశువైద్యశాల సమీపంలో లక్షలాది రూపాయలు వెచ్చించి వాటర్ సంపు నిర్మించారు. అమితు రెండేళ్లు గడిచినా ప్రారంభించడం లేదు. రుద్రవరం ప్రజలకు రక్షిత మంచి నీరు అందించాలన్న ఉద్దేశంతో సంపును నిర్మించారు. అయితే ఈ సంపు నిర్మించినా ఎలాంటి ప్రయోజనం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నరసాపురం నుంచి రుద్రవరం వరకు 8 కి.మీ చొప్పున పైపులైన్ ఏర్పాటు చేశారు. సంపును ప్రారంభించి రక్షిత నీరు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 3, 4

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): సంతానం విషయంలో శుభపరిణామాలు సంభవం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులు లక్ష్యాలు సాధిస్తారు. ఖర్చులు అంచనాలు మించుతాయి. పెట్టుబడుల్లో నిదానం అవసరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): సినీరాజకీయ రంగాల వారు పట్టుదలతో పనులు పూర్తి చేస్తారు. కుటుంబ వ్యవహారాలపై దృష్టి పెడతారు. దూరంలో ఉన్న కుటుంబ సభ్యులు ఇల్లు చేరతారు. మనసు ఏదో వెలితి బాధిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సమావేశాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం అందుకుంటారు. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. పెద్దలు, పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురవుతాయి.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. కొత్త పనుల ప్రారంభం విషయంలో ఆచితూచి ముందడుగు వేయాలి.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సమావేశాలు, ప్రయాణాలకు అనుకూలం. బంధు మిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. వినోదాల కోసం ఖర్చులు అధికం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. స్పెక్యులేషన్లు, పందాలు పోటీల్లో నిదానం అవసరం. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఖర్చులు అంచనాలు మించుతాయి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): విందు వినోదాల్లో పాల్గొంటారు. పెద్దల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపిస్తారు. వ్యవసాయం, పరిశ్రమల రంగాల వారికి అనుకూలం. వృత్తి, వ్యాపారాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): చిన్నారులు, ప్రియతముల అంశాలపై దృష్టి పెడతారు. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. పొదుపు పథకాలకు సంబంధించిన సమాచారం అందుకుంటారు. పెట్టుబడుల్లో అంచనాలు తప్పే అవకాశం ఉంది.

మకరరాశి:(డిసెంబర్22-జనవరి21): రియల్ ఎస్టేట్, గృహనిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా లాభిస్తుంది. ఆర్థిక లావాదేవీలు కొలిక్కి వస్తాయి. ఇంటికి సంబంధించి విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. మనశ్శాంతి లోపిస్తుంది.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ప్రయాణాలు, సమావేశాల్లో కొత్త పరిచయాలు ఏర్పడతాయి. ప్రియతములకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. చర్చల్లో తొందరపాటు తగదు.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): ఆర్థిక అంశాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. విందు వినోదాల కోసం ఖర్చులు అధికం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బయోమెట్రిక్ ద్వారా
వ్యవసాయ పరికరాలు: జేడీఏ

కర్నూలు(అగ్రికల్చర్): వ్యవసాయ పరికరాలను రైతులకు బయోమెట్రిక్ విధానంలో పంపిణీ చేస్తామని వ్యవసాయ శాఖ జేడీ ఉమామహేశ్వరమ్మ తెలిపారు. ఆర్‌కేఈవై ద్వారా రైతులకు వ్యవసాయ పరికరాలను అందించేందుకు ప్రభుత్వం రూ. 10.7 కోట్ల సబ్సిడీ కేటాయించిందని తెలిపారు. పరికరాల ధరను రైతులు మొదట డీలర్లకు చెల్లిస్తే ఆ తర్వాత సబ్సిడీ రైతుల బ్యాంకు అకౌంట్లలో జమ అవుతుందన్నారు. వ్యవసాయ పరికరాల కోసం రైతులు మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

హిందూ శ్మశాన వాటికకు రెండెకరాల విరాళం


స్థలం పత్రాలను కమిషనర్ వెంకట్రామిరెడ్డి న్యాయవాది దంపతులు ఆవుల భాస్కర్‌రెడ్డి

ఆళ్లగడ్డ: నగర పంచాయతీ పరిధిలోని హిందూ శ్మశాన వాటికకు రూ.30 లక్షల విలువ చేసే రెండెకరాల భూమి పత్రాలను కమిషనర్ వెంకట్రామిరెడ్డికి న్యాయవాది దంపతులు ఆవుల భాస్కర్‌రెడ్డి, లతారెడ్డి శనివారం అందించారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ హిందూ శ్మశానం కోసం తమ తాత ఉసేన్‌రెడ్డి, అవ్వ ఆంథోనమ్మ జ్ఞాపకార్థం భూమిని విరాళంగా ఇచ్చామని తెలిపారు. ఈ భూమిలో దహనవాటిక, విశ్రాంతి గది నిర్మించి నగర పంచాయతీకి అప్పజెప్పామని అన్నారు. కమిషనర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటికకు రెండెకరాలు విరాళం ఇవ్వడం వారి దాతృత్వానికి నిదర్శనమని అన్నారు.

శ్రీమఠంలో ప్రముఖులు


హారతి తీసుకుంటున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీ భట్

మంత్రాలయం: మంత్రాలయం రాఘవేంద్రస్వామి మూల బృందావనం దర్శనార్థం శనివారం రాత్రి తెలుగు ఉమ్మడి రాష్ట్రాల హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎస్‌వీ భట్, కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదీంద్రరావు దేశ్‌పాండే, హైదరాబాద్ జిల్లా జడ్జి సంతోష్‌రెడ్డి మంత్రాలయం వచ్చారు. వీరికి మఠం అధికారులు ఆలయ సంప్రదాయాలతో స్వాగతం పలికారు. ముందుగా గ్రామ దేవత మంచాలమ్మను దర్శించుకొని కుంకుమార్చన చేయించారు. అనంతరం రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి మఠం పీఠాధిపతి సుబుదేంద్రతీర్థులు స్వామి వారి శేషవస్త్రము, మెమెంటో ఇచ్చి ఆశీర్వదించారు. వీరి వెంట జిల్లా జడ్జి అనుపమ చక్రవర్తి, ఆదోని జడ్జి శ్రీనివాసరావు, ఎమ్మిగనూరు జడ్జి వాసుదేవ్, మఠం మేనేజర్ శ్రీనివాసరావు, ఎస్ఐ శ్రీనివాసనాయక్, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నర్సింహమూర్తి, ద్వారపాలక అనంతస్వామి, వ్యాసరాజాచార్, బిందుమాధవ్ ఉన్నారు.

కర్నూలు వ్యవసాయ మార్కెట్ ధరలు

సరుకు	వచ్చినది(క్వింటాళ్లు)	కనిష్ఠ ధర	గరిష్ఠ ధర
వేరుశనగ	112	2629	4810
ఉల్లి	3048	900	2200
కందులు	10	4139	4189

ఆదోని వ్యవసాయ మార్కెట్ ధరలు

పత్తి	138	4567	5577
వేరుశనగ	108	2322	4560
ఆముదం	2	3860	3860

1.46 లక్షల హెక్టార్లలో పత్తిసాగు

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో ఖరీఫ్ సీజన్లో గతంలో ఎన్నడూ లేనంతగా రైతులు పత్తిని సాగు చేశారు. కొన్ని సబ్‌డివిజన్లలో సాధారణం కన్నా ఎక్కువ సాగైంది. జిల్లా వ్యాప్తంగా సాధారణ సాగు విస్తీర్ణం 2.08లక్షల హెక్టార్లు కాగా.. జూలై నెలాఖరుకు 1.46 లక్షల హెక్టార్లలో పత్తి వేశారు. గత ఏడాది అన్ని పంటలకు ధర తగ్గినా పత్తి మాత్రం తగ్గలేదు. దీంతో రైతులు పత్తిపై దృష్టి పెట్టారు. పత్తిని ఎక్కువగా సాగు చేయవద్దని వ్యవసాయాధికారులు చెప్పినా వినలేదు. కాటన్ కార్పొరేషన్ ద్వారా కేంద్రం పత్తిని మద్దతు ధరతో సేకరిస్తుందని రైతులు నమ్మకంతో ఉన్నారు.

జిల్లాలో సబ్‌డివిజన్ వారీగా పత్తిసాగు వివరాలు(హెక్టార్లలో)

సబ్‌డివిజన్	సాధారణం	సాగు	సబ్‌డివిజన్	సాధారణం	సాగు
డోన్	7134	7786	కోయిలకుంట్ల	3475	575
కర్నూలు	23501	19031	ఆదోని	62311	41860
నందికొట్కూరు	4084	2437	ఎమ్మిగనూరు	35579	40689
ఆత్మకూరు	1534	1163	ఆలూరు	40754	24440
నంద్యాల	5507	2130	పత్తికొండ	21985	6055
ఆళ్లగడ్డ	2267	564	మొత్తం	208221	46730

సాగునీటిపై వీడనున్న ఉత్కంఠ

● బెంగళూరులో తుంగభద్ర నీటి లెక్కలు తేల్చనున్న బోర్డు అధికారులు


టీఎంసీలకు చేరిన తుంగభద్ర జలాశయం

హాలహర్వి: వర్షాభావం వల్ల తుంగభద్ర జలాశయంలోకి వరద నీరు ఆశించిన స్థాయిలో చేరలేదు. ప్రస్తుతం తుంగభద్ర జలాశయం నీటి మట్టం 48 టీఎంసీలకు చేరుకుంది. కర్నూలు, అనంతపురం, బళ్లారి జిల్లాల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. దీంతో ఆయకట్టు రైతులు 75 శాతం మంది సాగుకు సిద్ధం కాలేదు. వర్షాభావం దృష్ట్యా అనంతపురం, బళ్లారి, కర్నూలు జిల్లా రైతులు సాగునీరు విడుదల చేయాలని టీబీ బోర్డు అధికారులపై ఒత్తిడి తెస్తున్నారు. ఇప్పటికే కర్నూలు కలెక్టర్ సత్యనారాయణ, ఫైనర్ ఇరిగేషన్ ఎస్ఈ చంద్రశేఖర్‌రావు కర్నూలు జిల్లా తాగునీటి స్థితిగతులపై బళ్లారి కలెక్టర్‌కు విన్నవించారు. అటు అనంతపురానికి చెందిన ప్రజాప్రతి నిధులు, ఉన్నతాధికారులను సైతం తాగునీరు, సాగునీరు విడుదల చేయాలని పట్టుపడుతున్నారు. కర్ణాటక రైతు సంఘాలు సైతం సాగునీటిని విడుదల చేయాలంటూ పట్టుపడుతున్నారు. ఈ నేపథ్యంలో నేడు బెంగళూరులో జరగబోయే ఐఏసీ సమావేశంలో ఎవరి నీటి వాటా ఎంత అనేది లెక్కలు తేల్చనున్నారు. ఈ నెల 10వ తేదీన జరగాల్సిన సమావేశం నేటికి వాయిదా పడింది. నేడు జరగబోయే చర్చల్లో నీటి లెక్కలు, సాగునీటి విడుదల గురించి ఏ నిర్ణయాలు తీసుకుంటారో అని మూడు జిల్లాల రైతులు ఎంతో ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. కర్నూలు, అనంతపురం జిల్లాలకు తాగునీరు ఇచ్చినా.. ఇప్పుడున్న పరిస్థితుల్లో రైతులు వ్యవసాయానికి వాడుకుంటారని, అయితే దీన్ని నివారించడం తలకుమించిన భారమని బోర్డు అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసికెళ్లారు. ఈ నేపథ్యంలో తాగునీటితో పాటు సాగునీరు కూడా విడుదల చేస్తారా? లేదా ఆరుతడి పంటలకే నీరు ప్రకటిస్తారా? అనేది నేటి సమావేశంలో తీసుకోబోయే నిర్ణయాన్నిబట్టి ఉంటుంది. తుంగభద్ర జలాశయాన్ని నమ్ముకున్న రైతులకు గత రెండేళ్ల వర్షాభావం వల్ల చేదు అనుభవం మిగిలింది. గత ఏడాది 70 టీఎంసీల వరకు జలాశయానికి నీరు వచ్చినా కర్ణాటక రైతుల జల చౌర్యం వల్ల ఎమ్మిగనూరు, ఆదోని, కోడుమూరు ప్రాంతాల రైతులకు సాగునీరు అందలేదు. తమ వాటా నీరు రావడం లేదంటూ వారు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. ఈ ఏడాది ఎలాగైనా తమ వాటా నీరు విడుదల చేస్తే పంటలు పండించుకుందామని ఎదురు చూస్తున్నారు. అయితే డ్యాంలో నీరు చేరకపోగా రోజు రోజుకూ తగ్గిపోతోంది. అందువల్ల ఈ ఏడాది కూడా తమకు కష్టాలు తప్పవని ఆయకట్టు రైతులు ఆవేదనకు గురవుతున్నారు. ఒకపంటకైనా నీరు ఇవ్వాలనే సదుద్దేశంతో ఓ వైపు బోర్డు అధికారులు భారీ బలగాలతో జలచౌర్యానికి చెక్ పెడుతున్నప్పటికీ కింది సిబ్బంది నిర్లక్ష్యం వల్ల జలదోపిడీ ఆగడం లేదు. ఈ పరిస్థితుల్లో జిల్లాకు సాగు నీటి వివరాలు తేల్చేందుకు బెంగళూరులో నేడు జరగబోయే బోర్డు సమావేశంపట్ల ప్రజలు ఆసక్తితో చూస్తున్నారు.

కర్నూలు సినిమాగైడ్

ఆనంద్ సినీ కాంప్లెక్స్: నేనే రాజు నేనే మంత్రి, ఫిదా, గౌతమ్‌నంద, జయ జానకి నాయక, నక్షత్రం, **శ్రీరామ:** జయ జానకి నాయక, **రాజ్:** నేనే రాజు నేనే మంత్రి, **వెంకటేష్ కాంప్లెక్స్:** ఫిదా, నిన్నుకోరి, గౌతమ్‌నంద, **భరత్ కాంప్లెక్స్:** లై, వాసుకి, దర్శకుడు **విక్టరీ:** బాహుబలి 2

టంగ్ ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.

ఔనా!

హమ్మింగ్ బర్డ్ గుండె నిమిషానికి 1260 సార్లు కొట్టుకుంటుంది!



సూక్తి

శత్రువులు ద్రోహం చేసినా.. ఆశలు ఆవిరైనా.. గూడు చెదిరినా.. సంకల్పం వీడరాదు. ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలి.. అప్పుడే విజయం సాధిస్తారు.

రంగులు వేయండి



జంతర్‌మంతర్

1. క్రాపారం ▸..........................
2. ఆయంల ▸..........................
3. కరర్పూ ▸..........................

జంబ్లింగ్ వర్డ్స్

1. OWOL ▸......................
2. YRAE ▸......................
3. TECU ▸......................

కాంక్రీట్
నగరాల్లో పిల్లలు ఆడుకోవడానికి స్థలమే దొరకడం లేదు. అక్కడక్కడా ఉన్న పార్కులే వారికి ఆట స్థలాలవుతున్నాయి. సెలవులొస్తే చాలు పార్కులన్నీ పిల్లల ఆటలతో సందడిగా ఉంటాయి. అలాంటి పార్కులను కూడా ప్రభుత్వం కనుమరుగు చేయాలని ప్రయత్నిస్తే..! పిల్లలు సైతం ఆ నిర్ణయాన్ని అడ్డుకుంటారు. ఇందుకు మంచి ఉదాహరణ ఢిల్లీకి చెందిన ఏడేళ్ల పాప నవ్యాసింగ్. తన ఇంటి దగ్గరున్న పార్క్‌ను అధికారులు తొలగించాలని చూస్తే 'మా సంతోషాన్ని దూరం చేస్తారా?' అంటూ కోర్టుకెళ్లి మరీ ప్రభుత్వ ప్రయత్నాన్ని అడ్డుకుంది.

పార్క్ కోసం పాప పోరాటం



పార్కులు పిల్లలు ఆడుకోవడానికి, పెద్దలు కాసేపు సేదతీరడానికి ఏర్పాటు చేసినవి. పార్కులో ఆడుకునే ఆ గంటసేపే పిల్లలకు ఎంతో సంతోషాన్నిస్తుంది. ఆ సంతోషాన్ని దూరం చేయాలని ప్రయత్నిస్తే పిల్లలు పులిలా మారి తిరగబడతారు. అలా తిరగబడి పార్కును తొలగించే ప్రయత్నాలు అడ్డుకుంది. ఢిల్లీకి చెందిన ఏడేళ్ల బాలిక నవ్యాసింగ్. తను రోజూ సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న పార్కులో తోటి పిల్లలతో కలిసి ఆడుకుంటుంది. రోహిణి సెక్టార్ 8లో ఉన్న ఆ 'హనుమాన్ మందిర్' పార్క్ 30 ఏళ్లుగా కాలనీవాసులకు ఆహ్లాదాన్ని పంచుతోంది. ఉన్నట్టుండి ఒకరోజు ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులు పార్కును తొలగిస్తున్నట్లు కాలనీవాసులకు చెప్పారు. కారణమేంటని అడిగితే పార్కును తొలగించి కమ్యూనిటీ హాల్ కడతామని సమాధానమిచ్చారు. ఎంతోమందికి ఆహ్లాదాన్ని పంచుతోన్న పార్కును తొలగించడమేంటని అడిగితే అధికారులు నిర్లక్ష్యంగా సమాధానమిచ్చారు. పార్కును తొలగిస్తున్న విషయం పిల్లల చెవిన పడింది. దాంతో నవ్యాసింగ్ 'ప్రభుత్వ నిర్ణయాన్ని ఆపడానికి ఏమీ చేయలేమా?' అని తండ్రిని ప్రశ్నించింది. నవ్యాసింగ్ తండ్రి ధీరజ్‌కుమార్ న్యాయవాది. కూతురు వేసిన ప్రశ్నతో ఆ తండ్రి ఆలోచనలో పడ్డాడు. తన కూతురు పార్కును కాపాడాలని ప్రయత్నిస్తున్న విషయం అర్థమయింది. 'కోర్టులో కేసు వేయడం ద్వారా అడ్డుకోవచ్చ'ని చెప్పాడు. అయితే 'నేను కేసు వేస్తాను' అని తండ్రి సహాయంతో కోర్టులో కేసు వేసింది. 'ఇప్పటికే కొంత పార్కు స్థలం ఆక్రమణకు గురయింది. పిల్లలు ఆడుకునే వస్తువులను తొలగించి మొబైల్ టవర్‌ను ఏర్పాటు చేయడానికి అధికారులు అనుమతినిచ్చారు. పార్కులు లేకుండా పోతే కాలనీవాసులపై, ముఖ్యంగా పిల్లలపై ఎక్కువ ప్రభావం పడుతుంది' అని పిటిషన్‌లో పేర్కొంది.



ప్రజల డబ్బు దుర్వినియోగం

నవ్యాసింగ్ వేసిన కేసుపై చీఫ్ జస్టిస్ గీతా మిట్టల్, జస్టిస్ సి.హరిశంకర్‌లతో కూడిన ఢిల్లీ హైకోర్టు బెంచ్ విచారణ చేపట్టింది. ఇరుపక్షాల వాదనలు విన్న తరువాత ప్రజలు చెల్లిస్తున్న ట్యాక్స్‌తో ఆటలు ఆడుకోవడం సరికాదని అభిప్రాయపడింది. ప్రజలు డబ్బును వృథా చేయడం సరికాదని చెబుతూ, పార్కును కమ్యునిటీహాల్‌గా మార్చడంపై స్టే విధించింది. పార్కులను పార్కులుగానే ఉంచాలని, కమ్యూనిటీ సెంటర్లుగా మార్చకూడదని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. 'కమ్యూనిటీ సెంటర్ నిర్మాణానికి పార్కు స్థలం తప్ప మరో స్థలం లేదా అని ఢిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అధికారులను బెంచ్ ప్రశ్నించింది. పూర్తి వివరాలతో అఫిడవిట్ దాఖలు చేయాలని అదేశిస్తూ కేసును సెప్టెంబర్ 18కి వాయిదా వేసింది. పార్కు తొలగించడాన్ని కోర్టు నిలువరించడంతో కాలనీవాసుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. కేసు వేసి పార్కును కాపాడిన నవ్యాసింగ్‌ను కాలనీవాసులతో పాటు, టీచర్లు, తోటివిద్యార్థులు శభాష్ అంటూ అభినందించారు.


పదాలు కనుక్కోండి

APRIL
WORD SEARCH

a	d	x	a	l	i	p	c	w	a	i
y	i	g	b	e	e	d	u	j	n	s
k	a	a	i	o	l	a	v	t	h	s
u	m	e	o	h	o	f	d	u	o	e
f	b	z	i	i	u	f	h	l	i	m
a	n	c	k	j	a	o	i	i	i	y
h	d	b	n	g	r	d	o	p	u	i
a	e	e	e	l	b	i	i	o	j	v
m	a	g	f	o	o	l	u	d	p	a
e	a	s	t	e	r	v	i	k	e	x
p	s	a	l	m	e	o	i	o	u	a
b	v	t	o	u	u	n	c	t	o	t
c	u	n	d	e	r	g	r	a	d	s
p	a	s	s	o	v	e	r	u	u	e
e	s	h	o	w	e	r	s	r	y	i
d	a	t	a	b	f	e	d	u	r	n
v	b	l	o	o	m	q	f	s	a	i
e	s	h	p	f	g	z	v	w	x	a

WORDS
showers
underground
daffodil
tulip
bloom
taurus
diamond
earth
easter
passover
fool

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి




నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మనకు స్వాతంత్ర్యం ఎప్పుడు వచ్చిందో చెప్పమంటే అలా ఆలోచిస్తున్నావేమిటి?
బంటి : తెలివైన వాడు ఆలోచించి మాట్లాడతారని చెప్పారు కదా టీచర్. అందుకే ఆలోచిస్తున్నాను.
టీచర్ : !!!!!!!

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ ముసుగులో లేను
లోతులో ఉన్నా కానీ బాతులో లేను
మందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

చుక్కలు కలపండి



జవాబులు

చెప్పగలరా?: విలోమం జంతర్‌మంతర్: 1. ప్రాకారం 2. ఆలయం 3. కర్పూరం జంబ్లింగ్ వర్డ్స్: 1. WOOL 2. YAER 3. CUTE

తుంగభద్రలో ప్రహ్లాదరాయల రథోత్సవం

ముగిసిన రాఘవేంద్రుడి 346 ఆరాధన సప్తాహం



మూలరాములకు పూజలు చేస్తున్న పీఠాధిపతి, హారతి ఇస్తున్న పీఠాధిపతి, రథంపై ఊరేగుతున్న ప్రహ్లాదరాయలు

మంత్రాలయం: మంత్రాలయం రాఘవేంద్రస్వామి 346 ఆరాధన సప్తాహం ముగిసింది. ఏడు రోజుల పాటు ఈ ఉత్సవాలను శనివారం పీఠాధిపతి సుభుదేంద్రతీర్థులు ప్రత్యేక పూజలు చేసి ముగించారు. మంత్రాలయం (తుంగభద్ర)లో వెలసిన రాఘవేంద్ర స్వామి మఠంలో బృందావనానికి పూజలు నిర్వహించారు. వసంతోత్సవంలో భాగంగా పీఠాధిపతి మఠం అధికారులకు, భక్తులకు రంగులు చల్లారు. అనంతరం ఉత్సవమూర్తులైన ప్రహ్లాదరాయలను చెక్క రథంపై అధిష్ఠించి ఆలయ ప్రాకారం చుట్టూ కమనీయంగా ఊరేగించారు. అనంతరం భక్తులకు పీఠాధిపతి ఫల, పుష్ప, మంత్రాక్షింతలు ఇచ్చి ఆశీర్వదించారు. రాఘవేంద్ర స్వామి మఠంలో నిజ బృందావనానికి ప్రత్యేక పూజలు చేసి విశేషంగా ఆలంకరించారు. అనంతరం ప్రహ్లాదరాయలను ఊరేగించారు.

ఆలరించిన కూచిపూడి నృత్యం

యోగీంద్ర కళా మండపంలో నిర్వహించిన కూచిపూడి, భరతనాట్యం నృత్యాలు భక్తాదులు విశేషంగా ఆలరించాయి. హైదరాబాద్‌కు చెందిన శ్రీలలిత, భవాని, కూచిపూడి కళా నిలయం, బెంగుళూరుకు చెందిన శివలీల కల్చరల్ చారిటబుల్ ట్రస్టు వారిచే నృత్య రూపక, గోవినాడు, మైసూరుకు చెందిన రమా మణి గురు ప్రసాద్ వారిచే సంగీత కచేరి నిర్వహించారు. కార్యక్రమంలో మఠం మేనేజరు శ్రీనివాసరావు, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, ఈఈ సురేష్ కొనాపూర్, ప్రకాష్ ఆచార్, కృష్ణారెడ్డి, సీఐ రాము, ఎస్ఐ రాజారెడ్డి, తుంగభద్ర మఠం మేనేజరు వాసుదేవరావు, ప్రకాష్, శేషగిరి ఆచార్, పణిరాజు, పెద్ద ఎత్తున భక్తాదులు పాల్గొన్నారు.



మఠంలో సంగీత కచేరి, నాటికలోని ఓ సన్నివేశం

రణమండలంలో భక్తుల సందడి

ఆంజనేయుడికి ప్రత్యేక పూజలు



రణమండల కొండ ఎక్కుతున్న భక్తులు

ఆదోని: పట్టణ శివారు ప్రాంతం రణమండల కొండపై వెలసిన ఆంజనేయుడికి శ్రావణ మాసం మూడో శనివారం వేలాది మంది భక్తాదులు మొక్కుబడులు తీర్చుకున్నారు. ఉదయం పంచామృతాభిషేకం, మహా మంగళహారతి, సింధులేపనం, విశేష పూజలు నిర్వహించారు. అయితే మెట్లు ఎక్కే ప్రదేశంలో నీటి సదుపాయం లేకపోవడంతో భక్తులు ఇబ్బంది పడ్డారు. దీనికితోడు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించకపోవడంతో ఇక్కట్లకు గురయ్యారు. కొబ్బరికాయల ధరలు ఆకాశాన్నంటాయి. ఆలయ ప్రాంగాణంలో కనీస సౌకర్యాలు కల్పించడంలో కమిటీ విఫలమైంది. కనీసం పోలీసు బందోబస్తు కూడా లేదు.



పూజలందుకున్న ఆంజనేయస్వామి

ప్రజా సంక్షేమమే టీడీపీ ధ్యేయం

టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి



ఎన్నికల ప్రచారంలో భూమా బ్రహ్మానందరెడ్డి

నంద్యాల: అన్ని వర్గాల సంక్షేమమే తెలుగుదేశం ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని 25వ వార్డు దేవనగర్ ప్రాంతంలో ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి తిరిగి ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. వార్డు కౌన్సిలర్ దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా భూమా బ్రహ్మానందరెడ్డి స్థానిక ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తూ అభివృద్ధికి పట్టాలని కోరారు. నంద్యాల అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్న వైసీపీ నాయకులకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. నంద్యాల సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వం రూ.1500 కోట్లతో పనులను చేపట్టిందన్నారు. 13 వేల ఇళ్ల నిర్మాణం, రోడ్ల విస్తరణ, శాశ్వత మంచినీటి సరఫరా, గ్రామీణ రోడ్ల అభివృద్ధి, తదితర పనులు అత్యంత వేగంగా పూర్తి చేయడమే లక్ష్యమని పేర్కొన్నారు. భూమా కుటుంబాన్ని టార్గెట్ చేస్తూ విమర్శలు గుప్పిస్తున్న వారికి ప్రజలు ఓటుతోనే సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. భూమా నాగిరెడ్డి ప్రతిపాదించిన పనులన్నింటినీ ముఖ్యమంత్రి నెరవేరుస్తుంటే వైసీపీ నాయకులు అవాకులు చెవాకకులు విసురుతుండడం అర్థరహితమన్నారు. నంద్యాల ఉప ఎన్నికలో అభి వృద్ధి ఎజెండాతోనే తాను భారీ మెజార్టీతో గెలు స్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఆశీస్సులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



అవ్వను ఓటు అభ్యర్థిస్తూ..



భక్తులతో నిండిపోయిన క్యూలైన్లు

శ్రీశైలానికి పెరిగిన భక్తుల తాకిడి

శ్రీశైలం: శ్రీశైలానికి భక్తుల తాకిడి పెరుగుతోంది. 4రోజులపాటు వరుస సెలవులు రావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తున్నారు. శనివారం క్షేత్ర ప్రధాన రహదారులన్నీ సందడిగా మారాయి. రద్దీని దృష్టిలో ఉంచుకుని దేవస్థానం అధికారులు స్వామి అమ్మవార్ల ఆర్జిత సుప్రభాతం, ఆర్జిత హారతిసేవా టిక్కెట్లు నిలిపివేశారు. తెల్లవారుజామున 4.30గంటల నుంచే స్వామిఅమ్మవార్ల దర్శనాలు, ఆర్జిత అభిషేకాలు, కుంకుమార్చన సేవలకు అనుమతించారు. బ్రేక్ దర్శన టిక్కెట్లను పరిమిత సంఖ్యలో మాత్రమే విక్రయించారు. శనివారం రద్దీ పెరిగిన దృష్ట్యా సుమారు 40వేలమంది భక్తులు స్వామిఅమ్మవార్లను దర్శించుకున్నట్లు అంచనా. ఈవో భరత్‌గుప్తా ఉభయదేవాలయాలు, క్యూలైన్లు, అన్నదాన మందిరం నిర్వహణలో అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

పంటల దేవుడి మహోత్సవం

పాల్గొన్న వేలాది మంది భక్తులు



స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో తీసుకెళ్తున్న గ్రామస్థులు

దేవనకొండ: మండలంలోని నల్లచెలిమల గ్రామంలో పంటలదేవుడిగా ప్రసిద్ధి చెందిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి మహోత్సవం ఆలయ .దర్మకర్త లక్ష్మణస్వామి, ఆలయ అర్చకుడు లక్ష్మీకాంతయ్యల ఆధ్వర్యంలో శనివారం వైభవంగా జరిగింది. గ్రామంలోని కరణం రామారావు ఇంటి నుంచి అశ్వాన్ని బాజాభజంత్రీలతో స్వామివారి ఆలయానికి నడిపించారు. అశ్వం ముందు నడవగా ఆలయ అర్చకులు స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకిలో ఉంచి ఊరేగింపుగా గ్రామ సమీపంలోని రెండు కిలో మీటర్ల దూరంలో ఉన్న దొన వద్దకు తీసుకెళ్లారు. దొన దగ్గర అర్చకులు స్నానం చేసి మూడు గన్నేరు పూలదండలు తీసుకుని కొండ చరియ వద్ద మంత్రాలు జపిస్తోంటే ఒక్కో దండ కొండచరియ లోకి వెళ్లాయి. ఒక్కో దండ పరిసర ప్రాంతాల్లోని చెట్ల మీద పడ్డాయి. ఈ ఏడాది పంటల భవిష్యత్తు తెలియజేసే ఈ దండల ఉత్సవం అర్ధరాత్రి వరకు కొనసాగింది. పంటల భవిష్యత్తును ఆదివారం తెలియజేయనున్నట్లు గ్రామస్థులు తెలిపారు. ఈ వేడుకను చూసేందుకు ఇతర గ్రామాల నుంచి కూడా వేలాదిమంది భక్తులు తరలి వచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం చేశారు. ఎస్ఐ గంగయ్యాయాదవ్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



లక్ష్మీనరసింహస్వామికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆంధ్రజ్యోతి
ఆదోని టౌన్
4
కర్నూలు । ఆదివారం 13 ఆగస్టు 2017
ఆదోని | ఆలూరు | హొళగుంద | ఆస్పరి | హాలహర్వి | చిప్పగిరి

'31లోపు అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలి'

ఆదోని టౌన్: అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందని మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారి రంగస్వామి తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 12 దరఖాస్తులు మాత్రమే పరిష్కరించాల్సి ఉందని అన్నారు. దరఖాస్తుదారులు గడువులోగా స్పందించి తమ కట్టడాలను క్రమ బద్ధీకరించుకోవాలని కోరారు. క్రమబద్ధీకరించుకోలేని వారిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.


రంగస్వామి, పట్టణ ప్రణాళిక అధికారి

నూతన భవనాలు వెంటనే నిర్మిస్తాం

హైకోర్టు జస్టిస్ ఎస్వీ భట్


ప్రస్తుతం ఉన్న కోర్టు స్థలాన్ని పరిశీలిస్తున్న హైకోర్టు జడ్జి ఎస్వీ భట్

ఆదోని లీగల్: కోర్టు భవనాలను నిర్మించేందుకు స్థలం కేటాయింపు నిర్ణయం తీసుకున్న వెంటనే భవనాల నిర్మాణం చేపడతామని హైకోర్టు జస్టిస్ ఎస్వీ భట్ తెలిపారు. కోర్టు స్థలం కేటాయింపు విషయంలో అధికారులు జాప్యం చేయడంతో న్యాయవాదులు గత నెలలో నిరాహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. శనివారం హైకోర్టు జడ్జి ఎస్వీ భట్ కోర్టు స్థల పరిశీలన కోసం ఆదోనికి వచ్చి ఆరేకల్లు వద్ద ఉన్న స్థలం, ఆర్ఆర్ లేబర్ కాలనీ వద్ద ఉన్న స్థలాన్ని, ప్రస్తుతం కోర్టు భవనాలు ఉన్న స్థలాన్ని కూడా పరిశీలించారు. అనంతరం స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు విన్నవించిన విన్నపాలను మన్నించి ఆయన బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై మాట్లాడారు. వీలైనంత త్వరలో స్థలం కేటాయిస్తే నూతన భవన నిర్మాణాలు వెంటనే చేపడతామని అన్నారు. కక్షిదార్లకు, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అనుకూలం ఉన్న చోటనే భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి, కర్నూలు సబ్ కోర్టు జడ్జి శివకుమార్, స్థానిక రెండో అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి తిరుమలరావు, జూనియర్ సివిల్ జడ్జి మధుస్వామి, జుడీషియల్ మెజిస్ట్రేట్ కేపీ సాయిరామ్ ఆయన వెంట ఉండి స్థలాన్ని పరిశీలించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు జీసీ రంగన్న, శివకుమారస్వామి, విజయ భాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రఘనసింగ్, అనితాసింగ్, విశ్వనాథ్‌రెడ్డి, గిరిధర్, కాశిమ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఈ సారైనా భవన నిర్మాణం ప్రారంభమయ్యేనా?

గత నాలుగైదేళ్లుగా హైకోర్టు న్యాయమూర్తులు వచ్చి స్థలాన్ని పరిశీలించి వెళ్తున్నారు. కాని నిర్ణయం తీసుకొని భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని జూనియర్ న్యాయవాదులు వాపోయారు. కోర్టు బెంచ్‌లో ఉన్న కుర్చీలలో సీనియర్లకే సరిపోతున్నాయని, జూనియర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలబడే తమ విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. ఈసారైనా స్థలం విషయంలో నిర్ణయం తీసుకొని ప్రస్తుతం ఉన్న కోర్టు స్థలంలోనే నూతన భవనాలు నిర్మించాలని జూనియర్ న్యాయవాదులు కోరారు.

ఘనంగా బాలాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

ఆలూరు రూరల్: స్థానిక ఇందిరానగర్ కాలనీలో శనివారం బాలాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి, నాగదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ముందుగా హోమం, ఆకుపూజ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతిని అర్చకుడు గవిసిద్దయ్యస్వా మి నిర్వహించారు. రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి, నర్సప్ప, జడ్పీటీసీ సభ్యుడు రాంభీంనాయుడు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామనాథ్‌యాదవ్, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు కురువజయరామ్, నారాయణ, హనుమప్ప, కొమ్ము రామాంజనేయులు, డా.నెట్టెప్ప, వెంకన్న, రంగయ్య, అరికెర ఆంజనేయులు, హులేబీడు సర్పంచ్ షేక్షావలి, ఈరన్న, కల్లు లక్ష్మన్న, కురువల్లి ఈరప్ప పాల్గొన్నారు.

ఆస్పరిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో బాలాంజనేయ, ఈశ్వర స్వాముల ధ్వజస్తంభ ప్రతిష్ఠ శనివారం వైభవంగా నిర్వహించారు. కప్పగల్, అల్లిపుర, రేణుకాశ్రమ ముక్తిముని వీరగంగాధర శివాచార్య మహాస్వామిచే ప్రతిష్ఠించారు. తెల్లవారుజామున రుద్రాభిషేకం, బిల్వార్చన ఆకులపూజ అనంతరం ధ్వజస్తంభాలు, నవగ్రహాలు, నాగదేవత విగ్రహాలు ప్రతిష్ఠించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ రామకృష్ణ, ఆలూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భీమేష్, గ్రామ నాయకులు సోమలింగ, మహానంది, రమేష్, సుదర్శన్‌యాదవ్ పాల్గొన్నారు.


ఆస్పరిలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

'సమస్యలపై ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటం'


ఆదోనిలో ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న లక్ష్మీరెడ్డి

ఆదోని(అగ్రికల్చర్): విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని సీపీఐ పట్టణ కార్యదర్శి అయ్యప్పగౌడ్, జిల్లా సభ్యుడు వీరేష్ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాన్ని జిల్లా కార్యదర్శి షాబీర్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఏఐఎస్ఎఫ్ జెండాను ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. విద్యా రంగ సమస్యల పట్ల అలుపెరగని పోరాటం చేస్తూ ప్రభుత్వంతో హక్కులను సాధించుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, సీపీఐ నాయకులు సుదర్శన్, లింగప్ప, రాజు, శివరామ్, శీను పాల్గొన్నారు.

ఆస్పరిలో..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడు సంజయ్ అన్నారు. శనివారం ఆస్పరి జడ్పీ పాఠశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, హాస్టళ్ల విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్స్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకుడు విరుపాక్షి, జిల్లా నాయకులు రాజు, కృష్ణమూర్తి, హనుమన్న, మండల నాయకులు మునిస్వామి, మహానంది, రవితేజ పాల్గొన్నారు.

ఆలూరులో..

అఖిల భారత విద్యార్థి సమాఖ్య విద్యా రంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు మునిస్వామి అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావం సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల వద్ద జెండాను ఎగురవేశారు. ఏఐఎస్ఎఫ్ ఇప్పటికీ విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో తాలుకా అధ్యక్షుడు బాబు, నాయకులు ధను, సుంకన్న, జయరావు, ఏఐవైఎఫ్ నాయకులు హర్షవర్ధన్, మనోజ్ పాల్గొన్నారు.


ఆలూరులో జెండా విష్కరిస్తున్న మునిస్వామి

వర్షం కోసం జలాభిషేకాలు



పవిత్ర జలాలతో గ్రామానికి చేరుకున్న ప్రజలు, హొళగుందలో పూజలు చేస్తున్న అర్చకుడు

ఆదోని: వర్షం కోసం మండలంలోని పెద్దపెండేకల్లు గ్రామానికి చెందిన 50 మంది భక్తులు పాదయాత్రగా శ్రీశైలం, మంత్రాలయానికి బయలుదేరి పవిత్ర జలాలతో తిరిగి శనివారం గ్రామానికి చేరుకున్నారు. అనంతరం శ్రీశైలం, మంత్రాలయం నుంచి తెచ్చిన పవిత్ర జలాలతో గ్రామంలోని ఆలయాల్లో విగ్రహాల కు జలాభిషేకం చేశారు. అంతేగాక గ్రామంలో ఐదు రోజుల పాటు నల్లచక్రవర్తి పురాణ కథను వినిపించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు చేపట్టారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ములుగుందంలో జలాభిషేకం

ఆస్పరి: మండలంలోని ములుగుందం గ్రామంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం పుణ్యక్షేత్రాల నుంచి తెచ్చిన నదీజలాలతో శనివారం ప్రధాన ఆలయాల్లో జలాభిషేకం నిర్వహించారు. వందలాది మంది వారం రోజుల క్రితం తిరుపతి, శ్రీశైలంకు, శుక్రవారం మంత్రాలయానికి పాదయాత్రగా బయలుదేరి అక్కడి పవిత్ర జలాలను గ్రామానికి తెచ్చి ఆంజనేయస్వామి, శ్రీశైలం తాత ఆలయాలతో పాటు మిగతా ఆలయాల్లో అభిషేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామం వర్ధిల్లాలని వేడుకున్నారు. అలాగే మండలంలోని తంగరడోన, బినిగేర, ఆస్పరి గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో వర్షం కోసం శనివారం ఆంజనేయ స్వామికి గ్రామస్థులు పూజలు నిర్వహించారు. స్వామికి గంగిపూజ, పంచామృతాభిషేకం నిర్వహించారు. అలాగే హొళగుందలో వెలసిన అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణ మాసం 3వ శనివారం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.


ములుగుందంలో జలాలతో ఒకచోట చేరిన గ్రామస్థులు

'పరిష్కారం కాని పారిశుధ్య సమస్యలు'


పాఠశాల ప్రాంతంలో పేరుకపోయిన చెత్త

ఆదోని టౌన్: స్థానిక సాయిబాబా నగర్‌లోని అర్థగేరి బసవన్నగౌడ్ పాఠశాల ప్రాంతంలో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నసీరుద్దీన్‌పటేల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పారిశుధ్యం లోపించడంతో పందులకు నిలయంగా మారిందన్నారు. పాఠశాల సమీపంలోనే చెత్తచెదారం పేరుకపోవడంతో విద్యార్థులు అనారోగ్యాలబారిన పడే అవకాశం ఉందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే పారిశుధ్య పనులను చేపట్టాలని కోరారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి: ఎస్టీయూ

ఆదోని(అగ్రికల్చర్): ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని ఎస్టీయూ మండల అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. శనివారం ఎస్టీయూ ప్రాంతీయ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటల్‌టింకరింగ్ ల్యాబరేటరీస్ కేంద్రం నిధులు కొన్ని పాఠశాలలకే పరిమితం చేయడం సరికాదన్నారు. వెనుకబడిన గ్రామీణ విద్యార్థులకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని, ప్రభుత్వం పునరాలోచించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, నాగప్రసాద్ పాల్గొన్నారు.

‘ఓటమి భయంతోనే జగన్ విమర్శలు’


సమావేశంలో మాట్లాడుతున్న కుమార్‌గౌడ్

ఆలూరు రూరల్: నంద్యాల ఉప ఎన్నికల్లో వైసీపీ ఓటమి భయంతోనే ప్రతిపక్ష నాయకుడు జగన్ సీఎం చంద్రబాబు నాయుడుపై విమర్శలు చేస్తున్నారని రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తుంటే ఓర్వలేక జగన్ అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. నంద్యాలలో వైసీపీ ఓటమి ఖాయం కావడంతో మతిభ్రమించి జగన్ మాట్లాడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగన్‌పై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి విజయం తథ్యమని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నారాయణ, నర్సప్ప, గూళ్యం రామాంజనేయులు, హులేబీడు కేశన్న, హత్తిబెళగల్ మూర్తి, ఈరప్ప పాల్గొన్నారు.

మద్యం సీసాలు స్వాధీనం

ఆలూరు: మండలంలోని తుంబళబీడు గ్రామానికి చెందిన కొలిమి ఈరన్న, బోయ గోవిందు ద్విచక్ర వాహనంపై మద్యం సీసాలు తరలిస్తుండగా శనివారం ఆలూరు సమీపంలోని బెలుగొండ ఆంజనేయస్వామి దేవాలయం వద్ద గుర్తించి పట్టుకున్నట్లు ఆలూరు ఎక్సైజ్ సీఐ మాధవస్వామి తెలిపారు. వారి వద్ద నుంచి 28 మద్యం సీసాలు, ఒక ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకొని సీజ్ చేశామన్నారు. కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. దాడుల్లో ఎస్ఐ రామాంజనేయులు, మాలవ్య, బషీర్, రామసుబ్బయ్య పాల్గొన్నారు.

కిక్కిరిసిన క్షత్రగుడి ఆలయం

శ్రావణ మాసం 3వ శనివారం భారీగా తరలివచ్చిన భక్తులు


క్షత్రగుడిలో రథాన్ని లాగుతున్న భక్తులు

హాలహర్వి: ఆంధ్ర, కర్ణాటక సరిహద్దున ఉన్న క్షత్రగుడి ఆంజనేయ స్వామి ఆలయం శ్రావణమాసం 3వ శనివారం కావడంతో భక్తులతో కిక్కిరిసింది. ఆంజనేయ స్వామి నామస్మరణంతో మారుమోగింది. ఉదయమే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూలమాలలు, వెండి ఆభరణాలతో అలంకరించారు. మధ్యాహ్నం 2 గంటలకు హాలహర్వి నుంచి భక్తులు పాదయాత్రతో బాపురం గ్రామానికి చేరుకొని ఆ గ్రామ సమీపంలో గుహలో వెలసిన బసవేశ్వర, ఆంజనేయస్వామికి పూజలు నిర్వహించి అక్కడి నుంచి క్షత్రగుడి దేవాలయం వరకు బిందుసేవ నిర్వహించారు. ఈ బిందుసేవ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. సాయంత్రం 6 గంటలకు ఆంజనేయస్వామి రథోత్సవం నిర్వహించారు. ముందుగా సర్పంచ్ మాగం రంగమ్మ, సంజప్పచౌదరి, ఆలయ కమిటీ సభ్యులు మోహన్, కాంతయ్య, వెంకటేశ్వరరెడ్డి రథ చక్రాలకు పూజలు నిర్వహించి రథాన్నిలాగి ప్రారంభించారు. భక్తులకు అన్నదానం, తాగునీటి సౌకర్యం ఏర్పాట్లు చేసినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

తనువు బిందె సేవ ఊరేగింపు

ఆలూరు రూరల్: మండల పరిధిలోని అరికెర గ్రామంలో శ్రావణ మాసం 3వ శనివారం కావడంతో ఆంజనేయస్వామి ఆలయంలో గంగిపూజ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతి వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆంజనేయస్వామి దేవాలయం నుంచి తనువు బిందె సేవ కార్యక్రమంలో భాగంగా ఊరేగింపుగా అరికెర గురుకుల హాస్టల్ వద్దకు వచ్చి పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. వర్షాలు కురవాలని, పంటలు బాగా పండాలని తనువు బిందె సేవ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామస్థులు తెలిపారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు


కృష్ణుడు, రాధ వేషధారణలో చిన్నారులు

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని కిడ్డీస్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు చిన్నికృష్ణుడు వేషధారణ, రాధ వేషధారణలో అలరించారు. వెన్న దొంగతనం, ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. తల్లిదండ్రులు తమ పిల్లలను వివిధ వేషధారణలో అలంకరించుకొని వచ్చారు. కృష్ణాష్టమి విశిష్టతను చిన్నారులకు నాటిక ద్వారా చూయించారు.

చిన్నతనం నుంచే దేశ సంస్కృతి, సంప్రదాయాలు, పండుగల విశిష్టత తెలియజెప్పేందుకే తమ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్నామని పాఠశాల డైరెక్టర్లు చెన్నపురెడ్డి, కేశవనారాయణరెడ్డి తెలిపారు.

ఘనంగా ముద్ద ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం


పూజలు చేస్తున్న టీడీపీ నాయకుడు ఉమాపతినాయుడు

ఆదోని(అగ్రికల్చర్): పట్టణంలోని బావాజీ పేటలో వెలసిన ముద్ద ఆంజనేయస్వామి ఆలయ 6వ వార్సికోత్సవాన్ని శనివారం 2వ వార్డు ప్రజలు, భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఆంజనేయస్వామికి ఆకుపూజ, బిల్వార్చన, మహా మంగళహారతి, పంచామృ తాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేపట్టారు. టీడీపీ సీనియర్ నాయకుడు ఉమాపతినాయుడు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు మధ్యాహ్నం అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తిమ్మప్ప, బుద్దారెడ్డి, కృష్ణారెడ్డి, మాబ్బాషా, అంజి, వెంకటేష్, సుబ్బు పాల్గొన్నారు.

సినిమా గైడ్

ఆదోని

సత్యం	: ఫిదా
శివం	: దర్శకుడు
రాజ్	: ఇదేం దయ్యం
రాజశ్రీ	: వాసుకి
ద్వారకా	: నక్షత్రం
ద్వారకాశ్రీ	: గౌతమనంద
మినీ ద్వారకా	: డీజే దువ్వాడ జగన్నాథం
సాయిబాబా	: నేనే రాజు నేనే మంత్రి
ప్రభాకర్	: బాహుబలి-2

ఆదోని రైతు బజార్‌లో కూరగాయల ధరలు (కిలో)

టమోటా రూ.48, వంకాయలు రూ. 24, బెండకాయ రూ.24, పచ్చిమిరప రూ. 28, కాకరకాయ రూ.28, బీరకాయలు రూ.28, క్లాలిఫ్లవర్ రూ.34,క్యాబేజీ రూ.16, క్యారెట్ రూ.60, దొండకాయ రూ. 24, ఆలుగడ్డలు రూ.16, ఉల్లిగడ్డలు రూ. 24, చౌళేకాయలు రూ.22, దోసకాయ రూ.22, సోరకాయ రూ.10, బీట్ రూట్ రూ.30, బీన్స్ రూ.60, చిక్కుడు కాయలు రూ.32, ముల్లంగి రూ.30, నేత బీరకాయ రూ.14, దొండ మిరపకాయ రూ.56, అనపకాయ రూ.60, అల్లం రూ.28, గన్సిగడ్డ రూ.24లు పలికాయి.

‘రంగనాథన్ సేవలు మరువలేనివి’


గ్రంథాలయ పితామహుడు రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న లైబ్రేరియన్ బాషా

ఆలూరు: ఎన్నో పుస్తకాలు రచించి గ్రంథాలయాల్లో అందుబాటులో ఉంచి విజ్ఞానాన్ని అందించిన గ్రంథాలయ పితామహుడు డా.ఎన్ఆర్ రంగనాథన్ సేవలు మరువలేనివని ఆలూరు గ్రంథాలయ అధికారి బాషా అన్నారు. శనివారం గ్రంథాలయ పితామహుడు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేశారు. సాహిత్యం చరిత్ర, విజ్ఞాన, వినోద, మనోవికాసాలకు సంబంధించిన పుస్తకాలను రచించి గ్రంథాలయాల్లోనే కొత్తకొత్త పుస్తకాలను ఆవిష్కరించిన డా.రంగనాథన్‌ను అందరూ గుర్తించుకోవాలన్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌తో దొంగతనాలను అరికడదాం: డీఎస్పీ


మాట్లాడుతున్న డీఎస్పీ శ్రీనివాసరావు

ఆదోని: ఇంటికి తాళం వేసి వెళితే దొంగలు పడతారనే భయం అక్కర్లేదని డీఎస్పీ శ్రీనివాసరావు పేర్కొన్నారు. శనివారం త్రీటౌన్ పోలీస్ స్టేషన్‌లో సీఐ చంద్రశేఖర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో డీఎస్పీ మాట్లాడారు. ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టమ్) అనే యాప్‌ను మీ ఇంటి దగ్గర నుంచే డౌన్‌లోడ్ చేసుకొని యాప్‌లో రిక్వెస్ట్ పోలీస్ వాచ్ అనే దానిని సెలెక్ట్ చేసుకొని యూజర్ ఐడీ నెంబర్ ఎంటర్ చేసి ప్రయాణం తేదీతో పాటు తిరిగి ఇంటికి వచ్చే తేదీని కూడా నమోదు చేయాలని సూచించారు. ఆ యాప్ ద్వారా పూర్తి సమాచారం పోలీసులకు అందుతుందన్నారు. దీంతో ఆ ఇంటిపై రాత్రి పూట ప్రత్యేక నిఘా ఉంచుతారన్నారు. దొంగతనాలు జరిగినా కంట్రోల్ రూమ్ సిబ్బందికి వెంటనే సమాచారం అందుతుందన్నారు. కార్యక్రమంలో సీఐలు, పోలీసులు పాల్గొన్నారు.

'31లోపు అక్రమ కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలి'


రంగస్వామి, పట్టణ ప్రణాళిక అధికారి

ఆదోని టౌన్: అక్రమ కట్టడాల క్రమబద్ధీకరణకు ఈ నెల 31వ తేదీ వరకు గడువు ఉందని మున్సిపల్ పట్టణ ప్రణాళిక అధికారి రంగస్వామి తెలిపారు. గతంలో దరఖాస్తు చేసుకున్న వారిలో 12 దరఖాస్తులు మాత్రమే పరిష్కరించాల్సి ఉందని అన్నారు. దరఖాస్తుదారులు గడువు లోగా స్పందించి తమ కట్టడాలను క్రమ బద్ధీకరించుకోవాలని కోరారు. క్రమబద్ధీకరించుకోలేని వారిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నూతన భవనాలు వెంటనే నిర్మిస్తాం

హైకోర్టు జస్టిస్ ఎస్వీ భట్


ప్రస్తుతం ఉన్న కోర్టు స్థలాన్ని పరిశీలిస్తున్న హైకోర్టు జడ్జి ఎస్వీ భట్

ఆదోని లీగల్: కోర్టు భవనాలను నిర్మించేందుకు స్థలం కేటాయింపు నిర్ణయం తీసుకున్న వెంటనే భవనాల నిర్మాణం చేపడతామని హైకోర్టు జస్టిస్ ఎస్వీ భట్ తెలిపారు. కోర్టు స్థలం కేటాయింపు విషయంలో అధికారులు జాప్యం చేయడంతో న్యాయవాదులు గత నెలలో నిరాహార దీక్షలు చేపట్టిన విషయం తెలిసిందే. శనివారం హైకోర్టు జడ్జి ఎస్వీ భట్ కోర్టు స్థల పరిశీలన కోసం ఆదోనికి వచ్చి ఆరేకల్లు వద్ద ఉన్న స్థలం, ఆర్ఆర్ లేబర్ కాలనీ వద్ద ఉన్న స్థలాన్ని, ప్రస్తుతం కోర్టు భవనాలు ఉన్న స్థలాన్ని కూడా పరిశీలించారు. అనంతరం స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు విన్నవించిన విన్నపాలను మన్నించి ఆయన బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశాని కి హాజరై మాట్లాడారు. వీలైనంత త్వరలో స్థలం కేటాయిస్తే నూతన భవన నిర్మాణాలు వెంటనే చేపడతామని అన్నారు. కక్షిదార్లకు, న్యాయమూర్తులకు, న్యాయవాదులకు అనుకూలం ఉన్న చోటనే భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి అనుపమ చక్రవర్తి, కర్నూలు సబ్ కోర్టు జడ్జి శివకుమార్, స్థానిక రెండో అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జి తిరుమలరావు, జూనియర్ సివిల్ జడ్జి మధుస్వామి, జుడీషియల్ మెజిస్ట్రేట్ కేపీ సాయిరామ్ ఆయన వెంట ఉండి స్థలాన్ని పరిశీలించారు. బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యవర్గ సభ్యులు జీసీ రంగన్న, శివకుమారస్వామి, విజయభాస్కర్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు రఘునాథ్‌సింగ్, అనితాసింగ్, విశ్వనాథ్‌రెడ్డి, గిరిధర్, కాశిమ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఈ సారైనా భవన నిర్మాణం ప్రారంభమయ్యేనా?

గత నాలుగైదేళ్లుగా హైకోర్టు న్యాయమూర్తులు వచ్చి స్థలాన్ని పరిశీలించి వెళ్తున్నారు. కాని నిర్ణయం తీసుకొని భవన నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకోవడంలో విఫలం అవుతున్నారని జూనియర్ న్యాయవాదులు వాపోయారు. కోర్టు బెంచ్‌లో ఉన్న కుర్చీలలో సీనియర్లకే సరిపోతున్నాయని, జూనియర్లు ఉదయం నుంచి సాయంత్రం వరకు నిలబడే తమ విధులు నిర్వర్తించాల్సి వస్తుందన్నారు. ఈసారైనా స్థలం విషయంలో నిర్ణయం తీసుకొని ప్రస్తుతం ఉన్న కోర్టు స్థలంలోనే నూతన భవనాలు నిర్మించాలని జూనియర్ న్యాయవాదులు కోరారు.

ఘనంగా బాలాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ


ఆస్పరిలో ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠిస్తున్న దృశ్యం

ఆలూరు రూరల్: స్థానిక ఇందిరానగర్ కాలనీలో శనివారం బాలాంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించారు. ఆలయంలో గణపతి, నాగదేవతల విగ్రహాలను ప్రతిష్ఠించారు. ముందుగా హోమం, ఆకుపూజ, పంచామృతాభిషేకం, మహా మంగళ హారతిని అర్చకుడు గవిసిద్దయ్యస్వా మి నిర్వహించారు. రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యుడు కుమార్‌గౌడ్ పాల్గొని పూజలు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ రుక్మిణి, నర్సప్ప, జడ్పీటీసీ సభ్యుడు రాంభీంనాయుడు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ రామనాథ్‌యాదవ్, తహసీల్దార్ సూర్యనారాయణప్రసాద్, టీడీపీ సీనియర్ నాయకులు కురువజయరామ్, నారాయణ, హనుమప్ప, కొమ్ము రామాంజనేయులు, డా.నెట్టెప్ప, వెంకన్న, రంగయ్య, అరికెర ఆంజనేయులు, హుళేబీడు సర్పంచ్ షేక్షావలి, ఈరన్న, కల్లు లక్ష్మన్న, కురువల్లి ఈరప్ప పాల్గొన్నారు.

ఆస్పరిలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ

మండలంలోని చిరుమాన్‌దొడ్డి గ్రామంలో బాలాంజనేయ, ఈశ్వర స్వాముల ధ్వజస్తంభ ప్రతిష్ఠ శనివారం వైభవంగా నిర్వహించారు. కప్పగల్, అల్లిపుర, రేణుకాశ్రమ ముక్తిముని వీరగంగాధర శివాచార్య మహాస్వామిచే ప్రతిష్ఠించారు. తెల్లవారుజామున రుద్రాభిషేకం, బిల్వార్చన ఆకులపూజ అనంతరం ధ్వజస్తంభాలు, నవగ్రహాలు, నాగదేవత విగ్రహాలు ప్రతిష్ఠించారు. భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సోమేశ్వరమ్మ, వైస్ ఎంపీపీ రామకృష్ణ, ఆలూరు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ భీమేష్, గ్రామ నాయకులు సోమలింగ, మహానంది, రమేష్, సుదర్శన్‌యాదవ్ పాల్గొన్నారు.

వర్షం కోసం జలాభిషేకాలు



పవిత్ర జలాలతో గ్రామానికి చేరుకున్న ప్రజలు, హొళగుందలో పూజలు చేస్తున్న అర్చకుడు

ఆదోని: వర్షం కోసం మండలంలోని పెద్దపెండేకల్లు గ్రామానికి చెందిన 50 మంది భక్తులు పాదయాత్రగా శ్రీశైలం, మంత్రాలయానికి బయలుదేరి పవిత్ర జలాలతో తిరిగి శనివారం గ్రామానికి చేరుకున్నారు. అనంతరం శ్రీశైలం, మంత్రాలయం నుంచి తెచ్చిన పవిత్ర జలాలతో గ్రామంలోని ఆలయాల్లో విగ్రహాల కు జలాభిషేకం చేశారు. అంతేగాక గ్రామంలో ఐదు రోజుల పాటు నల్లచక్రవర్తి పురాణ కథను వినిపించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు చేపట్టారు. దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

ములుగుందంలో జలాభిషేకం

ఆస్పరి: మండలంలోని ములుగుందం గ్రామంలో శ్రీశైలం, తిరుపతి, మంత్రాలయం పుణ్యక్షేత్రాల నుంచి తెచ్చిన నదీజలాలతో శనివారం ప్రధాన ఆలయాల్లో జలాభిషేకం నిర్వహించారు. వందలాది మంది వారం రోజుల క్రితం తిరుపతి, శ్రీశైలంకు, శుక్రవారం మంత్రాలయానికి పాదయాత్రగా బయలుదేరి అక్కడి పవిత్ర జలాలను గ్రామానికి తెచ్చి ఆంజనేయస్వామి, శ్రీశైలం తాత ఆలయాలతో పాటు మిగతా ఆలయాల్లో అభిషేక పూజలు నిర్వహించారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలతో గ్రామం వర్ధిల్లాలని వేడుకున్నారు. అలాగే మండలంలోని తంగరడోన, బినిగేర, ఆస్పరి గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, భజనలు నిర్వహించారు.

హొళగుంద(ఆలూరు రూరల్)లో..

మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలో వర్షం కోసం శనివారం ఆంజనేయస్వామికి గ్రామస్థులు పూజలు నిర్వహించారు. స్వామికి గంగిపూజ, పంచామృతాభిషేకం నిర్వహించారు. అలాగే హొళగుందలో వెలసిన అగ్రహారం ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రావణ మాసం 3వ శనివారం కావడంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.


ములుగుందంలో జలాలతో ఒకచోట చేరిన గ్రామస్థులు

'సమస్యలపై ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటం'


ఆదోనిలో ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న లక్ష్మీరెడ్డి

ఆదోని(అగ్రికల్చర్): విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఏఐఎస్ఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని సీపీఐ పట్టణ కార్యదర్శి అయ్యప్పగౌడ్, జిల్లా సభ్యుడు వీరేష్ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాన్ని జిల్లా కార్యదర్శి షాబీర్‌బాషా ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఏఐఎస్ఎఫ్ జెండాను ఏఐకేఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మీరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. విద్యా రంగ సమస్యల పట్ల అలుపెరగని పోరాటం చేస్తూ ప్రభుత్వంతో హక్కులను సాధించుకుంటున్నామని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, సీపీఐ నాయకులు సుదర్శన్, లింగప్ప, రాజు, శివరామ్, శీను పాల్గొన్నారు.

ఆస్పరిలో..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకుడు సంజయ్ అన్నారు. శనివారం ఆస్పరి జడ్పీ పాఠశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, హాస్టళ్ల విద్యార్థుల కోసం స్కాలర్‌షిప్స్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్ విద్యా సంస్థల్లో అధిక ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకుడు విరుపాక్షి, జిల్లా నాయకులు రాజు, కృష్ణమూర్తి, హనుమన్న, మండల నాయకులు మునిస్వామి, మహానంది, రవితేజ పాల్గొన్నారు.

ఆలూరులో..

అఖిల భారత విద్యార్థి సమాఖ్య విద్యా రంగ సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తుందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు మునిస్వామి అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ సందర్భంగా స్థానిక జూనియర్ కళాశాల వద్ద జెండాను ఎగురవేశారు. ఏఐఎస్ఎఫ్ ఇప్పటికీ విద్యార్థుల సమస్యలు, ప్రభుత్వం అవలంబిస్తున్న వ్యతిరేక విధానాలపై పోరాటం చేసి విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో తాలూకా అధ్యక్షుడు బాబు, నాయకులు ధను, సుంకన్న, జయరావు, ఏఐవైఎఫ్ నాయకులు హర్షవర్ధన్, మనోజ్ పాల్గొన్నారు.


ఆలూరులో జెండా విష్కరిస్తున్న మునిస్వామి

'పరిష్కారం కాని పారిశుధ్య సమస్యలు'


పాఠశాల ప్రాంతంలో పేరుకపోయిన చెత్త

ఆదోని టౌన్: స్థానిక సాయిబాబా నగర్‌లోని అర్థగేరి బసవన్నగౌడ్ పాఠశాల ప్రాంతంలో పారిశుధ్య పనులు చేపట్టకపోవడంతో పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయని కాంగ్రెస్ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నసీరుద్దీన్‌పటేల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో పారిశుధ్యం లోపించడంతో పందులకు నిలయంగా మారిందన్నారు. పాఠశాల సమీపంలోనే చెత్తచెదారం పేరుకపోవడంతో విద్యార్థులు అనారోగ్యాలబారిన పడే అవకాశం ఉందని అన్నారు. మున్సిపల్ కమిషనర్ స్పందించి వెంటనే పారిశుధ్య పనులను చేపట్టాలని కోరారు.

శ్రీశైలంలో నేటి పూజలు

స్వామివారి ఆలయం: ఆదివారం ఉదయం 3గంటలకు మంగళవాయిద్యాలు, 3.15 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు గోపూజ, కాలపూజ, 4 గంటలకు మహామంగళహారతి, 4.30 గంటల నుంచి స్వామివారి దర్శనాలు ఉంటాయి.

అమ్మవారి ఆలయం: ఉదయం 4.40 గంటలకు మహామంగళహారతి, 5గంటల నుంచి అమ్మవారి దర్శనాలు జరుగుతాయి. రాత్రి 7 గంటలకు ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామివారి పల్లకీసేవ జరగుతుంది.

- శ్రీశైలం

చెంచుల జీవనం దుర్భరం




మేకలబండ చెంచు కాలనీలో పగుళ్లు ఇచ్చిన గృహాలు, శిథిలావస్థలో చెంచుల ఇళ్లు

- శిథిలావస్థలో గృహాలు
- ఇబ్బంది పడుతున్న చెంచులు
- పట్టించుకోని ఐటీడీఏ అధికారులు

శ్రీశైలంప్రాజెక్టు: చెంచుల జీవనం దుర్భరంగా మారింది. చెంచుల గృహాలు శిథిలావస్థ చేరుకోవడంతో వారు ఎండకు, వానకు ఇబ్బంది పడుతున్నారు. అయితే పట్టించుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మేకలబండ చెంచు కాలనీ

పూర్వం శ్రీశైలానికి రోడ్డు సౌకర్యం లేని రోజుల్లో భక్తులు కాలినడకనే శ్రీశైలం చేరుకునేవారు. వెంకటాపురం, భైర్లూటి, పెచ్చెర్వు మీదుగా కాలినడక వచ్చే భక్తులను జోలె కట్టుకుని చెంచులు మోసేవారు. అలా నల్లమల అడవిలో ఫలాలు సేకరించుకుంటూ శ్రీశైలం పరిసరాల చుట్టూ అనేక మంది చెంచులు ఉండేవారు. 1983లో ఎన్టీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక వీరందరికీ శ్రీశైలంలో గృహాలు నిర్మించారు. అప్పటి నుంచి చెం చులు నివసించే ప్రాంతం మేకలబండగా మారింది. అప్పట్లో చెంచులందరికీ పక్కాగృహాలు, రోడ్లు, విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు. శ్రీశైలంలోని మేకలబండ చెంచు కాలనీలో సు మారు 175 చెంచు కుటుంబాలు నివసిస్తున్నారు. అయితే ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్న ఈ గృహాలకు మరమ్మతులు చేపట్టేవారు కరువయ్యారు. దీంతో ఈ గృహాలు నివాసయోగ్యం కాకుండా పోతున్నాయి. చిన్నపాటి వర్షానికి కూడా గృహాలు వర్షపు నీటితో నిండుతున్నాయి. ఇంటికి పగుళ్లు ఏర్పడంతో ఎప్పుడు కూలిపోతాయోనని వారు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. అధికారులు స్పందించి చెంచులకు పక్కాగృహాలు నిర్మించాల్సిన అవసరం ఉంది.

ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నాం



శిథిల గృహాల్లో ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని జీవనం సాగిస్తున్నాం. ఇంతవరకూ ఏ అధికారి మా గూడెన్ని సందర్శించలేదు. మా జీవనంపై అధికారులు చిన్నచూపు చూస్తున్నారు. ప్రభుత్వం మమ్మల్ని ఆదుకోవాలి.

- ఎన్.మల్లయ్య, మేకలబండ నివాసి

పక్కా గృహాలు నిర్మించాలి



కాలనీలో ఏన్నో ఏళ్ల క్రితం నిర్మించిన గృహాలు కావడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. కుటుంబాలు పెరిగిన ఈ గృహాల్లోనే రెండు మూడు కుటుంబాలు జీవనం సాగిస్తున్నాం. ప్రభుత్వం స్పందించి మాకు పక్కా గృహాలు నిర్మించి ఇవ్వాలి.

- భూమాని నారాయణ, మేకలబండ నివాసి

చెంచుల గృహనిర్మాణాలపై ప్రభుత్వానికి లేఖ



అటవీ ప్రాంతంలో గూడేలు ఉండడంతో కంకర, సిమెంట్, ఇసుక, ఇనుము తదితర వస్తువులు ఇతర ప్రాంతాల నుంచి రవాణా చేసుకోవాలని కాబట్టి మై దాన ప్రాంతాలో మాదిరిగా ప్రభుత్వం అందించే రుణ సహాయం చెంచుల గృహనిర్మాణానికి సరిపోవడం లేదు. దీంతో గత 15సంవత్సరాలుగా ఐటీడీఏ పరిధిలో గృహనిర్మాణం చేపట్టలేదు. ఇందుకోసం ఆయా జిల్లా ల వారీగా గృహ నిర్మాణం అవసరమైన చెంచుల వివరాలను సేకరించి ఆయా జిల్లాల కలెక్టర్లతో నివేదికను ప్రభుత్వానికి పంపి ప్రత్యేక కేసుగా పరిగణించి తదనుగుణంగా ప్రభుత్వ అనుమతితో గృహనిర్మాణాలు చేపడతాం.

- జేవీ.మురళి, శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి

వర్షాభావంతో సిద్ధాపురానికి గడ్డురోజులు

- ప్రశ్నార్థకంగా ఆయకట్టు పంటపొలాలు



నీరు లేక వెలవెలబోతున్న సిద్ధాపురం చెరువు

ఆత్మకూరురూరల్: మండలంలోని పలు గ్రామాలకు సాగునీటిని అందించే సిద్ధాపురం చెరువు వర్షాభావంతో గడ్డురోజులు దాపురించాయి. ఖరీఫ్ సీజన్ ఆరంభమై రెండు నెలలు గడుస్తున్నా.. ఇప్పటి వరకు చెరువులో జలాలు నిల్వలు పెరగడం లేదు. సిద్ధాపురం పూర్తిస్థాయి నీటిసామర్థ్యం 0.6టీఎంసీలు ఉండగా ప్రస్తుతం కేవలం 4 అడుగుల మేర మాత్రమే నీటినిల్వలు ఉన్నాయి. గత కొన్నిరోజులుగా వర్షాలు కురవక పోవడంతో చెరువులో నీటినిల్వలు ఏ మాత్రం పెరగక పోవడంతో ఆయకట్టు రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. నల్లమల అటవీ ప్రాంతాల్లో కురిసే వర్షపునీరు సిద్ధాపురం చెరువులోకి వచ్చే అవకాశం ఉన్నప్పటికీ అక్కడ కూడా వాన కురియలేదు. దీంతో ఆయకట్టు రైతులు వరి సాగుకు బదులు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, కంది తదితర పంటలను సాగుచేసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. మరికొందరు పంటలను సాగుచేయకుండా అలాగే వదిలివేశారు. ఆగస్టు, సెప్టెంబరు మాసాల్లోనైనా వర్షాలు కురిసి చెరువులో నీరు చేరితే రబీలోనైనా.. వరి సాగు చేసుకోవచ్చునన్న ఆశతో ఎదురుచూస్తున్నారు.

778.20 అడుగులకు చేరిన డ్యాం నీటిమట్టం




శ్రీశైలంప్రాజెక్టు: శ్రీశైలం డ్యాం నీటిమట్టం శనివారం సాయంత్రం 6గంటల సమయానికి 778.20అడుగులుగా జలాశయ నీటి నిల్వలు 19.7134 టీఎంసీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతలు గరిష్ఠంగా 33 డిగ్రీలు, కనిష్ఠంగా 24డిగ్రీలుగా నమోదయ్యాయి. పగటి ఉష్ణోగ్రతల ప్రభావంతో జలాశయంలో 50 క్యూసెక్కుల నీరు అవిరైపోయింది. గడిచిన 24గంటల వ్యవధిలో పట్టణంలో 0.40 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ఉపరాష్ట్రపతిగా వెంకయ్యనాయుడి ఎన్నిక పట్ల హర్షం

శ్రీశైలం: బీజేపీ నేత, కేంద్ర మంత్రి వెంకయ్యనాయుడును ఉపరాష్ట్రపతిగా ఎన్నిక కావడం పట్ల శ్రీశైలం మండల కాకతీయ కమ్మ సంఘం నాయకుడు వై.సురేష్ హర్షం వ్యక్తం చేశారు. వెంకయ్య ఉపరాష్ట్రపతిగా ప్రమాణం చేయడం దేశంలో తెలుగువాడికి దక్కిన అరుదైన గౌరవమని అభిప్రాయపడ్డారు. భారతప్రధాని నరేంద్రమోది ఉపరాష్ట్రపతి ప దవికి యోగ్యుడన్న విషయాన్ని గుర్తించి వెంకయ్యను ఎంపిక చేయడం విశేషమన్నారు.

బైక్ దొంగను పట్టించిన సెక్యూరిటీ సిబ్బంది

శ్రీశైలంప్రాజెక్ట్: సున్నిపెంట పట్టణంలోని ఓ సెంటర్ వద్ద పార్క్ చేసిన ద్విచక్ర వాహనాన్ని చోరీ చేసిన దొంగను శ్రీశైలం దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది అదుపులోకి తీసుకుని శ్రీశైలం పోలీసులకు అప్పగించారు. శనివారం మధ్యాహ్నం శ్రీశైలంలోని శంకర్‌విలాస్ హోటల్‌లో మాస్టారుగా పనిచేస్తున్న శివ అలియాస్ వీరస్వామి బైక్‌ను దొంగతనం చేసి సున్నిపెంట నుంచి శ్రీశైలానికి అతివేగంగా వెళ్తూ.. టోల్‌గేట్ వద్ద పడ్డాడు. అనుమానం వచ్చిన దేవస్థానం సెక్యూరిటీ అతడ్ని అదుపులోకి తీసుకొని ఈ విషయాన్ని శ్రీశైలం ఎస్ఐ వరప్రసాద్‌కు తెలియపర్చి పోలీసుస్టేషన్‌లో అప్పగించారు. దేవస్థానం సెక్యూరిటీ సిబ్బంది ఫిర్యాదు మేరకు శివను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.



బైకును దొంగతనం చేసిన శివ

అధ్వానంగా ఆత్మకూరు - నంద్యాల రహదారి



గుంతలమయంగా ఆత్మకూరు - వెలుగోడు రహదారి

వెలుగోడు: వెలుగోడు మీదుగా వెళ్లే ఆత్మకూరు - నంద్యాల ప్రధాన రహదారి మార్గమధ్యలో గుంతలు పడి అధ్వానంగా తయారైంది. దీంతో వాహనచోదకులు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. శ్రీశైలం మల్లన్న దర్శనాన్ని ముగించుకున్న అనేక మంది భక్తులు వాహనాల్లో వెలుగోడు మీదుగా మహానందికి తరలి వెళ్తుంటారు. అయితే ఆత్మకూరు-వెలుగోడు నల్లమల అటవీ మార్గంలో సుమారు 2కిమీలు, అలాగే వెలుగోడు పట్టణ శివార్లలో ఒక కిమీ పైగా సింగిల్ రహదారి ఉండటంతో వాహనచోదకులకు సమస్యగా మారింది. పైగా రహదారికి ఇరువైపుల గుంతలు ఏర్పడటం, సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో తరుచూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు రోడ్డుకు ఇరువైపుల వున్న గుంతలను పూడ్చివేయాలని కోరుతున్నారు.



రోడ్డు పక్కన గుంతల్లో నిలిచిన వర్షంనీరు

ముష్టేపల్లిలో 'మనగుడి'

ఆత్మకూరురూరల్: మండలంలోని ముష్టేపల్లి గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మనగుడి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు విశ్వరూపాచారీ, ప్రసాద్, పెద్దన్న, లక్ష్మీరెడ్డి, శివనాయక్, రామ్‌నాయక్‌లతో పాటు మరికొందరు గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం, రామాలయాల్లో హరినామకీర్తనలు, నగర సంకీర్తనలు, అఖండభజనలు నిర్వహించారు. మనగుడి కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో ఆధ్యాత్మిక ప్రేరణ పొందించేలా కార్యక్రమాలను చేపడుతున్నట్లు వెల్లడించారు.

పుట్టెడు సమస్యల్లో పురాతన ఆలయాలు

- మాన్యాలున్నా అభివృద్ధి నోచుకోని వైనం
- పట్టించుకోని దేవదాయశాఖ అధికారులు

పాములపాడు: మండలంలోని పురాతన ఆలయాలు.. పుట్టెడు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. మాన్యాలున్నా ఆలయాలు అభివృద్ధికి నోచుకోవడం లేదు. పాములపాడు మండలంలోని పురాతన ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. దేవదాయశాఖ అధికారుల పర్యవేక్షణ కొరవడంతో పలు ఆలయాల్లో పైకప్పు బీటలువారి కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. కేవలం మాన్యాలకు కౌలు వేలం పాటలు జరిగే సమయంలో మాత్రమే దేవదాయశాఖ అధికారులు కనిపించి మిగతా సమయాల్లో చుట్టపు చూపుల్లా వచ్చి వెళ్తున్నారే తప్ప ఆలయాల అభివృద్ధిపై దృష్టిసారించిన దాఖలాలు కనిపించడంలేదు.




వేంపెంటలో పైకప్పు కూలిన ఇటీవల ఆంజనేయ స్వామి ఆలయం, అభివృద్ధికి నోచుకోని చెలిమిల్ల ఆంజనేయ స్వామి ఆలయం



పాములపాడులోని ప్రాచీన వీరభద్రాలయం

మాన్యం భూములున్నా..అభివృద్ధి శూన్యం

మండలంలోని పురాతన ఆలయాలకు మాన్యాలున్నా అభివృద్ధి మాత్రం కానరావడంలేదు. వేంపెంట గ్రామంలో ఈశ్వరస్వామి, ఎల్లమ్మదేవత, కేశవరామచంద్ర, ఆంజనేయస్వామి ఆలయాలకు సంబంధించి 110 ఎకరాల మాన్యం ఉంది. ప్రతి ఏటా వేలం ద్వారా రూ. 15లక్షల ఆదాయం సమకూరుతోంది. అలాగే పాములపాడులో రామాలయం, చౌడేశ్వరీదేవి, నాగలింగేశ్వరస్వామి ఆలయాలకుగాను 87.94 ఎకరాల భూములకు రూ. 2.53 లక్షలు, మద్దూరులో వీరభద్ర, చెన్నకేశవ, ఆంజనేయస్వామి, ఈశ్వరస్వామి ఆలయాలకు 148 ఎకరాలకుగాను రూ. 18.02లక్షలు, వాడాలలో చెన్నకేశవస్వామి ఆలయానికి 32 ఎకరాలకు రూ.8లక్షలు, చెలిమిల్లలో శ్రీరామ, ఈశ్వరస్వామి, నాంచారమ్మదేవాలయాలకు 36 ఎకరాలకు గాను రూ. 1.70లక్షల ఆదాయం సమకూరుతున్నట్లు దేవదాయశాఖ ఈవో వెంకటసుబ్బయ్య పేర్కొంటున్నారు. వేలం పాటల్లో వస్తున్న ఆదాయాన్ని ఆలయాల అభివృద్ధికి ఎందుకు వినియోగించడంలేదని భక్తులు, ఆయా గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. ఇస్కాల, జూటూరు గ్రామాల్లో కూడా ప్రాచీన ఆలయాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయి.

పూర్వవైభవంపై దృష్టిసారించని దేవదాయశాఖ

పురాతన ఆలయాలను పునఃనిర్మించేందుకు దేవదాయశాఖ దృష్టిసారించడంలేదు. వేంపెంట రామాలయం, పాములపాడు నాగలింగేశ్వరస్వామి ఆలయాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. వేంపెంట గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయంలో ఇటీవల కురిసిన వర్షాలకు పైకప్పు కుప్పకూలింది. అలాగే చెలిమిల్ల, వానాల, మద్దూరు, పాములపాడు గ్రామాల్లో ప్రాచీన ఆలయాలు పూర్వవైభవానికి నోచుకోవడం లేదు. దేవదాయశాఖ ఉన్నతాధికారులు స్పందించి ప్రాచీన ఆలయాలకు పూర్వవైభవంపై దృష్టిసారించాలని భక్తులు కోరుతున్నారు.

కంప్యూటర్ల చోరీ కేసులో ఇద్దరి అరెస్టు



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న సీఐ

పాములపాడు: వేంపెంట జడ్పీ ఉన్నత పాఠశాలలోని ఈనెల 5వ తేదీన అర్ధరాత్రి నాలుగు కంప్యూటర్లను చోరీ చేసిన సంఘటనలో ఇద్దరిని అరెస్టు చేసినట్లు ఆత్మకూరు సీఐ కృష్ణయ్య తెలిపారు. శనివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో చోరీకి పాల్పడిన నిందితులు శివనాయక్, బక్కన్నలను విలేఖరుల ఎదుట సీఐ కృష్ణయ్య, ఎస్‌ఐ సుధాకరరెడ్డి హాజరుపర్చి వివరాలు వెల్లడించారు. వేంపెంట హైస్కూల్‌లో నాలుగు కంప్యూటర్లు, యూపీఎస్ చోరీకి గురైన సంఘటనపై పాఠశాల హెచ్‌ఎం షాలీసాహెబ్ ఈ నెల 8న పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్‌ఐ సుధాకరరెడ్డి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి స్థానికులే చేసి ఉంటారని నిర్ధారణకు వచ్చారు. నిందితులను శనివారం వేంపెంట - భానకచర్ల గ్రామం మధ్యలో తెలుగు గంగ కాల్వ వద్ద అరెస్టు చేసినట్లు వెల్లడించారు. శివనాయక్ గతంలో కూడా నేరాలకు పాల్పడేవారని వివరించారు. మైదుకూర్, గిద్దలూరు ప్రాంతాల్లో సెల్‌ఫోన్ల చోరీకి పాల్పడేవారని చెప్పారు. నిందితుల నుంచి నాలుగు సెల్‌ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. కేసును త్వరగా ఛేదించినందుకు ఎస్‌ఐ సుధాకరరెడ్డిని, సిబ్బందిని సీఐ అభినందించారు.

మద్యం దుకాణాల తనిఖీ



రికార్డులను తనిఖీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ

పాములపాడు: పాములపాడులోని మద్యం దుకాణాలను ఆత్మకూరు ఎక్సైజ్ సీఐ జానకీరామ్ శనివారం తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నిక నేపథ్యంలో మద్యం విక్రయాలపై నిఘా ఉంచామని, ఒక వ్యక్తికి ఆరు బాటిళ్లు మాత్రమే విక్రయించాలని అన్నారు. ఆత్మకూరు డివిజన్ పరిధిలోని 12 మద్యం దుకాణాల స్టాక్ నిల్వలపై ప్రతిరోజు ఆరా తీస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయన వెంట ఎస్‌ఐ శిరీషాదేవీ ఉన్నారు.

'కమ్యూనిటీ భవన నిర్మాణానికి మరమ్మతులు చేపట్టాలి'



జడ్డువారిపల్లిలోని కమ్యూనిటీ భవనం

కొత్తపల్లి: మండలంలోని జడ్డువారిపల్లి గ్రామంలోని కమ్యూనిటీ భవనానికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. 1992లో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో పునరావాస పథకం కింద రూ. 1.50లక్షలతో భవనాన్ని నిర్మించారు. అయితే 2009 వరదల్లో గ్రామం నీటిముంపునకు గురైన సమయంలో కమ్యూనిటీ భవనం కూడా పూ ర్తిగా దెబ్బతినింది. దీంతో గ్రామంలో ఏదైనా పొదుపు గ్రూపు సభ్యుల సమావేశం నిర్వహించుకోవాలంటే ఇబ్బందికరంగా వుందని గ్రామస్థులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కమ్యూనిటీ భవన నిర్మాణానికి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

విద్యార్థుల సమస్యలపై పోరాటం: ఏఐఎస్ఎఫ్



జెండాను ఆవిష్కరిస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

ఆత్మకూరు: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పోరాడాలని ఏఐఎస్ఎఫ్ తాలుకా నాయకులు అనిల్‌కుమార్, స్వర్ణరాజు పిలుపునిచ్చారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని జూనియర్ కళాశాల ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బుజ్జి, శివాజీ, విజయకుమార్, సురేష్, ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణానికి భూమి పూజ

పాములపాడు: పాములపాడులో ఆలయాల నిర్మాణానికి గ్రామస్థులు శనివారం భూమి పూజ నిర్వహించారు. సీతారామాలయం, ఆంజనేయస్వామి, లక్ష్మీచెన్నకేశవ, వెంకటేశ్వరస్వామి ఆలయాలతో పాటు నవగ్రహ మంటపాలను నూతనంగా నిర్మించేందుకు గ్రామస్థులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బెస్‌మట్టం నుంచి ఆలయ శిఖరం వరకు రాతికట్టడంతో నిర్మాణం చేపడుతున్నామన్నారు.

పంటలకు ఊపిరి పోసిన వర్షం

ఆత్మకూరులో 24.2 మిమీల వర్షపాతం నమోదు



ఆత్మకూరు డివిజన్‌లో జీవం పోసుకున్న మొక్కజొన్న పైరు

ఆత్మకూరు: ఆత్మకూరులో శుక్రవారం రాత్రి కురిసిన వర్షం పంటలకు ఊపిరిపోసింది. ఆత్మకూరు డివిజన్ పరిధిలోని పాములపాడు, ఆత్మకూరు, కొత్తపల్లి, వెలుగోడు మండలాల్లో సగటున 24.2 మిమీల వర్షం కురిసింది. దీంతో 16999 హెక్టార్ల పంటపొలాలు జీవం పోసుకున్నాయి. మొక్కజొన్న 10139హెక్టార్లు, వరి 3187హెక్టార్లు, పత్తి 1695 హెక్టార్లు, కంది 988హెక్టార్లు, మినుము 282 హెక్టార్లతోపాటు మరిన్ని పంటలకు ప్రయోజనం చేకూరింది. ఇలాంటి వర్షాలు మరో రెండుమూడు మార్లు కురిస్తే.. పంటల దిగుబడి పెరగడమే కాకుండా చెరువులు, బావులు, వాకుల్లో నీటినిల్వలు పెరుగుతాయని వ్యవసాయాధికారులు పేర్కొన్నారు.

ఘనంగా గ్రంథాలయ దినోత్సవం


రంగనాథానికి నివాళులు అర్పిస్తున్న పాఠకులు

కోవెలకుంట్ల: పట్టణంలోని గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ దినోత్సవం నిర్వహించారు. గ్రంథాలయం వ్యవస్థాపకుడు పద్మశ్రీ డాక్టర్ రంగనాథం జయంతిని గ్రంథాలయ దినోత్సవంగా ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రంథాలయంలో ఆయనకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి నరసింహారెడ్డి, పాఠకులు పాల్గొన్నారు.

భవిత కేంద్రాలతో భరోసా

అవుకు: జన్మలోపాలతో పుట్టిన చిన్నారులకు భవిత కేంద్రాలు భరోసా ఇస్తున్నాయి. సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ఇవి పనిచేస్తున్నాయి. బుద్ధిమాంద్యం, వినికిడి లోపం, అంగవైకల్యంతో బాధపడుతున్న పిల్లలను సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దేందుకు ఈ కేంద్రాలను ఏర్పాటుచేశారు. వీటిల్లో పనిచేసే ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ టీచర్లు(ఐఈఆర్‌టీ) ప్రత్యేక అవసరాలు గల పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలకు కృషి చేస్తున్నారు.

భవిత కేంద్రాల్లో శిక్షణ ఇలా..

ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం పట్టణంలోని మెయిన్ ప్రాథమిక పాఠశాలలో భవిత కేంద్రాన్ని ఏర్పాటుచేశారు. ఇందులో 20 మంది పిల్లలకు వైద్యంతో పాటు ఆటపాటలతో కూడిన విద్యను బోధిస్తున్నారు. ఇందులో పనిచేసే ఐఈఆర్‌టీలు పిల్లల రోజువారి కార్యకలాపాలను వారే సొంతంగా చేసుకునేలా శిక్షణ ఇస్తున్నారు. చదవడం, రాయడం నేర్పిస్తున్నారు.

చిన్నారులకు ఫిజియోథెరపీ


ఫిజియోథెరపీ చేస్తున్న ఐఈఆర్‌టీ మాధవీలత

శారీరక వైకల్యంతో బాధపడుతున్న పిల్లలకు ఈ కేంద్రంలో ఫిజియోథెరపీ చేస్తారు. ప్రతి బుధవారం ఫిజియోథెరపిస్టు రవీంద్రనాయక్, మిగతా రోజుల్లో ఐఈఆర్‌టీలు రాజేశ్వర రెడ్డి, మాధవీలత చేస్తారు. పిల్లల తల్లిదండ్రులకు కూడా ఫిజియోథెరపీపై అవగాహన కల్పిస్తున్నారు. మూగ, వినికిడి లోపం, బుద్ధిమాంద్యం పిల్లలకు ప్రత్యేక తరహాలో శిక్షణ ఇస్తున్నారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఐఈఆర్‌టీలతో శిక్షణ

ఈ కేంద్రానికి రావడం వల్ల తమ పిల్లల ఆరోగ్యం స్థితి మెరుగుపడుతుందని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కృత్రిమ అవయవాల పంపిణీ

ఐఈఆర్‌టీలు మండలంలో సంవత్సరం నుంచి 18 సంవత్సరాల వయస్సు గల దివ్యాంగుల వివరాలను సేకరిస్తారు. వీరికి సదరన్ క్యాంపుల్లో సర్టిఫికెట్లు ఇప్పించి పింఛన్ సౌకర్యం కల్పిస్తున్నారు. అవసరమైన వారికి ట్రైసైకిళ్లు, వీల్‌ఛైర్లు, కృత్రిమ అవయవాలు, కళ్లజోడులు, బ్రెయిలీ కిట్, రోలేటర్లు, వినికిడియంత్రాలను ఉచితంగా ఇప్పిస్తున్నారు. కార్పొరేట్ ఆస్పత్రుల్లో 2 నుంచి 3 సంవత్సరాల చెవిటి పిల్లలకు రూ.6 లక్షలు విలువచేసే వైద్యం, గ్రహణం మొర్రి పిల్లలకు రూ.60వేలు విలువ చేసే వైద్యం చేయిస్తారు.


ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆట వస్తువులతో విద్యను బోధిస్తున్న ఐఈఆర్‌టీలు

పరిస్థితి మెరుగుపడింది



మా అబ్బాయి శ్రీకాంత్‌కు శారీరక లోపం ఉంది. భవిత కేంద్రంలో ఫిజియోథెరపీ చేయిస్తున్నాం. కేంద్రంలో చేయిస్తున్న వ్యాయామాలు ఇంటి వద్ద కూడా చేయిస్తుండడంతో ఆరోగ్యం మెరుగుపడింది. ఐఈఆర్‌టీలు రాయడం, చదవడం నేర్పుతున్నారు.

- చిన్న సుబ్బయ్య, విద్యార్థి తండ్రి

మార్పు కనిపిస్తుంది



మా అబ్బాయి మద్దిలేటి బుద్ధిమాంద్యంతో బాధపడుతున్నాడు. ఐఈఆర్‌టీ రోజువారీ కార్యక్రమాలు సొంతగా చేసుకునేలా శిక్షణ ఇస్తున్నారు. ఆటపాటలతో విద్యను బోధిస్తుండడంతో మార్పు కనిపిస్తోంది.

-లక్ష్మీనారాయణ, విద్యార్థి తండ్రి

సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దేందుకు కృషి



భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక అవసరాలు గల పిల్లలను సాధారణ పిల్లలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నాం. వారికి ఆటపాటలతో కూడిన ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. చదవడం, రాయడం నేర్పుతున్నాం, శారీరక వైకల్యం ఉన్న పిల్లలకు వైద్య పరీక్షలు చేయిస్తున్నాం.

- రాజేశ్వర రెడ్డి, ఐఈఆర్‌టీ, అవుకు

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు


బెలుం గుహల వద్ద హోర్డింగ్ ఏర్పాటు చేయిస్తున్న ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య

కొలిమిగుండ్ల: రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని ఎస్‌ఐ వెంకటసుబ్బయ్య తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై ప్రజలు, వాహనదారులకు అవగాహన కల్పించేందుకు గ్రామాల్లో అవగాహన సదస్సులు, ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. డ్రైవింగ్ చేస్తూ సెల్‌ఫోన్ వాడవద్దు, సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలి, పరిమితికి మించి ప్రయాణికులను ఆటోల్లో ఎక్కించుకోరాదని శనివారం బెలుం గుహల వద్ద హోర్డింగ్‌ను ఏర్పాటు చేశారు.

ఘనంగా ఫ్రెషర్స్‌డే

బనగానపల్లె: కంకర గుర్రెడ్డి డిగ్రీ కళాశాలలో శనివారం ఫ్రెషర్స్‌డే నిర్వహించారు. సీనియర్లు జూనియర్ విద్యార్థులకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈ సందర్భగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎస్‌ఐ రాకేష్, పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు సంజీవరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని సూచించారు. అనంతరం సీనియర్లు, జూనియర్ల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ సదాశివమూర్తి పాల్గొన్నారు.

నేత్రదానం


నేత్రదాన పత్రాన్ని అందజేస్తున్న సూపరింటెండెంట్ చంద్రశేఖర్

కర్నూలు(హాస్పిటల్): రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ కోవెలకుంట్ల మండలం చిన్న కొప్పర్లకు చెందిన ఎం. చంద్రశేఖర్(45) కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మరణించారు. జిల్లా అంధత్వ నివారణ సంఘం నేత్రదానంపై మృతుడి కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించడంతో వారు అంగీకరించారు. సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ నేత్రదాన పత్రాన్ని చంద్రశేఖర్ కుటుంబసభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ కె.ఆంజనేయులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ ఏజెంట్ మృతి

అవుకు: మండలంలోని రామాపురానికి చెందిన అగ్రిగోల్డ్ ఏజెంట్ పోతుల నాగిరెడ్డి (65) శనివారం గుండెపోటుతో మృతి చెందాడు. గతంలో అగ్రిగోల్డ్ కంపెనీకి ప్రజలతో రూ.6లక్ష డబ్బులను కట్టించాడు. డబ్బు కట్టిన వారు చేస్తున్న ఒత్తిడికి గుండెపోటుతో చనిపోయాడని కుటుంబసభ్యులు తెలిపారు.

అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను అభివృద్ధి చేయాలి: ఎమ్మెల్యే


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

బనగానపల్లె: అధిక దిగుబడి ఇచ్చే వంగడాలను అభివృద్ధి చేసి రాయలసీమ రైతులకు ఇవ్వాలని ఆచార్య ఎన్‌జీ రంగ విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుడు బీసీ జనార్దన్ రెడ్డి వ్యవసాయ శాస్త్రవేత్తలను కోరారు. గుంటూరులో ఎన్‌జీరంగ వ్యవసాయ విశ్వవిద్యాలయ పాలక మండలి సర్వసభ్య సమావేశంలో ఆయన శనివారం పాల్గొన్నారు.

ఖరీఫ్ సీజన్‌లో రైతులకు విత్తనాలు, ఎరువుల కొరత లేకుండా చూడాలని వ్యవసాయాధికారులను కోరారు. నంద్యాల ఆర్ఏఆర్ఎస్, మహానంది వ్యవసాయ కళాశాల, తంగడంచ విత్తన అభివృద్ధి కేంద్రాలను అభివృద్ధి చేయాలని వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలను కోరారు.

మధ్యాహ్న భోజన పథకం బిల్లులు మంజూరు

బనగానపల్లె: వంట ఏజెన్సీలకు మూడు నెలల మధ్యాహ్న భోజన పథకం బిల్లులు మంజూరైనట్లు ఎంఈవో స్వరూప శనివారం తెలిపారు. వాటిని ట్రెజరీకి పంపామని, రెండు, మూడు రోజుల్లో బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని చెప్పారు.

18 నుంచి మహ్మద్ దివాన్ షా ఖాద్రి ఉరుసు

బేతంచెర్ల: పట్టణంలోని హజరత్ మహ్మద్ దివాన్ షా ఖాద్రీ ఉరుసు 18 నుంచి 20వ తేదీ వరకు వైభవంగా నిర్వహిస్తున్నట్లు దర్గా ముజాఫర్ సయ్యద్ నిషార్ అహ్మద్ తెలిపారు. 18న గంధం, 19న ఉరుసు 20న జియారత్, కిస్తీ ఉంటాయన్నారు. అధికసంఖ్యలో భక్తులు ఉరుసులో పాల్గొనాలని కోరారు.


ఖాద్రి సమాధి

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం


బనగానపల్లెలో ఏఐఎస్ఎఫ్ జెండా ఎగురవేస్తున్న విద్యార్థులు

బనగానపల్లె: పట్టణంలోని జ్ఞాన సరస్వతి కళాశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కృష్ణ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను పరిష్కరించాని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, మండల అధ్యక్షుడు ప్రసాద్, కార్యదర్శి లోకేష్, నాయుడు పాల్గొన్నారు.

బేతంచెర్లలో..

బేతంచెర్ల: స్థానిక పాణ్యం సిమెంట్స్ జూనియర్ కళాశాల ఆవరణలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఉదయ్ పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో బెనారస్ యూనివర్సిటీలో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. కార్యక్రమంలో సమాఖ్య మండల అధ్యక్ష, కార్యదర్శులు మధుశేఖర్, షేక్షావలి, ఆర్గనైజింగ్ కార్యదర్శి జగదీష్, శివ, కిరణ్, మధు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు


ఉట్టి కొడుతున్న విద్యార్థులు

బనగానపల్లె: పట్టణంలోని నెహ్రూ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. నాగేంద్రప్రసాద్ విద్యార్థులకు శ్రీకృష్ణుడి జన్మవృత్తాంతం, ఆయన లీలల గురించి వివరించారు. విద్యార్థుల రాధాకృష్ణ వేషదారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు పట్టణ వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ హరినాథ్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు కమల్‌తేజారెడ్డి, డైరెక్టర్ రవితేజారెడ్డి పాల్గొన్నారు.

బృందావనంలో ..

బేతంచెర్ల: పట్టణ శివారులోని గోపాల కృష్ణ బృందావనంలో కృష్ణాష్టమి వేడుకలను 14వ తేదీ నిర్వహిస్తున్నట్లు గోపాలకృష్ణ బృందావన కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, 15వ తేదీ ఉదయం 10 గంటలకు 12 సంవత్సరాల లోపు పిల్లలకు రాధాకృష్ణుల వేషధారణ పోటీలు ఉంటాయన్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వరుసగా రూ.1516, రూ.1016, రూ.516 అందజేస్తామన్నారు.

శ్రీకృష్ణాష్టమి సందర్భంగా సప్తాహం

బనగానపల్లె: శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా రవ్వలకొండలోని హట్టిముని స్వామి ఆలయంలోని భాగవత సప్తాహం శనివారం నిర్వహించారు. ఆధ్యాత్మికవేత్త రామశేషయ్య భాగవతం గురించి, శ్రీకృష్ణుడు గొప్పదనాన్ని భక్తులకు వివరించారు. ఈ నెల 15న పూర్ణాహుతి నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇరుకుగా వంట గది


ఇరుకుగా ఉన్న వంట గది


బనగానపల్లె: మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్మించిన వంట గదులు ఇరుకుగా ఉండడంతో మధ్యాహ్న భోజనాన్ని నిర్వాహకులు ఆరుబయట వంట వండుతున్నారు. వంట గదులు నిర్మించే సమయంలో తక్కువ విస్తీర్ణంలో వాటిని నిర్మించారు. ఓ వంట ఏజెన్సీ నిర్వాహకులు ఆరుబయటనే వంట వండుతున్నారు. వర్షాకాలంలో వంట మనుషులు వంట వండేటప్పుడు వర్షం పడుతుండడంతో ఇబ్బందులు పడుతున్నారు. గదిలో నుంచి పొగ బయటకు పోయే ఏర్పాటు లేదు. అలాగే కూరగాయలు తరుగుకోవాల్సి రావడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం వంట గదులను నిర్మించేటప్పుడు పెద్ద వంట గదులను నిర్మించి వంట నిర్వాహకులకు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

రబీ పైనే రైతన్న ఆశలు

● నాడు కుందూ వెలవెల, నేడు జలకళ

కోవెలకుంట్ల: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, అలగనూరు రిజర్వాయరు నుంచి కుందూకు నీటిని వదలడంతో బుధవారం కుందూ నది గురువారం జలకళతో ప్రవహిస్తోంది. ఖరీఫ్ ప్రారంభంలో వర్షాభావ పరిస్థితుల వల్ల 75 శాతం పంటలను రైతులు తొలగించారు. కోవెలకుంట్ల సబ్ డివిజన్‌లో 20,942 హెక్టార్లలో సాగు కావాలి ఉండగా కేవలం 4200 హెక్టార్లలో మాత్రమే సాగు చేశారు. సాగు చేసిన మినుము, ప్రత్తి, బెండ పంటలు సాగు చేశారు. కౌలు రైతులు ఆర్థికంగా చితికిపోయారు. రబీలో అయినా వరుణుడు కరుణిస్తే పెట్టిన పెట్టుబడులు చేతికందుతాయని రైతులు చెబుతున్నారు. కుందూకు నీరు రావడంతో కుందూ తీర గ్రామాల్లో సాగు, తాగునీటి కొరత తీరింది.

ప్రమాదకరంగా విద్యుత్ తీగలు


మిద్దెపై వేలాడుతున్న విద్యుత్ తీగలు

బనగానపల్లె: పట్టణంలో పలు చోట్ల ఇళ్ల మీద విద్యుత్ తీగలు ప్రమాదకరంగా మారాయి. పెండేకంటినగర్‌లోని గోపాల్‌రెడ్డి ఇంటి వద్ద విద్యుత్ తీగలు చెయ్యి ఎత్తితే తగిలేంతా ఎత్తులో ఉన్నాయి. విషయాన్ని గోపాల్‌రెడ్డి పలుమార్లు విద్యుత్ అధికారులు దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేదు. పట్టణంలో చాలా చోట్ల ఇదే పరిస్థితి ఉందని, వాటిని సరిచేయాలని ప్రజలు కోరుతున్నారు,

నిధుల మంజూరు

బనగానపల్లె: మండలంలోని బీరవోలు, నందివర్గం ఓవర్‌హెడ్ ట్యాంకులకు నిధులు మంజూరయ్యాయని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఉమాకాంత్ రెడ్డి తెలిపారు. బీరవోలు ట్యాంకు నిర్మాణానికి రూ.36 లక్షలు మంజూరయ్యాయని, టెండర్ల ప్రక్రియ కూడా పూర్తి అయిందని, త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నందివర్గం ట్యాంకు మరమ్మతుకు రూ.7 లక్షలు మంజూరు కాగా పనులు పూర్తి కావచ్చినట్లు తెలిపారు.

పరామర్శ

కొలిమిగుండ్ల: కొలిమిగుండ్లకు చెందిన వైసీపీ బీసీ సెల్ అధ్యక్షుడు ఉలవల నరసింహులును బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పరామర్శించారు. ఈయన ఇటీవల మోటారుసైకిల్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు మొలక రాజారెడ్డి, వెంకటసుబ్బయ్యపాల్గొన్నారు.

మద్దిలేటి స్వామి క్షేత్రంలో భక్తుల కిటకిట


దర్శనానికి కోసం క్యూలో నిలుచున్న భక్తులు

బేతంచెర్ల: శ్రావణ మాసం మూడో శనివారం సందర్భంగా మద్దిలేటి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. జిల్లా నుంచే కాక ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామి వారిని దర్శించుకున్నారు. వారికి అసౌకర్యాలు కలగకుండా దేవస్థానం ఈవో ప్రసన్నలక్ష్మి, ఆలయ చైర్మన్ నాగయ్య చర్యలు తీసుకున్నారు.

స్వతంత్ర్య పాఠశాలల చట్టంపై అవగాహన

బనగానపల్లె: ప్రభుత్వం పాఠశాలల స్థాయిలో విద్యావ్యాపారాన్ని విస్తరింపచేయడానికి స్వయం పోషక స్వతంత్ర్య పాఠశాలల చట్టం చట్టం తీసుకురావడానికి ప్రయత్నిస్తుందని, ఉపాధ్యాయ లోకం ఈ చట్టాన్ని వ్యతిరేకించాలని జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షుడు శంకర్ రెడ్డి కోరారు. శనివారం పట్టణంలోని ఐటీ ఉపాధ్యాయ ప్రాంతీయ కార్యాలయంలో మండల శాఖ అధ్యక్షుడు సత్యప్రకాష్ అధ్యక్షతన స్వయం పోషక, స్వతంత్ర్య పాఠశాలల చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల స్థాయిలో విద్యావ్యాపారాన్ని విస్తరింపచేయడానికి, కార్పొరేట్ సంస్థల చేతుల్లో పెట్టడానికి చట్టం తెచ్చేలా ప్రభుత్వం ముసాయిదా బిల్లు పెట్టడాన్ని కోరారు. అధ్యక్షుడు సత్యప్రకాష్ మాట్లాడుతూ ఈ చట్టం వలన ఫీజుల దోపిడీ పెరిగిపోతుందని, ఫీజు రీఇంబర్స్‌మెంట్ ఉండదని, చివరికి ఈ చట్టం వలన యూనిఫాం, బ్యాగులు, పుస్తకాలు కూడా కార్పొరేట్ సంస్థల వద్దనే కొనాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దస్తగిరి, గౌరవాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షుడు సుధాకర్, కోశాధికారి సతీష్, జిల్లా కౌన్సిలర్లు బాలరాజు, హనీఫ్, సన్నన్న,నర్సయ్య, రంగన్న, ప్రతాప్ పాల్గొన్నారు.

17నుంచి బందెనవాజ్ ఉరుసు ఉత్సవాలు

ప్యాపిలి: పట్టణంలో వెలసిన బందెనవాజ్ స్వామి 44 వ ఉరుసు ఉత్సవాలు ఈ నెల 17నుంచి మూడురోజులపాటు నిర్వహిస్తున్నట్లు శనివారం నిర్వాహకులు తెలిపారు. 17న గంధం, 18న ఉరుసు, 19న జియారత్ కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని కోరారు.

డోన్ సినిమాలు

రాజా : గౌతమ్‌నంద
శ్రీరామ : నేనే రాజు నేనే మంత్రి
రాఘవేంద్ర: లై
శ్రీనివాస : మాయామాల్

కిరోసిన్, చక్కెర కోత

- రేషన్‌దుకాణాల్లో బియ్యంతోనే సరిపెడుతున్న ప్రభుత్వం
- గగ్గోలు పెడుతున్న పేదలు

ప్యాపిలి: రేషన్ దుకాణాల్లో నిత్యావసర వస్తువుల పంపిణీ కుదించేస్తున్నారు. రెండేళ్ల క్రితం ఆయిల్ ప్యాకెట్లను ఎత్తివేసిన ప్రభుత్వం ప్రస్తుతం చక్కెర, కిరోసిన్‌లను కూడా కోత వేసింది. కేవలం బియ్యం పంపిణీతో మాత్రమే సరిపెడుతోంది. దీంతో నిత్యావసర వస్తువుల్లో కోత విధించడంతో పేదలు గగ్గోలు పెడుతున్నారు. మండలంలో దాదాపు 22 వేల తెల్లరేషన్ కార్డులున్నాయి. నిరుపేద కుటుంబాలకు చెందిన ఈ కార్డులకు ప్రభుత్వం గతంలో బియ్యం, కందిబేడలు, ఆయిల్‌ప్యాకెట్, గోధుమపిండి, చక్కెర, కిరోసిన్ పంపిణీ చేసేది. అయితే రెండేళ్ల క్రితం కందిబేడలు, ఆయిల్ ప్యాకెట్ల పంపిణీ నిలిపివేసింది. గత ఏడాది నుంచి గోధుమపిండికి కోత పెట్టింది. దీంతో ప్రజలు నిత్యావసర వస్తువులు అందకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారు. అయితే ప్రస్తుతం రెండు నెలల నుంచి కిరోసిన్, చక్కెర పంపిణీ కూడా ఎత్తివేసింది. ప్రభుత్వం అందించే రేషన్ సరుకుపైనే ఆధారపడుతున్న ప్రజలు కిరోసిన్, చక్కెర పంపిణీ చేయకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. కేవలం బియ్యం మాత్రమే పంపిణీ చేస్తూ ప్రభుత్వం చేతులు దులుపుకుంటోదని పలువురు విమర్శిస్తున్నారు. కేవలం రేషన్ సరుకులపైనే ఆధారపడి జీవిస్తున్నామని, ప్రతి నెలా ఏదో ఒక వస్తువు ఎత్తివేస్తే ఎలా జీవించాలంటూ పేదలు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే స్పందించి రేషన్ దుకాణాల్లో గతంలో పంపిణీ చేసిన నిత్యావసర వస్తువులన్నింటినీ అందజేయాలని కార్డుదారులు కోరుతున్నారు.




పేదలకు అందని చక్కెర, కిరోసిన్

అన్ని సరుకులను పంపిణీ చేయాలి



గతంలో ప్రభుత్వం ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులను రేషన్‌దుకాణాల ద్వారా పంపిణీ చేసేది. అయితే ఏటా ఏదో వస్తువు ఎత్తి వేస్తుండటం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ప్రస్తుతం కిరోసిన్, చక్కెర ఎత్తివేయడం బాధకరం. ప్రభుత్వం తక్షణమే రేషన్ దుకాణాల్లో ప్రజలకు అవసరమైన వస్తువులన్నీ పంపిణీ చేయాలి.

- ఎం.బాబాసాహెబ్, మాజీ జడ్పీ కో-ఆప్షన్ మెంబర్, ప్యాపిలి

హంద్రీ-నీవా పనులను వేగవంతం చేయాలి: సీపీఐ



పనులను పరిశీలిస్తున్న సీపీఐ బృందం

క్రిష్ణగిరి: హంద్రీ-నీవా పనులను వేగవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్ చేశారు. శనివారం క్రిష్ణగిరి వద్ద జరుగుతున్న హంద్రీ-నీవా పనులను సీపీఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ హంద్రీ-నీవా పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. అధికారులు వెంటనే ఈ పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రంగనాయుడు, సుంకయ్య, డోన్ పట్టణ కార్యదర్శి నక్కి శ్రీకాంత్, నాగరాజు, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు పులిశేఖర్, డీహెచ్‌పీఎస్ నాయకులు నారాయణ పాల్గొన్నారు.

వెల్దుర్తి: మండలంలోని మల్లెంపల్లి గ్రామ సమీపంలో జరుగుతున్న హంద్రీ-నీవా పనులను శనివారం సీపీఐ బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు మాట్లాడుతూ గత కొన్నేళ్లుగా సాగుతున్న పనులు ఎప్పటికీ పూర్తవుతాయో తెలియడం లేదన్నారు. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. కార్యక్రమంలో నాయకులు రంగనాయుడు, సుంకయ్య, నక్కిశ్రీకాంత్, నాగరాజు, పులిశేఖర్, నారాయణ ఉన్నారు.

గ్రామాల అభివృద్ధే ధ్యేయం : కేఈ ప్రతాప్



టీడీపీలో చేరిన బొంతిరాళ్ళ వైసీపీ కార్యకర్తలు

డోన్: టీడీపీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తోందని డోన్ నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కేఈ ప్రతాప్ అన్నారు. శనివారం మండలంలోని బొంతిరాళ్ల గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలు శ్రీనివాసులు, సోమకార్జున, శివయ్య, తిమ్మయ్య, చిన్నసుంకన్న, సోమేష్, వెంకటేష్, రామానాయుడులతో పాటు మరో 50మంది కేఈ ప్రతాప్, మాజీ జడ్పీటీసీ కేఈ జయన్న సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న బాట కింద గ్రామాల్లోని ప్రతి కాలనీలో సిమెంట్‌రోడ్లు నిర్మిస్తామన్నారు. అనంతరం గ్రామానికి చెందిన పలువురు మహిళలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని కేఈ ప్రతాప్ దృష్టికి తీసుకెళ్లారు. తాత్కలికంగా గ్రామంలో రెండు ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తామని, కరెంటు స్తంభాలు వేయించి కొత్త మో టార్లు పనిచేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏపీ ఐడీసీ మాజీ డైరెక్టర్ ధర్మవరం సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ శేషఫణిగౌడ్, టీడీపీ మండల అధ్యక్షుడు కొత్తకోట శ్రీను, దేవరబండ వెంకటనారాయణ, మాజీ సింగిల్ విండో చైర్మన్ సోమేష్‌యాదవ్, మనోహర్‌రెడ్డి, తాడూరు వెంకటరమణయ్య, మధుసూదన్‌గౌడ్, వెంకటనాయునిపల్లె శ్రీను, చెన్నయ్య, మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనారాయణ, చంద్రుడు, అబ్బిరెడ్డిపల్లె గోవిందు, శ్రీనివాసులుగౌడ్, మోహన్‌రెడ్డి, రవిప్రకాష్ రెడ్డి, చింతలపేట వెంకటరాముడు, కొచ్చెర్వు అశోక్, ఎర్రగుంట్ల నారాయణ, బొంతిరాళ్ళ శివకుమార్, పాల్గొన్నారు.

పాఠశాలకు డెస్క్ విరాళం

డోన్(రూరల్): పట్టణంలోని ఎస్సీ కాలనీలోని పాఠశాలకు శనివారం డోన్ ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో డెస్క్‌ను విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షురాలు శారదాదేవి మాట్లాడుతూ చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. విద్యాభివృద్ధికి తమ క్లబ్ సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు. ఇన్నర్‌వీల్ క్లబ్ కార్యదర్శి రజిని, సభ్యురాలు సూర్యకుమారి, సరళాదేవి, సుమిత్ర, కృష్ణవేణమ్మ, సరోజ, పద్మజ, పద్మ పాల్గొన్నారు.

వైద్యులకు సన్మానం

డోన్(రూరల్): పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న వైద్యులను శనివారం సామాజిక సేవా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఆసుపత్రిలో డాక్టర్లు కె.ఎల్.ఎన్.రాజు, సుంకన్నలను సన్మానించారు. ఈ సందర్భంగా తాలూకా వినియోగదారుల రక్షణ సంఘం అధ్యక్షుడు ఎ.ఇ.నాగరాజు మాట్లాడారు. బీసీ సంక్షేమ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, మహమ్మద్‌రఫి, ప్రవీణ్, జగన్ పాల్గొన్నారు.

'శ్రీసుధ'లో చిత్రలేఖనం పోటీలు

డోన్(రూరల్): పట్టణంలోని శ్రీసుధ విద్యాలయంలో శనివారం విద్యార్థులకు చిత్రలేఖనం, పద్య పోటీలు నిర్వహించారు. విద్యార్థులు స్వాతంత్ర సమరయోధులు, శ్రీకృష్ణుడి చిత్రాలను వేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్‌ఎం శ్రీమాళి మాట్లాడుతూ ఇటువంటి పోటీలు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీస్తాయన్నారు.

'నారాయణ'లో కృష్ణాష్టమి వేడుకలు

డోన్(రూరల్): పట్టణంలోని నారాయణ పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినులు గోపికలు, విద్యార్థులు కృష్ణుడి వేషధారణలు వేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ నరేష్ కృష్ణాష్టమి విశిష్టతను తెలియజేశారు. పాఠశాల ఎగ్జిక్యూటివ్ డీన్ కిషోర్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెల్దుర్తిలో 3 సె.మీ వర్షపాతం

వెల్దుర్తి: మండలంలో శనివారం మూడు సెంటీమీటర్ల వర్షపాతం కురిసింది. వారం రోజుల క్రితం రెండు సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కాగా, ఇప్పుడు 3సెంటీమీటర్ల వర్షపాతం నమోదు కావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ వర్షంతో వాగులు, వంకల్లోకి నీరు చేరింది.

'కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొనండి'

ప్యాపిలి: మండలంలోని ప్యాపిలి, ఏనుగమర్రి, మెట్టుపల్లి, జలదుర్గం గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను ఘనం గా నిర్వహిస్తున్నట్లు త్రైతసిద్ధాంత ప్రభోదానంద కమిటీ సభ్యులు వెంకటేశ్వరరెడ్డి, రామాంజనేయులు, కేశవులు, రమేష్ శనివారం విలేఖరులకు తెలిపారు. ప్రభోదానంద సేవా సమితి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం



మాట్లాడుతున్న రవిమోహన్

డోన్(రూరల్): పట్టణంలో ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శనివారం సీపీఐ కార్యాలయం ఆవరణ ప్రాంతంలో ఏఐఎస్ఎఫ్ జెండాను నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా కార్యదర్శి రవిమోహన్ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ డోన్ నియోజకవర్గ కార్యదర్శి శివన్న, రంగన్న, గిడ్డయ్య పాల్గొన్నారు.

'ఈద్గా అక్రమాలపై విచారణ చేపట్టాలి'



సమావేశంలో మాట్లాడుతున్న ఎక్బాల్‌హుసేన్

డోన్: పట్టణంలోని ఈద్గా మసీదు కమిటీ సభ్యులు చేస్తున్న అక్రమాలపై విచారణ చేపట్టాలని షాదీఖానా కమిటీ అధ్యక్షుడు ఎక్బాల్‌హుసేన్ కోరారు. శనివారం పట్టణంలోని షాదీఖానాలో ఆయన విలేఖరులతో మాట్లాడారు. షాదీఖానాలో అగ్నిప్రమాదం జరిగితే వక్ఫ్‌బోర్డు నుంచి వచ్చిన రూ.3.50లక్షలు స్వాహా చేశారని ఈద్గా కమిటీ సభ్యులు విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు. రైల్వే మసీదుకు అధ్యక్షుడి పదవి దక్కలేదన్న అక్కసుతోనే కొందరు రాద్ధాంతం చేస్తున్నారన్నారు. ఈద్గా కాంప్లెక్స్‌లకు సంబంధించి వచ్చిన ఆదాయానికి కమిటీ సభ్యులు ఎలాంటి లెక్కలు చూపడం లేదన్నారు. ఈద్గా కమిటీ కోశాధికారి జమాల్ ఒక్కడే ఐదు షాపులను తీసుకొని అక్రమార్జనకు పాల్పడటం లేదా అని ప్రశ్నించారు. ఈద్గా షాపింగ్ కాంప్లెక్స్‌లో అద్దెకు ఉంటున్న ముస్లిం మహిళ మౌలాలమ్మ చనిపోతే అద్దె చెల్లించలేదని కబరిస్తాన్‌లో పూడ్చకుండా ఈద్గా కమిటీ సభ్యులు అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

14న జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

కర్నూలు(స్పోర్ట్స్): శ్రీకృష్ణాష్టమి సందర్భంగా నంద్యాల పద్మావతి నగర్ కృష్ణదేవాలయంలో ఈ నెల 14న హోం టీం పురుషుల జట్టుకు జిల్లాస్థాయి కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహక కార్యదర్శి సుబ్రహ్మణ్యం తెలిపారు. విజేతలకు వరుసగా రూ. 15 వేలు, రూ. 10 వేలు, రూ. 8 వేలు, రూ. 5 వేలు, రూ. 2 వేలు, రూ. 1 వెయ్యి బహుమతులు అందిస్తామని తెలిపారు. ప్రవేశ రుసుం రూ.300 చెల్లించాలన్నారు. వివరాలకు 9441243601, 9441808626కు సంప్రదించాలి.

కొత్తబస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ


బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ


బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

కర్నూలు(రూరల్): కర్నూలు కొత్తబస్టాండ్‌లో శనివారం ప్రయాణికుల రద్దీ పెరిగింది. వరుసగా నాలుగు రోజులు సెలవులు రావడంతో ఆర్టీసీ బస్టాండ్ సందడిగా మారింది. ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను నడుపుతున్నారు. అందులోనూ సుమారు 50 శాతం అదనంగా ప్రయాణికుల నుంచి చార్జీలు వసూలు చేస్తున్నారు. శనివారం, ఆదివారం సెలవు కావడం, సోమవారం శ్రీకృష్ణ జయంతి, మంగళవారం ఆగస్టు-15 కావడంతో విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగులు స్వగ్రామాలకు బయలుదేరారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ అధికారులు తగినన్ని బస్సులను ఏర్పాటు చేశారు. బెంగళూరు, హైదరాబాద్, విజయవాడ వంటి దూర ప్రాంతాలకు అదనంగా బస్సులు నడిపారు. బెంగళూరుకు 15 బస్సులను అదనంగా పంపినట్లు ఇన్‌చార్జ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు శనివారం తెలిపారు. ఆదివారం మరింత రద్దీ ఉంటుందని తెలిపారు. ఇప్పటికే ఒక కంట్రోలర్, డీఎం, సూపర్‌వైజర్లను ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తున్నట్లు ఆర్ఎం వివరించారు.

సీ.క్యాంప్ రైతు బజార్

శనివారం ధరలు (కిలో.. రూ.)

టమోటా	40
వంకాయ	30-34
బెండ	14
పచ్చిమిర్చి	28-34
కాకర	18
బీర	14
క్యాలీఫ్లవర్	40
క్యారెట్	66
క్యాబేజీ	24
బీన్స్	50
దొండ	12
ఆలు	20
ఉల్లి	20-24
చౌలేకాయలు	18
సొరకాయ	10
బుడంకాయ	14
దోసకాయ	14
చిక్కుడు	36
బీట్‌రూట్	40
ముల్లంగి	20
సీమవంకాయ	30
మునగ(1)	4
నిమ్మ(1)	2
అల్లం	60
చామ	40
క్యాప్సికం	46
ఎర్రమిర్చి	42

- కర్నూలు(అగ్రికల్చర్)

నేడు బస్సుల్లో ఖాళీ సీట్ల వివరాలు

రూటు	ఏ/సీ బస్సుల్లో		నాన్ ఏ/సీ బస్సుల్లో	
	పగలు	రాత్రి	పగలు	రాత్రి
హైదరాబాద్	93	32	245	173
బెంగళూరు	23	01	159	92
చెన్నై	0	29	60	21
విజయవాడ	0	0	254	155

రిజర్వేషన్ కోసం సెల్: 9959225826 (కర్నూలు రూరల్)

ఆరంభమైన టీటీడీ మనగుడి కార్యక్రమాలు


రాంబొట్ల దేవాలయాన్ని శుభ్రం చేస్తున్న భక్తులు

కర్నూలు (కల్చరల్): తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందు ధర్మ ప్రచార పరిషత్, హిందూ ధర్మ ప్రచార మండలి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మనగుడి కార్యక్రమాలు జిల్లాలో భక్తి శ్రద్ధలతో ఆరంభమయ్యాయి. తొలిరోజు కార్యక్రమంలో భాగంగా 'ఆలయ శోభ' కార్యక్రమాన్ని చేపట్టారు. ధర్మప్రచార పరిషత్, ధర్మ ప్రచార మండలి సభ్యులతోపాటు, స్థానిక సత్సంగ్‌ల ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని తమ తమ ప్రాంతాల్లోని ఆలయాలను శుభ్రం చేసుకున్నారు. కార్యక్రమం జిల్లాలోని 54 మండలాల్లోని ఎంపిక చేసిన ఆలయాల్లో నిర్వహించినట్లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కార్యనిర్వాహకుడు డాక్టర్ మల్లు వెంకట రెడ్డి తెలిపారు.

రాంబొట్ల దేవాలయంలో...

స్థానిక పాతనగరంలోని పురాతన ఆలయం రాంబొట్ల దేవాలయంలో టీటీడీ మనగుడి కార్యక్రమాన్ని నిర్వహించారు. విష్ణు సమస్రనామ మండలి అధ్యక్షుడు పుల్లారెడ్డి ఆధ్వర్యంలో సభ్యులు ఇ.కృష్ణ, శ్రీనివాసరెడ్డి, ఎంఎల్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తుల పంపిణీ



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు

కర్నూలు(న్యూసిటీ): అవేక్ ఆఛీవ్ ఫౌండేషన్, ఉమెన్ ఆర్మీ సంయుక్త ఆధ్వర్యంలో అంతర్జాతీయ యువ దినోత్సవాన్ని పురస్కరించుకుని వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. శనివారం మద్దూర్ నగర్‌లోని మదర్ థెరిస్సా వృద్ధాశ్రమంలో సీఎన్ హాస్పటల్ డాక్టర్ శిరీషారెడ్డి సహకారంతో వృద్ధులకు స్వెట్టర్లు, మఫ్లర్లు అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ వీరా భావన్ కుమార్, ఫౌండేషన్ అధ్యక్షురాలు సురేఖ, సునీత, సుందర్, రమణ, జమ్మన్న, వెంకటరాజు పాల్గొన్నారు.

'పరీక్ష కేంద్రం సాధనకు పోరాడుదాం'


మాట్లాడుతున్న డాక్టర్ శంకరశర్మ

కర్నూలు(న్యూసిటీ): జిల్లాలో నీట్, జేఈఈ మెయిన్స్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మేదావులు, విద్యావేత్తలు, వైద్యులు, ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు జి.నరసింహ అధ్యక్షతన శనివారం మద్దూర్ నగర్‌లోని తెలుగుతోటలో ఏర్పాటు చేసిన సమావేశంలో డాక్టర్ శంకర్‌శర్మ, డాక్టర్ కేవీ.సుబ్బారెడ్డి, డాక్టర్ కే.చెన్నయ్య మాట్లాడుతూ కర్నూలులో పరీక్ష కేంద్రంలో లేకపోవడం వల్ల 350 కి.మి. ప్రయాణించి విజయవాడ లేదా తిరుపతిలో పరీక్ష రాయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు నగరంలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం వల్ల జిల్లాతో పాటు, అనంతపురం, కడప, గద్వాల్, బళ్లారి, రాయచూర్ జిల్లాల విద్యార్థులకు ఉపయోకరంగా ఉంటుందని అన్నారు. అనంతరం పరీక్షాకేంద్ర సాధన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు డాక్టర్ మనోరాజు, ప్రధాన కార్యదర్శి జి.నరసింహ, గౌరవ సలహదారుడు రవీంద్ర విద్యాసంస్థల అధినేత జి.పుల్లయ్య, కేవి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవి.సుబ్బారెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే.చెన్నయ్య, డాక్టర్ శంకర్‌శర్మ, లలితకళా సమితి అధ్యక్షుడు పత్తి ఓబులయ్య, ముఖ్యసలహాదారుడు నారాయణ విద్యా సంస్థల అధినేత పి.లింగేశ్వరరెడ్డి, సీవీరామన్ విద్యాసంస్థల అధినేత చంద్రశేఖర్, ఆదిత్య మెడికల్ అకాడమి అధినేత విజయశేఖర్, చైతన్య విద్యాసంస్థల ప్రతినిధి మురళి తదితరులను ఎన్నుకున్నారు.

'విద్యారంగ వినాశకర విధానాలు విడనాడాలి'


ఎస్టీఎఫ్ఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కర్నూలు(ఎడ్యుకేషన్): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ వినాశకర విధానాలను విడనాడాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, డి.రామశేషయ్య డిమాండ్ చేశారు. శనివారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్టీఎఫ్ఐ) వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా అనుబంధ సంస్థ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో ఎస్టీఎఫ్ఐ జెండాను రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సురేష్‌కుమార్, రామశేషయ్య మాట్లాడుతూ నూతన విద్యా విధానంలో భాగంగా అశాస్త్రీయ విధానాలను పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల మెదళ్లను విషతుల్యం చేసే విధంగా ఉందన్నారు. విద్యా హక్కు చట్టాన్ని అమలు చేయకపోగా దీనికి మరిన్ని సవరణలు చేసి బలహీన వర్గాల విద్యను కొన్ని వర్గాలకే పరిమితం చేసే దుర్మార్గపు ఆలోచనలు చేస్తోందన్నారు. జాతీయ స్థాయిలో ఎస్టీఎఫ్ఐ ప్రభుత్వ తప్పుడు విధానాలపై ఎప్పటికప్పుడు పోరాటాలు చేస్తుందన్నారు.

ఈ సమావేశంలో యూటీఎఫ్ నాయకులు జయరాజు, ఆదంబాషా, రఫీక్, వీరారెడ్డి, సుధీర్ రాజు, ప్రకాశ్ సర్వేశ్వరరెడ్డి, హేమంత్, తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

ముసాయిదాను రద్దు చేయాలి: ఏపీటీఎఫ్



సమావేశంలో మాట్లాడుతున్న హృదయరాజు

కర్నూలు(ఎడ్యుకేషన్): కార్పొరేట్ పాఠశాలలకు ప్రయోజనం చేకూరేలా రూపొందించిన 'స్వయం పోషక స్వతంత్ర పాఠశాల చట్టం-2017 ముసాయిదాను' రద్దు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జి. హృదయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని టౌన్ మోడల్ పాఠశాలలో శనివారం జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యను కనుమరుగు చేసేందుకే ప్రభుత్వం ముసాయిదాను రూపొందించిందన్నారు. ఉపాధ్యాయులు బదిలీల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం ముసాయిదాను సెట్‌లో పొందుపరిచారన్నారు. ఇందుకు నిరసనగా ఆగస్టు 13వ తేదీన రాష్ట్ర సదస్సు నిర్వహిస్తామన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు షేక్ఇస్మాయిల్, మరియానందం మాట్లాడుతూ జిల్లాలో టీచర్ల పదోన్నతిలో గందరగోళ నెలకొందని అన్నారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.రామ్మోహన్ మాట్లాడుతూ మున్సిపల్ పాఠశాలలు, టీచర్ల సమస్యల సాధనకోసం ఆగస్టు 17న అమరావతిలోని మున్సిపల్ డైరెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏపీటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో జిల్లా కార్యనిర్వహణ సమితి సభ్యులు వి.మహేశ్వర్‌రెడ్డి, జి.సురేష్‌రెడ్డి, కె.జనార్ధన్‌రెడ్డి, ఎం.స్వామినాథన్, రాష్ట్ర కౌన్సిలర్ ఎస్ఏ గఫార్, ఎన్.వెంకటస్వామి, పీవీ శేషయ్య, ఎం.రవి, కె.సాంబశివుడు, జి.వెంకటరమణ, ఆరిఫ్, డి.సురేష్, నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు అన్ని మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

స్వల్పకాలిక పంటలు వేయండి: ఏడీఏ రమణారెడ్డి

కర్నూలు(అగ్రికల్చర్): ప్రస్తుత ఖరీఫ్‌లో ప్రధాన పంటల సాగుకు గడువు ముగిసినందున రైతులు స్వల్ప కాలిక పంటలు సాగుచేయాలని వ్యవసాయ శాఖ కర్నూలు ఏడీ రమణారెడ్డి విజ్ఞప్తి చేశారు. జొన్న, సజ్జ, పొద్దుతి రుగుడు, కొర్ర, మినుము తదితర స్వల్పకాలిక పంటలు వేసుకుంటే ప్రయోజనం పొందుతారని ఆయన తెలి పారు. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల పంటలకు ప్రయోజనం చేకూరిందని తెలిపారు.

పాఠశాలల్లో ఘనంగా కృష్ణాష్టమి

కర్నూలు(ఎడ్యుకేషన్): నగరంలోని ప్రైవేటు పాఠశాలల్లో శనివారం శ్రీకృష్ణాష్టమి ఘనంగా నిర్వహించారు. చిన్నారులు గోపికలు, శ్రీకృష్ణుని వేషధారణలతో ఉట్టికొట్టే కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణీయంగా కనిపించింది.

కట్టమంచి పాఠశాలల్లో..

కట్టమంచి విద్యాసంస్థల్లో శ్రీకృష్ణ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ప్రీ ప్రైమరీ చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. పాఠశాల కరస్పాండెంట్ వి.జనార్దన్‌రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు చదువుతోపాటు సంస్కృతి సంప్రదాయాలను నేర్పిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ హర్షవర్ధన్‌రెడ్డి, దివాకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు నాగమణి పాల్గొన్నారు.

కేశవరెడ్డి విద్యాసంస్థల్లో..

నగరంలోని కేశవరెడ్డి విద్యాసంస్థల ప్రాంగణాల్లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధా, గోపికల వేషధారణలతో చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.భరత్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ డీన్ మల్లికార్జునుడు మాట్లాడుతూ కృష్ణాష్టమి ప్రత్యేకతను విద్యార్థులకు వివరించారు. అనంతరం చిన్నికృష్ణుడు చిలిపిచేష్టలతో, యశోద మందలింపులతో వేసిన నాటకం అలరింపచేసింది. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



రవీంద్రభారతి పాఠశాలలో చిన్నారులు

శ్రీలక్ష్మీ పాఠశాలలో..

స్థానిక వెంకటరమణ కాలనీ, ఎన్‌ఆర్ పేటలోని శ్రీలక్ష్మీ పాఠశాలలో చిన్నారులు కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉట్టికొట్టే సన్నివేశం చూపరులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంశీకృష్ణ, ఏవో రేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాలలో..

స్థానిక భాస్కర్‌నగర్‌లోని శ్రీచైతన్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కృష్ణుని, గొల్లభామల వేషధారణలతో మనోహరంగా కనిపించారు. లోక కళ్యాణార్థం శ్రీకృష్ణ భగవానుడి పుట్టుక, లీలల గురించి పాఠశాల ప్రిన్సిపాల్ పి.నాగలక్ష్మి విద్యార్థులకు వివరించారు. చిన్నికృష్ణుడు ఉట్టికొట్టడం, గొల్లభామలతో కలిసి నృత్యం చేయడం అలరించాయి. కార్యక్రమంలో డీన్ హరి, ప్రైమరీ ఇన్‌చార్జ్ శిల్ప, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రవీంద్ర భారతి పాఠశాలలో..

కర్నూలు(న్యూసిటీ): స్థానిక వెంకటరమణ కాలనీలోని రవీంద్రభారతి పాఠశాలలో ముందస్తు కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని చిన్నారుల ఫ్యాన్సీడ్రెస్ అలరించింది. శనివారం పాఠశాలలో పిల్లలు వివిధ రకాల వేషధారణలో తమ ప్రతిభను కనబరిచారు. ముఖ్యంగా సుభాష్ చంద్రబోసు, అల్లూరి సీతారామరాజు, ఝాన్సీ, రుద్రమదేవి, భరత మాత వేషధారణలో చిన్నారులు ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జ్ పవన్ కుమార్, డీన్ ప్రభాకర్, ప్రిన్సిపాల్ సురేఖ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



బాలభారతి పాఠశాలలో కృష్ణుడు, గోపికల వేషధారణలో చిన్నారులు

విద్యారంగం కాషాయీకరణ: ఏఐఎస్ఎఫ్



జెండాను ఆవిష్కరిస్తున్న లెనిన్‌బాబు

కర్నూలు(ఎడ్యుకేషన్): బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగాన్ని కాషాయీకరణ చేసే విధంగా పలు సంస్కరణలు తీసుకువస్తున్నారని ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ కార్యదర్శి ఎన్.లెనిన్ బాబు విమర్శించారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలోనూ, నగరంలోని కళాశాలలో ఏఐఎస్ఎఫ్ 83వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లెనిన్‌బాబు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందన్నారు. విశ్వవిద్యాలయాల్లో దేశవ్యాప్తంగా దళిత, గిరిజన, బడుగు, బలహీన, మైనార్టీ విద్యార్థులపై దాడులు నిర్వహిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందని పాఠశాలలను, ప్రభుత్వ వసతి గృహాలను మూసివేయడం దుర్మాగపు చర్య అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు శ్రీరాములు గౌడ్, ప్రధాన కార్యదర్శి రంగన్న, కార్యవర్గ సభ్యుడు సోమన్న, నగర అధ్యక్షుడు ప్రతాప్, శరత్, భరత్, రమేష్, పరమేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

రాయలసీమ యూనివర్సిటీలో..

స్థానిక రాయలసీమ యూనివర్సిటీలో 82వ ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా శనివారం నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.మహేంద్ర మాట్లాడుతూ దేశంలో మైనార్టీలకు రక్షణ కరువైందన్నారు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో మతోన్మాదం పెట్రేగి పోతుందన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ వర్సిటీ అధ్యక్షులు ఎస్.ఉసేని బాషా, కార్యదర్శి రామకృష్ణ, ఉపాధ్యక్షుడు కృష్ణంరాజు, సహాయ కార్యదర్శులు తిమ్మరాజు, భీమన్న, అంజి పాల్గొన్నారు.

'వేతన సవరణ కమిషన్ నియమించాలి'

కర్నూలు(ఎడ్యుకేషన్): రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల వేతన సవరణ కమిషన్‌ను తక్షణమే నియమించాలని రాష్ట్రోపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం స్థానిక సలాంఖాన్ ఎస్టీయూ భవనంలో ముఖ్య కార్యకర్తల సమావేశం ఎస్టీయూ జిల్లా సహాధ్యక్షుడు టీకే జనార్దన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి హెచ్.తిమ్మన్న మాట్లాడుతూ 2018 సంవత్సరం జూలై 1వ తేదీ నుంచి 11వ వేతన సవరణ అమలు చేయాలన్నారు. 11వ వేతన సవరణ కమిషన్ ప్రతిపాదనలు తయారు చేసి వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో చర్చించేందుకు సంవత్సరం కాలం పడుతుందన్నారు. 10 నెలల వేతన సవరణ బకాయిలు తక్షణమే చెల్లించాలన్నారు. ఇప్పటికే బకాయి ఉన్న రెండు విడుతల కరువు భత్యం తక్షణమే ప్రకటించాలన్నారు. మార్కెట్ ధరలను అనుసరించి కనీసం 50 శాతంతో ఫిట్‌మెంట్‌తో వేతన సవరణ చేయాలన్నారు. 11వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటు కోసం ఉద్యమానికైనా వెనకాడబోమన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు ఇ.సుధాకర్‌గౌడ్, ఎర్రన్న, వై.వెంకటరాముడు, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తిమ్మన్న

ఎట్టకేలకు వెలిగిన సెంట్రల్ లైటింగ్

కల్లూరు: నేషనల్ హైవేలోని కృష్ణానగర్ ఐటీసీ సెంటర్ నుంచి రిజిస్ట్రార్ కార్యాలయం వరకు ఉన్న సెంట్రల్ లైటింగ్ సమస్య తీరింది. గత రెండు సంవత్సరాలుగా ఈ దీపాలు వెలగక సమీపంలోని కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. రాత్రివేళల్లో దొంగతనాలు, వాహన ప్రమాదాలు తరచూ జరిగేవి. క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా అధికారులకు పలుమార్లు విన్నవించారు. నేషనల్ హైవే అధికారులు విద్యుత్ సరఫరా చేయడంతో సెంట్రల్ లైటింగ్ దీపాలు వెలిగాయి.

నేడు శ్రమదానంతో కేసీలో వ్యర్థాల తొలగింపు

మున్సిపల్ కమిషనర్ హరినాథ్ రెడ్డి

కర్నూలు(కార్పొరేషన్): స్వచ్ఛ కర్నూలు కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగర పరిధిలోని కేసీ కాలువలో చెత్తా, చెదారం, వ్యర్థాలు శ్రమదానంతో తొలగిస్తున్నట్లు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరినాథ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజలు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఎన్జీవోలు కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొనాల్సిందిగా కమిషనర్ కోరారు. ఆదివారం ఉదయం 6 గంటలకు స్థానిక వినాయక గుడి వద్ద కార్యక్రమం ప్రారంభిస్తామని, స్విమ్మింగ్ పూల్ నుంచి బుధవారపేట, జొహరాపురం వరకు కేసీ కాలువను శుభ్రం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. నగర ప్రజలు కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని కమిషనర్ హరినాథ్‌రెడ్డి కోరారు.

కేసీ కాలువలో ప్రీ ఆపరేషన్

నగర పరిధిలోని కేసీ కాలువలో శనివారం ప్రీ ఆపరేషన్ నిర్వహించినట్లు మున్సిపల్ కమిషనర్ హరినాథరెడ్డి తెలిపారు. ఈ మేరకు నగరంలోని కేసీలో రెండు కిలోమీటర్ల మేర బీటీఐ పౌడర్ పిచికారి చేయించామన్నారు. దీని ద్వారా కాలువలో నిల్వ ఉన్న నీటితో బ్యాక్టీరియా, దోమల లార్వా నశిస్తుందని ఆయన తెలిపారు. ఆదివారం స్వచ్ఛ కర్నూలు కార్యక్రమంలో పాల్గొనేవారికి అంటువ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా బీటీఐ పౌడర్ చల్లించామన్నారు.

కాలువలో వ్యర్థాల తొలగింపు కార్యక్రమం పూర్తయిన వెంటనే పోస్టు ఆపరేషన్ నిర్వహించి దుర్గంధం రాకుండా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ తెలిపారు.

సదస్సులో కేవీ సుబ్బారెడ్డి విద్యార్థి,ఉపాధ్యాయ బృందం

కర్నూలు(న్యూసిటీ): రాష్ట్ర రాజధాని అమరావతిలో జరుగుతున్న పార్మోరియం-2017 జాతీయ సదస్సులో నగరంలోని కేవీ సుబ్బారెడ్డి ఫార్మసీ కళాశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ బద్రీనాథ్ తెలిపారు. క్లినిక్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ సదస్సులో కళాశాలకు చెందిన 28 ఫార్మసీ విద్యార్థులతో పాటు ఇద్దరు ఉపాధ్యాయులు పాల్గొన్నారని ఆయన తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొనడం పట్ల ఛైర్మన్ డాక్టర్ కేవీ.సుబ్బారెడ్డి, కరస్పాండెంట్ విజయలక్ష్మి హర్షం వ్యక్తం చేశారు.

'సర్వసభ్య సమావేశాన్ని స్వాగతిస్తున్నాం'

కర్నూలు(న్యూసిటీ): ప్రగతి మహిళా పరస్పర సహకార సంఘం బాధితులకు న్యాయం జరగాలంటే సర్వసభ్య సమావేశం నిర్వహిస్తామని ప్రస్తుత సీఈవో షకీలా చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని సంఘం మాజీ సీఈవో చాంద్‌బాషా తెలిపారు. ఈ మేరకు శనివారం నగరంలోని మయూరి హోమ్స్ తన నివాసంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సర్వసభ్య సమావేశం నిర్వహించేందుకు ప్రస్తుత సీఈవో, డైరెక్టర్లు ఒప్పుకోవడం శుభపరిణామమన్నారు. చట్టం ప్రకారం సర్వసభ్య సమావేశానికి హాజరుకావాల్సిన సభ్యులు, డైరెక్టర్లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

మరణానంతరం నేత్రదానం

కర్నూలు(హాస్పిటల్): కోవెలకుంట్ల మండలం చిన్న కొప్పర్ల గ్రామానికి చెందిన ఎం. చంద్రశేఖర్(45) రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వాసుపత్రికి వచ్చారు. తలకు బలమైన గాయం కావటంతో శనివారం ఉదయం చికిత్స పొందుతూ మరణించారు. ఉదయం 10 గంటలకు జిల్లా అంధత్వ నివారణ సంఘం ఆధ్వర్యంలో టెక్నీషియన్ బంధువులను ఒప్పించి నేత్రాల దానం చేశారు. సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ చేతుల మీదుగా సేకరించిన కళ్లను టెక్నీషియన్‌కు అందజేశారు. కార్యక్రమంలో కంటి వైద్యులు డాక్టర్ కె.అంజనేయులు, సీఎస్ఆర్ఎంవో డాక్టర్ శ్రీరాములు పాల్గొన్నారు.

తవ్వారు.. వదిలేశారు..

● ఏడాది గడిచినా మరమ్మతులకు దిక్కులేదు
● ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు
● పట్టించుకోని సంబంధిత అధికారులు



పైప్‌లైన్ కోసం తవ్వి వదిలేసిన గుంతలు



ఇళ్లమధ్యలోనే పేరుకుపోయిన చెత్తా చెదారం

కర్నూలు(న్యూసిటీ): నగరంలోని బుధవారపేట నుంచి మాంటిస్సోరి పాఠశాలకు వెళ్లే రహదారిలో బైబిల్ మిషన్ చర్చి పక్క సందులో గత ఏడాది పైప్‌లైన్ నిర్మాణం కోసం తవ్విన గుం తలు ఇంతవరకు పూడ్చలేదు. సంబంధిత అధికారులు కనీసం మరమ్మతు కూడా చేయకుండా అలాగే వదిలేశారు. అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థం కావడంలేదని కాలనీవాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఏడాది గడిచినా మరమ్మత్తులకు దిక్కులేదు

ఏడాది క్రితం గుంతలు తీసినా కూడా మరమ్మతుకు దిక్కులేకుండా పోయింది. ఈ విషయాన్ని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోకపోవడంతో చివరికి కాలనీ వాసులే శ్రమదానం చేసుకుంటున్నారు.

ఇళ్ల మధ్యనే పేరుకుపోయిన చెత్తా..

ఇళ్ల మధ్యనే చెత్తా..చెదారం పేరుకుపోయినా దానిని తొలగించేనాథుడే కరువయ్యారని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో చిన్నపాటి వర్షం పడినా చెత్తాచెదారం నుంచి తీవ్రదుర్గంధం వెదజల్లుతోందని, దానినుంచి క్రిమికీటకాలు, విషపురుగులు వస్తున్నాయని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందిగా ఉంది.



కాలనీలోకి వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంది. బయటనుంచి వ్యక్తులు తమ కాలనీలోకి రావాలంటే భయపడుతున్నారు. ఎక్కడ గుంతలో వాహనం ఇరుక్కుని కిందపడతామోనన్న భయం ఎక్కువగాఉంది. ఇటీవల కొందరు గుంతలో వాహనం ఇరుక్కుని కిందపడి దెబ్బలు కూడా తగిలించుకున్నారు.

\- శంకర్, స్థానికుడు

మట్టితోలుకుని సర్దుబాటు చేసుకుంటున్నాము..



అధికారులు ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో ఇబ్బందిగా ఉంది. దీంతో చందాలు వసూలు చేసి ట్రాక్టరుతో తోలుకుని గుంతలు పూడ్చుకుని సర్దుబాటు చేసుకుంటున్నాము. అయినా కూడా మున్సిపల్ సిబ్బంది మా కాలనీ వైపు కన్నెత్తి కూడా చూడటంలేదు.

\- లక్ష్మిదేవి

చెత్తను తొలగించడంలేదు...



కాలనీలో ఎప్పుడు చెత్తను తొలగిస్తారో అర్థం కావడంలేదు. వర్షాకాలం ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలి.

\- అరుణ, స్థానికురాలు

ప్రధాన ద్వారం వద్ద అపరిశుభ్రత

చిన్నవ్యాపారులపై సూపరింటెండెంట్ ఆగ్రహం

కర్నూలు(హాస్పిటల్): కర్నూలు పెద్దాసుపత్రి ప్రధాన ద్వారాల వద్ద అపరిశుభ్రత ఉండటంతో సూపరింటెండెంట్ డాక్టర్ పి.చంద్రశేఖర్ చిన్నవ్యాపారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం సూపరింటెండెంట్, సీఎస్ఆర్ఎంవో ఆసుపత్రి బయట ఉన్న చిన్న వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేవారు. చిన్న వ్యాపారుల సంఘం టెంకాయ కృష్ణతో ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడారు. ఆసుపత్రి వల్ల చిన్న వ్యాపారులు లబ్ధిపొందుతున్నారని, మీరు కూడా అభివృద్ధికి సహకరించాలని కోరారు. ప్రధాన ద్వారానికి గ్రానెట్ రాయి వేయిస్తున్నామని, అక్కడ పండ్ల వ్యాపారులను తమ వ్యాపారాలను కొనసాగించటాన్ని నిరాకరించినట్లు తెలిపారు. త్వరలో పార్కింగ్‌కు టెండర్లు నిర్వహిస్తామన్నారు.



చిన్న వ్యాపారులతో చర్చిస్తున్న సూపరింటెండెంట్

'మహాసభలను జయప్రదం చేయండి'

కర్నూలు(న్యూసిటీ): జోన్‌లో 20వ తేదీన జరిగే ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని కార్మిక సంఘం జిల్లా బాధ్యులు పి.ప్రభాకర్, జిల్లా అధ్యక్షుడు చిన్నరహిమాన్ తెలిపారు. శనివారం ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వాన్ని ఎదుర్కొనేందుకు చురుకైన నాయకత్వాన్ని ఎన్నుకునేందుకే మహాసభలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. సమావేశంలో సంఘం నగర కార్యదర్శి నరసింహుడు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభాకర్

లంబాడీ లడాయి భవిష్యత్ కార్యాచరణ

కర్నూలు(న్యూసిటీ): తెలుగు దేశం ప్రభుత్వం గిరిజన లంబాడీలకు రాష్ట్రంలో జీవించే భరోసా కల్పించాలనే డిమాండ్లతో లంబాడీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో లంబాడీ లడాయి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు ఆ సమితి రాష్ట్ర నాయకుడు కైలాష్‌నాయక్ తెలిపారు. శనివారం సమితి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 13, 14 తేదీల్లో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

భాష్యంలో ఘనంగా స్వాగతోత్సవం



డాన్స్ చేస్తున్న విద్యార్థులు

కర్నూలు(ఎడ్యుకేషన్): డాక్టర్స్ కాలనీలోని భాష్యం పాఠశాలలో శనివారం స్వాగతోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కల్లూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీరాములు మాట్లాడుతూ విద్యార్థులు నైతిక విలువలు తెలుసుకొని గురువుల ను, తల్లి దండ్రులను గౌరవించాలని సూచించారు. పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్ మాట్లాడుతూ ఫ్రెషర్స్‌డే వేడుకలు నూతన విద్యార్థుల కోసమేనని అన్నారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి అనిల్ కుమార్, లిటిల్ చాంప్స్ ఇన్‌చార్జి మాధవీలత, వరలక్ష్మి పాల్గొన్నారు.

'బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని కాపాడింది టీడీపీనే'

కర్నూలు(సి.క్యాంప్): బ్రాహ్మణుల ఆత్మగౌరవాన్ని కాపాడింది తెలుగు దేశం పార్టీనే అని ఏపీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా కో-ఆర్డినేటర్ సముద్రాల హనుమంతరావు అన్నారు. శనివారం స్థానిక బ్రాహ్మణ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంటూరులో బ్రాహ్మణుడికి అన్యాయం జరిగిన విషయం ఎన్నికల ముందు వైసీపీ నాయకులకు కనపడిందా... అని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ పాలనలో 50 వేల మంది బ్రాహ్మణులు వివిధ పథకాల ద్వారా లబ్ధిపొందిన విషయం ప్రతి బ్రాహ్మణుడు గుర్తించుకోవాలన్నారు. బ్రాహ్మణులకు మేలు చేసిన టీడీపీకి బ్రాహ్మణుల ఆశీస్సులు ఎప్పుడూ ఉంటాయన్నారు. సమావేశంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మనోహర్‌రావు, దుర్గాప్రసాద్, శ్రీదేవి, ఆనందరావు, మల్లికార్జునరావు, వాణి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సముద్రాల హనుమంతరెడ్డి

'క్రీడాకారులకు దుస్తుల పంపిణీ'



దుస్తులు అందజేస్తున్న ఉదయ్‌కుమార్, ప్రిన్సిపాల్

కర్నూలు(స్పోర్ట్స్): స్థానిక సిల్వర్‌జూబ్లీ కళాశాల ఆవరణలో జిల్లా స్థాయి వాలీబాల్ జట్లకు క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సెన్సార్ బోర్డు మెంబరు సభ్యులు ఉదయ్‌భాస్కర్ పాల్గొని వాలీబాల్ క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం సాధన వల్ల ఫలితం సులభమవుతుందన్నారు. కార్యక్రమంలో సిల్వర్‌జూబ్లీ కళాశాల డాక్టర్ అబ్దుల్ ఖాదర్, కళాశాల వ్యాయామ అధ్యాపకులు డాక్టర్ కళ్యాణ్‌కుమార్, కోచ్ రవికుమార్, డీఎస్‌ఏ కోచ్ భూపతిరావు పాల్గొన్నారు.

'పత్తిలో గులాబీ రంగు పురుగు నివారించాలి'

కర్నూలు(అగ్రికల్చర్): జిల్లాలో బీటీ, నాన్‌బీటీ పత్తి పంటకు వ్యాపించిన గులాబీ రంగు పురుగు నివారణకు వెంటనే చర్యలు చేపట్టాలని కర్నూలు మండల వ్యవసాయాధికారి అశోక్ కుమార్ రెడ్డి రైతులకు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం ఈ పురుగు పత్తి పంటలో ప్రాథమిక ధశలో ఉందని ఈ సమయంలో రైతులు జాగ్రత్త తమ సూచనల మేరకు పత్తి పంటను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీటీ పత్తి చుట్టూ 5 వరుసల్లో నాన్‌బీటీ పత్తి విత్తనాలు విధిగా విత్తుకోవాలన్నారు. గడ్డిపూలు ఉన్నట్లు తేలితే వెంటనే సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.

అంధకారంలో పంచాయతీలు.. అల్లాడుతున్న జనాలు

సి.బెళగల్: మండలంలోని పలు పంచాయతీలు అంధకారంలో మగ్గుతున్నాయి. అయినా పంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదని మండల పరిధిలోని చింతమాను పల్లె, ఎనగండ్ల, కంబందహాల్, కొత్తకోట, సింగవరం, ఈర్ల దిన్నె, కొండాపురం గ్రామస్థులు వాపోతున్నారు. గత ఆరు నెలల నుంచి ఆయా పంచాయతీలు అంధకారంలో మగ్గుతున్నాయని మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకునే నాథుడు కరువయ్యారన్నారు. ఉన్నతాధికారులు చొరవ తీసుకొని ఆయా గ్రామ పంచాయతీలకు వీధి దీపాలు వేయించాలని కోరారు.

పారదర్శకతను పెంచేందుకే వర్క్‌ఫైల్: ఏపీడీ


సమావేశంలో మాట్లాడుతున్న ఏపీడీ ఈరన్న

ఓర్వకల్లు: మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకతను పెంచాలన్న ఉద్దేశంతో వర్క్‌ఫైల్ అనివార్య నివేదికను ప్రతి పనికి తయారు చేయాలని డ్వామా ఏపీడీ ఈరన్న సూచించారు. శనివారం ఓర్వకల్లులోని పీఎల్ఆర్‌సీ కేంద్రంలో ఓర్వకల్లు, పాణ్యం, గడివేముల, కల్లూరు, కర్నూలు, బేతంచెర్ల, వెల్దుర్తి మండలాలకు చెందిన ఉపాధి సిబ్బందికి పని వారిగా నివేదిక నిర్వహణ అనే అంశంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. పీఎల్ఆర్‌సీ కోర్సు డైరెక్టర్ నాగ ఎరమల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులకు ఏపీడీ ఈరన్న హాజరై మాట్లాడుతూ కేంద్ర గ్రామాభివృద్ధి శాఖ న్యూఢిల్లీలో వారి సూచనల మేరకు ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టే ప్రతిపనికి పని వారీగా నివేదికలు తప్పనిసరిగా సిద్ధం చేయాలన్నారు. మండల స్థాయిలో నివేదికలు తయారు చేయాల్సిన బాధ్యత మండల స్థాయి సిబ్బందిదే అన్నారు. ఈ కార్యక్రమంలో పాణ్యం ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు శిక్షకులుగా ఏపీవో శేషన్న, ఈసీ చరణ్‌కుమార్ వ్యవహరించారు. ఉపాధి హామీ పథకం ఏపీవోలు, వీసీలు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, సీనియర్ మేట్లు పాల్గొన్నారు.

పశుగ్రాస క్షేత్రాలను సద్వినియోగం చేసుకోవాలి

ఏపీఎం శ్రీనివాసగౌడ్



గూడూరు: ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఊరూరా పశుగ్రా క్షేత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం శ్రీనివాసగౌడ్ అన్నారు. శనివారం మండలంలోని కె.నాగలాపురం, పెంచికలపాడు గ్రామాల్లో పర్యటించి పశుగ్రాస క్షేత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరు మండలంలో వంద ఎకరాల్లో పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. అందుకు రైతులు కూడా ముందుకు రావడం హర్షణీయమన్నారు. రాబోయే రోజుల్లో రైతాంగానికి పశుగ్రాస కొరత రాకుండా ఉండేందుకుగాను ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగానే పశుగ్రాస క్షేత్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు.

‘ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోండి’


కాల్వను శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులు

కోడుమూరు: సీజన్ వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని పంచాయతీ ఈవో ప్రకాష్‌రావు ప్రజలను కోరారు. శనివారం కొత్తబస్టాండ్, బీసీ కాలనీ తదితర ప్రాంత్రాల్లో కాల్వలను శుభ్రం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు చెత్తాచెదారాన్ని కాల్వలో వేయకూడదన్నారు. చెత్త సేకరణ కోసం తిరిగే ఆటోలు, ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెత్తకుండీల్లో మాత్రమే వేయాలని చెప్పారు. ఇందుకు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

‘పురుగు మందుల వాడకంపై అప్రమత్తంగా ఉండాలి’


పురుగు మందుల షాపులో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏవో

కల్లూరు: రైతులు పురుగు మందుల వాడకంపై అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్ తెలిపారు. శనివారం జిల్లా సంయుక్త సంచాలకుల ఆదేశాల మేరకు ఆయన ఉల్లిందకొండ, కొంగనపాడు, చిన్నటేకూరు, పందిపాడు గ్రామాల్లో పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీలర్లు నిబంధనలను అతిక్రమించి క్రయ విక్రయాలు జరిపినట్లు తమ దృష్టికి వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మండలంలో ఎవరైనా అనుమతి లేని పురుగు మందులు అమ్ముతుంటే రైతులు ఫిర్యాదు చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. గ్రామాల్లో మందుల షాపుల రికార్డులు తనిఖీ చేశారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్

కోడుమూరు(రూరల్): మండలంలోని గోరంట్ల హంద్రీనది వద్ద పేకాట ఆడుతున్న ఆరుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ మహేశ్ కుమార్ తెలిపారు. స్థానిక హంద్రీ నది వద్ద కంపచెట్లలో పేకాట ఆడుతున్నట్లు అందిన సమాచారం మేరకు దాడి నిర్వహించామని పేర్కొన్నారు. వారి వద్ద నుంచి రూ. 3,800 స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. పేకాటరాయుళ్లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు తెలిపారు.

కన్నుల పండువగా సంతాన నాగదేవత ప్రభోత్సవం



సంతాన నాగదేవత ప్రభోత్సవం దృశ్యం, సంతాన నాగదేవత

గూడూరు: శ్రావణ శనివారం గూడూరు పట్టణంలో సంతాన నాగదేవత ప్రభోత్సవ కార్యక్రమం అశేష భక్తజనుల మధ్య కన్నుల పండువగా సాగింది. శనివారం గూడూరు పట్టణంలోని ఎమ్మిగనూరు రహదారిలో ఉన్న సంతాన నాగదేవత ఆలయంలో పవిత్ర పూజా కార్యక్రమాలను భక్తులు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమార్చన, మంగళహారతి పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం అమ్మవారి ప్రభోత్సవ కార్యక్రమం భక్తజనుల మధ్య ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆంజనేయస్వామి ఆలయం వరకు అమ్మవారి ప్రభోత్సవం నిర్వహించి తిరిగి అమ్మవారి ఆలయం వరకు కొనసాగింది. అమ్మవారి ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. భజన కార్యక్రమం నిర్వహించారు. అలాగే అన్నదానం చేశారు.

‘హక్కులను కాపాడుకుందాం’



మాట్లాడుతున్న మానవ హక్కుల వేదిక నాయకుడు

కోడుమూరు: ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కుల కాపాడేందుకే మానవ హక్కుల వేదిక ఉందని రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శివనాగేశ్వరరావు అన్నారు. స్థానిక యూత్ రిక్రియేషన్‌లో శనివారం మానవ హక్కుల వేదిక ఏడో మహాసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతోన్మాద శక్తులు దేశంలో సృష్టిస్తున్న ఆగడాలు, దౌర్జన్యాల గూర్చి ఆయన వివరించారు. మతం, గోవధ నిషేధం అంటూ కొంత మంది దేశంలో ఆరాచకం సృష్టిస్తున్నారని తెలిపారు. చట్టాలను తుంగలోకి తొక్కే ప్రయత్నం చేసేవారిని హెచ్‌ఆర్ఎఫ్ ప్రశ్నిస్తుందని, చట్టాలపై ప్రజల్లో అవగాహన తీసుకరావాలని ఆయన పిలుపు నిచ్చారు. సమావేశం అనంతరం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఉరుకుందప్ప, ఉపాధ్యక్షులుగా శ్రీనివాసులు, సూగూరప్ప, కారప్ప, ప్రధాన కార్యదర్శిగా దేవేంద్ర బాబు, కార్యదర్శులుగా శివశంకర్, మనోహర్, సూర్యనారాయణ, కార్యవర్గ సభ్యులుగా నాసీర్, రషీద్, దామోదర్, రామచంద్ర, హేమంత్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్ఎఫ్ నాయకుడు క్రిష్ణ, స్థానిక సీపీఎం నాయకుడు సోమన్న, మోహన్, యూటీఎఫ్ నాయకుడు నీలకంఠ, ఎమ్మార్పీఎస్ నాయకుడు దయాకర్, ఆవాజ్ కమిటీ నాయకుడు షాకీర్, రాయలసీమ ఉద్యమకారుడు క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఐఎస్‌ఎఫ్ 82వ వార్షికోత్సవం


జెండాను ఆవిష్కరిస్తున్న శివశంకర్

కోడుమూరు: ఏఐఎస్‌ఎఫ్ 82వ వార్షికోత్సవ వేడుకలు స్థానిక బీసీ బాలుర సంక్షేమ హాస్టల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శివశంకర్ హాజరై జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో కూడా ఏఐఎస్‌ఎఫ్ కీలక పాత్ర పోషించిందన్నారు. విద్య, విద్యార్థుల సమస్యలపై అనేక పోరాటాలు చేసి విజయం సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాలూకా కార్యదర్శి మధు, నాయకులు విజయ్, సురేంద్ర, రంగస్వామి, రవితేజ, విద్యార్థులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు: ఎస్ఐ



కేసు రాస్తున్న ఎస్ఐ శ్రీనివాసులు

సి.బెళగల్: ఆటో డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని ఎస్ఐ శ్రీనివాసులు హెచ్చరించారు. కెపాసిటీకి మించి మనుషులను ఎక్కించుకుంటే లైసెన్స్ రద్దుచేయడంతో పాటు జరిమానా విధిస్తామని పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని ఎనగండ్ల క్రాస్‌రోడ్డు సమీపంలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఐ శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అధిక శాతం వాహనదారులు లైసెన్స్, హెల్మెట్ లేకుండా నడుపుతున్నారన్నారు. ప్రత్యేక అవగాహన సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది ఉన్నారు.

తొమ్మిది మందిపై బైండోవర్ కేసు

పెద్దకడుబూరు: మండల పరిధిలోని హెచ్.మురవణి, కంబళదిన్నె, జాలవాడీ, కంపాడు, ముచ్చుగిరి గ్రామాలకు చెందిన తొమ్మిది మందిపై బైండోవర్ కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శివాంజిల్ శనివారం విలేఖర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్నట్లు సమాచారం రావడంతో అదుపులోకి తీసుకున్నామన్నారు. హెచ్. మురవణికి చెందిన బోయ మల్లేష్, సత్యన్న, ఉసేని, రఘువీర, నాగమ్మ, కంబళదిన్నెకు చెందిన బోయ నరసమ్మ, జాలవాడీకి చెందిన వడ్డె శ్రీనివాసులు, కంపాడుకు చెందిన బోయ గంగన్న, ముచ్చుగిరిక చెందిన ఈడిగ లక్ష్మన్నను అదుపులోకి తీసుకోని తహసీల్దార్ నాగరాజు ముందు హాజరు పరిచి, బైండవోర్ కేసు నమోదు చేసి ఎస్ఐ తెలిపారు.

ఆధార్ పేరుతో దోపిడీ..

- నమోదు కోసం రూ.120 వసూలు
- నిర్వాహకుల ఇష్టారాజ్యం
- ఆవేదన చెందుతున్న లబ్ధిదారులు

కోసిగి రూరల్: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆధార్ కేంద్రాలను ఏర్పాటు చేసింది. నమోదు అనంతరం వాటిని ప్రైవేటు వ్యక్తులకు అప్పగించింది. నేడు ఆధార్ లేనిదే పనిజరగని పరిస్థితి నెలకొంది. గ్యాస్ సిలిండర్ దగ్గరి నుంచి కరెంటు సఫరా, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యార్థులకు పాఠశాలలో అడ్మిషన్లు, చివరకు ప్రైవేటు ఉద్యోగంలో చేరాలన్నా ఆధార్ కార్డు ఉండాలి. కొత్త ఆదార్‌కార్డు కావాలనుకునే వ్యక్తి ఎటువంటి రుసుం చెల్లించనవసరం లేదు. పూర్తిగా ఉచితం. చిరునామా మార్పు కొరకు అప్‌లోడ్ కాని పక్షంలో రూ.25 నగదు చెల్లించాలి. అయితే ఆధార్ కేంద్రం నిర్వాహకులు ఏకంగా రూ.150 వరకు వసూలు చేస్తున్నట్లు బాధితులు ఆరోపిస్తున్నారు. కోసిగి, పెద్దకడుబూరు, కౌతాళం, మంత్రాలయం మండలాల్లో నిర్వాహకులు లబ్ధిదారుల అవసరాన్ని బట్టి రూ.200వరకు డిమాండ్ చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

కమీషన్లు రాలేదన్న సాకుతో ఆధార్ నిర్వాహకులు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. రోజుకు 30కార్డులు నమోదు చేసినా ఇప్పటి వరకు దాదాపు లక్షల రూపాయాలు ప్రజల నుంచి దోచుకున్నారు. ఇంత జరుగుతున్నా అధికారులు తనిఖీలు చేసిన దాఖాలాలు లేవు.



కోసిగిలోని ఆధార్ కేంద్రం

ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని వైనం..

ఆధార్ సెంటర్ నిర్వాహకులపై లబ్దిదారులు చాలాసార్లు అధికారులకు ఫిర్యాదులు చేశారు. అయినా వారు స్పందించటం లేదని లబ్దిదారులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ఆధార్ కేంద్రాలపై నిఘా ఉంచి అధిక మొత్తం వసూలు చేయకుండా చూడాలని కోరుతున్నారు.

రూ. 120ఇచ్చాను



ఆధార్ నమోదు కోసం బెంగుళూరు నుంచి వచ్చాను. ఇక్కడి నిర్వాహకుడు డిమాండ్ చేయటంతో రూ.120 చెల్లించాను. **- దాసరి లక్ష్మీ, కోసిగి**

కేసు నమోదు చేస్తాం



ఆధార్‌కార్డు నిర్వాహకులు కొత్తగా ఆధార్ నమోదు చేసుకునే వారికి ఉచిత సేవ చేయాలి. డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవు. గతంలో ఫిర్యాదులు వచ్చినపుడు హెచ్చరించాం. ఇలాంటి సమస్య మళ్లీ పునరావృతమైతే కేసు నమోదు చేసి సెంటర్‌ను సీజ్ చేస్తాం. **- రజనీకాంత్‌రెడ్డి, డీటీ, కోసిగి**

తాగునీటి పైప్‌లైన్‌కు లీకేజీ


వృథాగా పోతున్న తాగునీరు

మంత్రాలయం రూరల్: మండల పరిధిలోని చెట్నపల్లి గ్రామంలో తుంగభద్ర నది వద్ద ఏర్పాటు చేసిన తాగునీటి పైపులైన్‌కు లీకేజీ ఏర్పడి తాగునీరు వృథా అవుతోంది. ఏఎన్‌పీ స్కీమ్ ద్వారా గ్రామానికి నీరు సరఫరా కావాల్సి ఉంది. అయితే గుర్తు తెలియని వ్యక్తులు పైపులైన్లను రంధ్రాలు పెట్టడంతో తాగునీరు వృథా అవుతోందని గ్రామ పెద్దలు వెంకటేష్ ఆరోపించారు. ఇప్పటికి మూడుసార్లు ఇలా జరిగిందని అధికారులు స్పందించి పైపులైన్‌కు మరమ్మతులు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కళాశాలలో ఆటల పోటీలు


ఆటలు అడుతున్న విద్యార్థినులు

కోసిగి రూరల్ : స్థానిక నారాయణ జూనియర్, డిగ్రీ కళాశాలలో శనివారం పంద్రాగస్టును పురస్కరించుకోని విద్యార్థిని, విద్యార్థులకు కబడ్డీ, త్రో బాల్, క్రికెట్ వ్యాసరచన పోటీలు, వక్తృత్వ పోటీలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ ఉసేనయ్య, ఇన్‌చార్జీ ప్రిన్సిపాల్ చౌడప్ప తెలిపారు. విజేతలకు పంద్రాగస్టు రోజున బహుమతులు అందజేస్తామని తెలిపారు.

'నదీ తీరంలో అప్రమత్తంగా ఉండాలి'


నదిని పరిశీలిస్తున్న సీఐ, ఎస్ఐ

మంత్రాలయం: తుంగభద్ర నదిలో స్నానం చేసేందుకు వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని సీఐ రాము, ఎస్ఐ శ్రీనివాస నాయక్ హెచ్చరించారు. శనివారం వారు నదితీరంలో నీటి ప్రవాహాన్ని పరిశీలించారు. ఎగువన కురిసిన వర్షాలతో నదికి వరద నీరు వచ్చి చేరుతుందని, ఆదివారం ఉదయం లోపుల మంత్రాలయానికి చేరుతుందన్నారు. నదిలో స్నానం చేసేందుకు వెళ్లే భక్తులు అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. నదితీర గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరో రెండు రోజుల్లో తుంగభద్ర నదికి డ్యామ్ నుంచి నీరు విడుదల చేస్తారని తెలిపారు.

'విద్యార్థుల కోసం అలుపెరగని పోరాటం'


కోసిగిలో ఏఐఎస్ఎఫ్ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మంత్రాలయం/కోసిగి/కౌతాళం: విద్యార్థుల సమస్య పరిష్కారానికి ఏఐఎస్ఎఫ్ అలుపెరగని పోరాటం చేస్తోందని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్ అన్నారు. శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ అ జాలవాడీ బాషా, యల్లప్ప, థామస్‌లు పాల్గొన్నారు.

కోసిగిలో..

యువతకు ఉపాధి కల్పించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకుడు నరసింహులు అన్నారు. శనివారం కోసిగిలో ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. ఏళ్లు గడుస్తున్నా విద్యా వ్యవస్థను మెరుగు పరచడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. పాఠశాలలు, హాస్టళ్లలో మౌలిక వసతులు కల్పించడం లేదన్నారు.

కౌతాళంలో..

విద్య ప్రైవేటీకరణను అడ్డుకుంటామని విద్యావ్యవస్థను కాపాడుకునేందుకు నిరంతరం పోరాటాలు చేస్తామని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వెంకటేష్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన కౌతాళంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏఐఎస్ఎఫ్ 82వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండాను ఆవిష్కరించారు. కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని టీడీపీ ప్రభుత్వాలు విద్యా వ్యతిరేఖ విధానాలను విడనాడలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులను కల్పించడంతో పాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలన్నారు. బాషా, మహబూబ్, థామస్, వీరేష్ పాల్గొన్నారు.

'రైతులకు రుణాలు ఇవ్వాలి'

కోసిగి: ఆర్‌జీబీ, స్టేట్ బ్యాంకులకు రుణం కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు పంట రుణాలు ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి గోపాల్, సీపీఎం నాయకుడు రాముడు డిమాండ్ చేశారు. శనివారం కోసిగిలో విలేఖరులతో మాట్లాడుతూ రైతులు పంటలకు పెట్టుబడి పెట్టి అప్పుల పాలైయ్యారని, వర్షాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బ్యాంకు అధికారులు స్పందించి పాత రుణాలకు సంబంధం లేకుండా కొత్త రుణాలను ఇచ్చి రైతులను అదుకోవాలన్నారు. లేకుంటే బ్యాంకుల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

రూ. 4లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు

కోసిగి రూరల్: మండల పరిధిలోని దుద్ది గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామి దేవాలయం ముందు రూ.4 లక్షలతో శనివారం ప్రోక్లైన్‌తో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఈ దేవాలయం కొండపై ఉండటంతో కింద నుంచి గుడి వరకు మహాదేవప్ప, బసవ రాజు తాతల ఆధ్వర్యంలో రూ. 4లక్షలతో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతున్నట్లు వారు తెలిపారు. గ్రామస్తులు, ఆంజనేయస్వామి భక్తులు పాల్గొన్నారు.


ప్రొక్లెయిన్‌తో రోడ్డు వేస్తున్న దృశ్యం

' జాగ్రత్తలు పాటిస్తే గ్యాస్ ఆదా'



కుంతనహాల్‌లో అవగాహన కలిగిస్తున్న దృశ్యం

కౌతాళం: తగిన జాగ్రత్తలు పాటిస్తే గ్యాస్‌ను అదా చేయవచ్చునని ఇండియన్ గ్యాస్ డీలర్ బుడదొడ్డి తెలిపారు. శనివారం మండల పరిధిలోని కుంతనహాల్ గ్రామంలో గ్రామస్థులకు గ్యాస్ వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు దీపం పథకం కింద అర్హులైన వారందరికీ గ్యాస్ కనెక్షన్లను అందించామన్నారు. ప్రతి ఒక్కరు గ్యాస్ వినియోగంపై సరైన అవగాహన కలిగి ఉండాలన్నారు. తగిన చిట్కాలను పాటిస్తే ప్రమాదాలను నివారించుకోవడంతో పాటు గ్యాస్‌ను అదా చేయవచ్చునన్నారు.

బుడమలదొడ్డిలో పూజలు

కౌతాళం: మండల పరిధిలోని బుడమలదొడ్డిలో వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం భక్తుల సందడి నెలకొనింది. అర్చకులు స్వామికి సుప్రభాత సేవా, దీపారాధన, ఆకుపూజ, మహా గణరాధన, మహా మంగళహారతి వంటి పూజలను శాస్త్రబద్ధంగా నిర్వహించారు. భక్తులు త రలివచ్చి స్వామిని దర్శించుకొని మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం స్వామి రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. భక్తులకు నిర్వాహాకులు అన్నదానం ఏర్పాటు చేశారు. బుడమలదొడ్డితో పాటు కౌతాళం, ఎరిగేరి, అగసల దిన్నె గ్రామాల్లోను పూజలు నిర్వహించారు.

గిడ్డాంజినేయస్వామికి ప్రత్యేక పూజలు..

పెద్దకడుబూరు: శ్రావణమాసాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని తారాపురం గ్రామంలో వెలసిన గిడ్డాంజనేయ స్వామికి శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వాముల వారికి ఉదయం నుండే బిల్వార్చన, కుంకుమార్చన, పంచమృతాభిషేకం, ఆకుపూజ, మహా మంగళహారతి ప్రత్యేక పూజలు చేశారు. స్వాముల వారి దర్శనార్థం భక్తులు పెద్ద ఎత్తున తరలిరావడంతో ఆలయంలో సందడి నెలకొనింది. హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సాయంకాలం నుంచి ఆలయంలో భజనలు చేపట్టారు.

నది నీటిని రిజర్వాయర్లలోకి నింపాలి

కోసిగి: తుంగభద్ర నది నీటిని దుద్ది, మూగలదొడ్డి రిజర్వాయర్లలో నింపి రైతులకు సాగునీరందించాలని రైతు సంఘం నాయకులు నీలకంఠప్ప, లింగన్న, రాముడు, మల్లికార్జున పేర్కొన్నారు. శనివారం కోసిగిలో వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్డీఎస్ వద్ద తుంగభద్ర నదిలో నీళ్లు పుష్కలంగా ఉన్నాయని, రిజర్వాయర్లలోకి ఎత్తిపోయాలని డిమాండ్ చేశారు. ఏటా నదిలో నీళ్లు ఉన్నా సాగునీరందించడంలో అధికారులు విఫలమవుతున్నారన్నారు.

కారు, బైక్ ఢీ.. ముగ్గురికి గాయాలు

ఎమ్మిగనూరు టౌన్: కందనాతి గ్రామం వద్ద కారు, బైకు ఢీ కొనడంతో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. బనవాసి గ్రామానికి చెందిన నాగేంద్ర, జయలక్ష్మి, సాయికుమార్‌లై బైకు ఎమ్మిగనూరుకు వస్తుండగా ఎదురుగా వస్తున్న కారు వేగంగా వచ్చి ఢీ కొట్టింది. దీంతో వీరు గాయపడ్డారు.

విద్యార్థి సంఘాలు ఉద్యమాలకు సిద్ధంకావాలి: ఏఐఎస్ఎఫ్

నందికొట్కూరు రూరల్: ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణకు విద్యార్థి సంఘాలు ఉద్యమానికి సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రఘురామ్ కోరారు. సీపీఐ కార్యాలయంలో శనివారం ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేద విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు కుట్ర పన్నుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులు, పవన్‌కుమార్, రాజు, చరణ్, రవీంద్ర, మాజీ జిల్లా అధ్యక్షుడు వి.రఘురామమూర్తి పాల్గొన్నారు.

నీరు-ప్రగతితో కేసీకి పురోగతి

కాలువలో పూడికతీత పనులు చేపట్టిన అధికారులు

చివరి ఆయకట్టుకు చేరనున్న నీరు

నందికొట్కూరు రూరల్: ఎన్నో ఏళ్లుగా కేసీ కాలువలో పేరుకుపోయిన పూడికను నీరు-ప్రగతి పథకం కింద తొలగిస్తున్నారు. తూముల (స్లూయిస్‌లు) వద్ద పూడిక పేరుకపోవడంతో పంట కాలువలకు నీరు సరఫరా సక్రమంగా కావడం లేదు. దీంతో చివరి ఆయకట్టుకు నీరందక రైతులు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం నీరు-ప్రగతి కింద రూ.35లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ నిధులతో కేసీ కాలువ-2,3,4వ సాగునీటి సంఘాల పరిధిలో 56కి.మీ. నుంచి 114కి.మీ. వరకు పూడికను ఎక్స్‌కవేటర్లతో తొలగించారు. 1998లో కేసీ కాలువ ఆధునికీకరణ పనులను చేపట్టి సుంకేసుల నుంచి కడప జిల్లా వరకు 2లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నారు. ప్రస్తుతం 0 నుంచి 120కి.మీ. వరకు 60వేల ఎకరాలకు సాగు నీరు అందించాల్సి ఉండగా కాలువలో పూడిక పేరుకుపోవడం వల్ల 40వేల ఎకరాలకు మాత్రమే అందిస్తున్నారు. ఏడాదికేడాది నీటి విడుదలలో



కాలువలో వేసిన మట్టి కుప్పలు



కేసీ కాలువలో ఎక్స్‌కవేటర్‌తో పూడికను తొలగిస్తున్న దృశ్యం

కోత విధిస్తూ, అరకొరగా విడుదల చేస్తూ నిలిపి వేస్తున్నారు. దీంతో పంటలకు నీరందక ఎండిపోతున్నాయి. పంటలను కాపాడుకునేందుకు రైతులు కాలువలోని స్లూయిస్‌ల వద్ద మట్టిని అడ్డంగా పోసి ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని అందిస్తున్నారు. కేసీలో పూడిక తొలగిస్తే నీటిని సంరక్షించడంతోపాటు దిగువ ఆయకట్టుకు కూడ అందించే అవకాశం ఉందని ఇంజనీరింగ్ అధికారులు భావించారు. అల్లూరు వద్ద 56కి.మీ. నుంచి 91వ కి.మీ. వరకు రూ.30లక్షలతో సాగునీటి సంఘాల ఆధ్వర్యంలో పూడికమట్టిని తొలగించి కుప్పలుగా వేశారు. 91 నుంచి 114కి.మీ. వరకు రూ.5లక్షలతో పూడికమట్టిని తొలగిస్తున్నారు. మట్టి కుప్పలను కేసీలో నుంచి తొలగించి కాలువకు ఇరువైపులా కట్టపైన పోస్తున్నారు. పూడిక తీయడం వల్ల స్లూయిస్‌ల ద్వారా నేరుగా పంట కాలువల్లోకి పారుతుందని, చివరి ఆయకట్టు వరకు నీటిని అందించవచ్చని అధికారులు తెలిపారు. 20రోజులుగా పూడికను తొలగిస్తున్నారు. సుంకేసుల డ్యామ్‌కు వరద నీరు చేరుకున్న వెంటనే కేసీ కాలువకు నీటిని విడుదల చేసే అవకాశం ఉంది. దీంతో కాలువలో నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా మట్టిని తొలగించి శుభ్రం చేస్తున్నారు.

ఇష్టానుసారంగా

హంద్రీ నీవా కాలువ విస్తరణ పనులు: సీపీఐ

నందికొట్కూరు రూరల్: హంద్రీ నీవా కాలువ విస్తరణ పనులను కొలతలు పాటించకుండా ఇష్టానుసారంగా చేస్తున్నారని సీపీఐ జిల్లా కార్యదర్శి కె.రామాంజనేయులు ఆరోపించారు. శనివారం హంద్రీ నీవా కాలువ విస్తరణ పనులను జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, నాయకులు రంగనాయుడు, సుంకయ్య, రఘురామమూర్తి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకులు చెప్పిన విధంగానే విస్తరణ పనులు చేస్తున్నారని ఆరోపించారు. కాలువ వెడల్పు పనుల్లో సరైన కొలతలు ఎక్కడా లేవన్నారు. వేసవిలో ప్రారంభించకుండా ఖరీఫ్ ఆరంభంలో ప్రారంభించడం వల్ల కాలువకు నీటి విడుదల చేస్తే పనులు ఏ విధంగా చేస్తారని ఆయన ప్రశ్నించారు. జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొని పంటలు ఎండిపోతున్నాయని, జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



హంద్రీనీవా కాలువ విస్తరణ పనులను పరిశీలిస్తున్న సీపీఐ నాయకులు

'ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై అపోహలు వద్దు'



పట్టణంలో ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై అవగాహన కల్పిస్తున్నపోలీసులు

నందికొట్కూరు టౌన్: రాష్ట్ర ప్రభుత్వం దొంగతనాలు నివారించడానికి ప్రవేశపెట్టిన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై అపోహలు పడకుండా ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ లక్ష్మీనారాయణ అన్నారు. పట్టణంలో ఇంటింటికి తిరుగుతూ పోలీస్‌సిబ్బంది ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌పై ఇంటి యజమానులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సహకరిస్తే వారి స్మార్ట్‌ఫోన్‌ల్లో యాప్‌ను డౌన్ లోడ్ చేసి యాక్టివేట్ చేస్తున్నామన్నారు. పోలీసులకు సహకారం అందిస్తే దొంగతనాలు జరగకుండా పూర్తిగా అరికడతామన్నారు. ప్రజలు ఇంటికి తాళం వేయాల్సి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, తద్వారా రాత్రివేళల్లో సిబ్బందిని కాపాలా ఉంచుతామన్నారు. వ్యాపారులు, విలువైన వస్తువులు ఉన్నవారు తప్పనిసరిగా ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్‌ను యాక్టివేట్ చేసుకోవాలన్నారు.

జైన్ భూముల్లో కంది పంట సాగు

ఉద్యోగాల కోసం నిరుద్యోగులు ఎదురుచూపు

జూపాడుబంగ్లా: మండలంలోని తంగడంచలో జైన్ ఇరిగేషన్ పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వం 628ఎకరాల భూమిని అప్పగించింది. ఈ భూమిలో వివిధ రకాల పండ్ల మొక్కలను పెంచి రైతులకు ఇవ్వాల్సి ఉంది. ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమలను స్థాపించి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించాలి. అయితే జైన్ పరిశ్రమకు ఇచ్చిన భూముల్లో కొంత భూమిలో కందిపంట సాగు చేశారు. దీంతో పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు ఎప్పుడు ఇస్తారోనని రైతులు, గ్రామీణ యువత చర్చించుకుంటున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమ స్థాపనకు భూమి పూజ చేసి రెండు నెలలు కావస్తున్నా ఒక పరిశ్రమను కూడ స్థాపించేందుకు ఏర్పాట్లు జరగడం లేదని స్థానికులు చర్చించుకుంటున్నారు. పరిశ్రమలో చేపడుతున్న పనులు, ఉద్యోగాలకు స్థానిక గ్రామాలైన తంగడంచ, మండ్లెం, జూపాడుబంగ్లా, తాటిపాడు, భాస్కరాపురం గ్రామాల్లో ఎవరిని తీసుకోవడం లేదని నిరుద్యోగ యువకులు వాపోతున్నారు. పరిశ్రమలు ఎప్పుడు స్థాపిస్తారు, ఎప్పుడు ఉద్యోగాలు కల్పిస్తారు అన్న దానిపై జైన్ పరిశ్రమ అధికారులు, ప్రభుత్వ అధికారులు తెలపడం లేదని యువత పేర్కొంటున్నారు. ఉద్యోగాల కోసం దరఖాస్తులను ఎవరికీ ఇవ్వాలో స్పష్టత ఇవ్వకపోవడంతో జైన్ పరిశ్రమ సెక్యూరిటీ సిబ్బందికి ఇస్తున్నామని నిరుద్యోగ యువకు లు చెబుతున్నారు. ఇప్పటి వరకు 2వేలకు పైగా దరఖాస్తులను జైన్ పరిశ్రమ సెక్యూరి టీ సిబ్బందికి ఇచ్చినట్లు యువకులు తెలిపారు. అయితే జైన్ పరిశ్రమ అధికారులు మాత్రం ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అడిగితే ఉన్నతాధికారుల ప్రమేయం లేకుండా వివరాలు వెల్లడించమని తెలిపారు. పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు ఇస్తారా, భూముల్లో వ్యవసాయ ఆధారిత పంటలు సాగు చేసి అన్యాయం చేస్తారా అని యువత ఆవేదనకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించి జైన్ పరిశ్రమలో ఉద్యోగాల కోసం దరఖాస్తులు ఎక్కడ ఇవ్వాలో స్పష్టత ఇవ్వాలని, ఎప్పుడు ఉద్యోగాలు కల్పిస్తారో చెప్పాలని నిరుద్యోగ యువకులు కోరుతున్నారు.



సాగు చేసిన కంది పంట

నిరుపయోగంగా నాడెప్‌లు



సంకిరేణిపల్లెలో వృథాగా నాడెప్ గుంతలు

పగిడ్యాల: మండలంలోని సంకిరేణిపల్లె గ్రామంలో ఉపాధి పథకం కింద నిర్మించిన నాడెప్‌లు నిరుపయోగంగా మారాయి. గ్రామంలో దాదాపు 30 నాడెప్ నిర్మాణాలు చేపట్టారు. ఒక్కొక్క నాడెప్ నిర్మించుకున్న రైతులకు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.10వేలు చెల్లిస్తారు. రైతులు చెత్తచెదారం, పశువుల పేడను నాడెప్‌ల్లో వేసి సేంద్రియ ఎరువులను తయారు చేసేందుకుగాను అధికారులు నాడెప్ నిర్మాణాలు చేపట్టారు. అయితే రైతులకు అవగాహన లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. అధికారులు గ్రామాల్లో నాడెప్ ఫీట్లపై రైతులకు అవగాహన కల్పించి ఉపయోగంలోకి తీసుకుని రావాల్సిన అవసరం ఉంది.

'రేపు కృష్ణాష్టమి వేడుకలు'

నందికొట్కూరు రూరల్: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నట్లు మండల ధర్మప్రచారక్ నాగేంద్ర తెలిపారు. భక్తులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

అట్టహాసంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు



డ్యాన్స్ వేస్తున్న విద్యార్థినులు

నందికొట్కూరు టౌన్: పట్టణంలోని శ్రీనంది జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం చాముండి పంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల కరస్పాండెంట్ పుల్యాల రామచంద్రారెడ్డి, డైరెక్టర్లు సూది రెడ్డి శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ చదువును కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. సీనియర్లు జూనియర్ విద్యార్థులకు ఆదర్శవంతులుగా నిలవాలన్నారు. మొదటి సంవత్సరంలో సాధించిన విజ యాలను సీనియర్లు జూనియర్లకు తెలియజేయాలన్నారు. చదువులో చిన్నపాటి మెలకువలు పాటిస్తూ ఏకాగ్రతతో చదివితే ప్రతి ఒక్కరికి ర్యాంకుల పంట పండుతుం దన్నారు. అనంతరం విద్యార్థులు వేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరిం చాయి. ఈ కార్యక్రమంలో శ్రీనంది జూని యర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీకాంత్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీని గెలిపించండి'

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్ విజ్ఞప్తి చేశారు. శనివారం అయ్యప్పనగర్, మార్కెట్, రోజాకుంట, శ్రీనివాసనగర్, సంజీవనగర్, నాగులకుంట రోడ్డు, బైర్మల్ స్ట్రీట్, బస్టాండ్ ప్రాంతాల్లో అభ్యర్థి అబ్దుల్‌ఖాదర్, పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు పాదయాత్ర నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు జంగాగౌతమ్, రమణ, వాసు, పర్వేజ్, చింతలయ్య, సిద్దయ్య, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

'విప్లవం విజయవంతానికి కార్మిక వర్గం ముందుండాలి'

నంద్యాల టౌన్: విప్లవం విజయవంతం కావాలంటే కార్మిక వర్గం ముందుండాలని సీపీఎం జిల్లా నాయకుడు రమేష్‌కుమార్ అన్నారు. స్థానిక సీపీఎం కార్యాలయంలో రాజకీయ శిక్షణ తరగతులు రెండో రోజు కొనసాగాయి. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు కార్మికులు గుండెకాయ వంటివారని, ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. ప్రైవేటీకరణ వల్ల కార్మికులు దుర్భర స్థితిని ఎదుర్కొంటున్నారన్నారు. పార్టీని ప్రజలలోకి తీసుకొని వెళ్లడానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్మిక, కర్షక యువజన, మహిళా, విద్యార్థి రంగాల్లో ఉన్న వారికి సూత్రబద్ధమైన నిర్మాణం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో రామాంజనేయులు, మస్తాన్‌వలి, తోట మద్దులు, గౌసు, సద్దాం ఉసేన్, లక్ష్మణ్, శ్రీనివాసులు, సురేష్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న రమేష్‌కుమార్

ప్రైవేటు వ్యక్తులకు ప్రభుత్వ రేషన్ షాపు

దళిత కాలనీ నుంచి అనుమతి లేకుండా చౌక దుకాణం మార్పు ● కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఫలితం శూన్యం

పాణ్యం: అధికారుల అధికారాలు.. ఆదేశాలు రాజకీయాల ముందు నిరుపయోగంగా మారాయి. దీంతో అధికారులు ఉత్సవ విగ్రహాల్లా మారి కళ్లు మూసుకుంటున్నారు. జిల్లా కలెక్టర్‌కు సైతం 1100 ద్వారా ఫిర్యాదు చేసినా ఫలితం ఉండటం లేదు. దీంతో ప్రభుత్వ రేషన్ దుకాణం సయితం ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిపోయే దుస్థితి ఏర్పడింది. పాణ్యం మండలంలో 32 రేషన్ దుకాణాలు ఉన్నాయి. వీటిలో కౌలూరు రేషన్ షాపు డీలరు సాదు ఏసేపు 2016 నవంబర్ 23న హత్యకు గురయ్యాడు. ఖాళీ ఏర్పడిన ఈ షాపును బలపనూరు డీలర్లకు ఇన్‌చార్జి బాధ్యతలను అధికారులు అప్పజెప్పారు. కాగా 7 నెలల క్రితం అధికారుల అనుమతి లేకుండా ఎస్సీ కాలనీలో ఉండే ఈ షాపును దళితులకు దూరంగా ప్రధాన రహదారిపై ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేశారు. దీంతో ఎస్సీలు షాపు నుంచి సరుకులు తెచ్చుకోవడానికి ఇబ్బందులు పడుతున్నారు. షాపును గోనవరం -బలపనూరు ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేయడంతో వినియోగదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. అలాగే తొగర్చేడు రేషన్ షాపు యజమాని కందనూరి అనురాధ మూడు నెలల క్రితం నంద్యాలకు మకాం మార్చడంతో పాటు ప్రైవేటు వ్యక్తులకు రూ.20 వేలకు అమ్మినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ షాపును అధికారులు నిర్ణయించిన స్థలం నుంచి అగ్రవర్ణాల ఇళ్లల్లోకి మార్చినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. రాజకీయ పలుకుబడితో రేషన్ షాపులను ప్రైవేటు వ్యక్తులు తమ చేతుల్లోకి తీసుకోవడంతో వినియోగదారులు ఇబ్బందులకు గురవుతున్నారు.



ప్రైవేటు వ్యక్తి ఇంటి వద్ద సరుకుల కోసం వేచిఉన్న వినియోగదారులు

1100 ఫిర్యాదు నిరుపయోగం

రేషన్ షాపు స్థల మార్పుపై గ్రామస్థులు గత నెల 3వ తేదీన 1100కు ఫిర్యాదు చేయడంతో జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయినా ఇంత వరకు ఎటువంటి చర్యలు లేకపోగా స్థానిక రెవెన్యూ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు తెలిసింది.

దళిత కాలనీలోనే ఏర్పాటు చేయాలి: దేవదత్తు, మాలమహానాడు



కౌలూరులోని రేషన్ షాపును ప్రైవేటు వ్యక్తుల ఇళ్ల నుంచి ఎస్సీ కాలనీలోకి మార్చాలి. గతంలో పలుమార్లు తహసీల్దార్, ఆర్డీవో దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఫలితం లేదు. రెవెన్యూ అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారు. దీనిపై ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం.

రాయలసీమ వాదానికి ఓటు వేయండి: బైరెడ్డి

నంద్యాల టౌన్: రాయలసీమ వాదానికి ఓటు వేసి గెలిపించాలని రాయలసీమ పరిరక్షణ సమితి అధ్యక్షుడు బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఉప ఎన్నికలో భాగంగా పట్టణంలోని నడిగడ్డలో శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రచారం నిర్వహిస్తూ రాయలసీమ అన్యాయానికి గురవుతున్నదని, రాయలసీమను పరిరక్షించు కోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రాయలసీమ కరువు సీమగా మారడానికి పాలకుల నిర్లక్ష్యమే కారణమన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాయలసీమ అభివృద్ధిపై మాట్లాడటం లేదని విమర్శించారు. నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీలు డబ్బుల పంపిణీకి పోటీ పడుతున్నాయని, ఆ పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రచారంలో ఆర్‌పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రచారం నిర్వహిస్తున్న ఆర్‌పీఎస్ నాయకుడు బైరెడ్డి

నేడు ఆర్యవైశ్యుల ఆత్మీయ సభ.. హాజరవుతున్న ప్రముఖులు

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల నేపథ్యంలో టీడీపీకి మద్దతుగా ఆర్యవైశ్యుల ఆత్మీయ సభను ఆదివారం స్థానిక వివేకానంద ఆడిటోరియంలో నిర్వహిస్తున్నట్లు టీడీపీ ఆర్యవైశ్య విభాగం నాయకుడు సముద్రాల సూరయ్య తెలిపారు. ఈ సభకు రాజ్యసభ సభ్యుడు టీజీ వెంకటేష్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర మంత్రులు కాల్వ శ్రీనివాసులు, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, భూమా అఖిలప్రియ, టీడీపీ నంద్యాల నియోజకవర్గ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంగిశెట్టి విజయ్‌కుమార్ తదితరులు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభకు ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

టీడీపీ, వైసీపీకి చుక్కలు చూపిస్తున్నాం

పీసీసీ ఉపాధ్యక్షుడు తులసిరెడ్డి



మాట్లాడుతున్న తులసిరెడ్డి

నంద్యాల (ఎడ్యుకేషన్): నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ పార్టీలకు కాంగ్రెస్ పార్టీ గట్టిపోటీ ఇస్తుందని, ఆ పార్టీలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నామని మాజీ రాజ్యసభ సభ్యుడు, పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాలలోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బరిలోకి దిగి ద్విముఖ పోటీని, త్రిముఖ పోటీగా మార్చిందన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీని అపూర్వంగా ఆదరించడం శుభపరిణామమని అన్నారు. గెలుపు కోసం టీడీపీ, వైసీపీ పార్టీల ప్రధాన ప్రజాప్రతినిధులు, ద్వితీయ శ్రేణి నాయకులు నంద్యాలలోనే మకాం వేసి ప్రచారం నిర్వహించడం ఆయా పార్టీల ఓటమి భయానికి నిదర్శనంగా నిలిచిందన్నారు. మద్యం, డబ్బు ఏరులై పారుతోందని, దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టి సారించాలని ఆయన కోరారు. భూమా, శిల్పా కుటుంబాల నుంచి నంద్యాల నియోజకవర్గ ప్రజలు విముక్తి పొందాలని కోరుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు నియంత పాలన, జగన్ అపరిపక్వ రాజకీయాలతో జనం విసిగిపోయారని అన్నారు. ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి అబ్దుల్ ఖాదర్‌కు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రమణ, జిల్లా ప్రధాన కార్యదర్శి వాసు, జిల్లా అధికార ప్రతినిధి శీలం ఓబులేసు, మహిళా నాయకురాలు సుగుణమ్మ పాల్గొన్నారు.

'ఓటు వేసి ఆశీర్వదించండి'



ప్రచారం నిర్వహిస్తున్న శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి

నంద్యాల టౌన్: వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డికి ఓటువేసి గెలిపించాలని ఆయన కుమారుడు రవిచంద్రకిశోర్‌రెడ్డి, కోడలు నాగినిరెడ్డి శనివారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని 26,27 వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో రవిచంద్ర కిషోర్‌రెడ్డి మాట్లాడారు. శిల్పా సేవా సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని పేదలకు ఉపయోగపడే విధంగా సేవను అందించామని తెలిపారు. వైఎస్‌ఆర్ నగర్‌లో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చినట్లు తెలిపారు. శిల్పా కోడలు నాగినిరెడ్డి 19వ వార్డులో చైర్‌పర్సన్ దేశం సులోచనతో కలిసి ప్రచారం నిర్వహించారు.

ఘనంగా శ్రీకృష్ణష్టమి వేడుకలు



వేషధారణల్లో చిన్నారులు

నంద్యాల (ఎడ్యుకేషన్): శ్రీకృష్ణాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని నంద్యాలలోని చైతన్య విద్యాసంస్థల్లో ముందస్తు కృష్టాష్టమి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన వేషధారణ ఆకట్టుకున్నాయి. వివిధ విభాగాల్లో చిన్నారులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లు మనోరమ, వెంకటేశ్వర్లు, రఘునాథ్‌రెడ్డి, ఏజీఎం సురేష్, సహాయ ఏజీఎం ప్రశాంత్ పాల్గొన్నారు.



చిన్నారుల సందడి

నేడు చౌడేశ్వరి ఆలయంలో చండీయాగం

పత్తికొండ: పత్తికొండ చౌడేశ్వరీ ఆలయంలో ఆదివారం చండీయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు కుమార్, గోపాల్‌లు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం ప్రత్యేక పూజలు, 9 గంటలకు చండీయాగం, 11గంటలకు రాజ గోపుర కలశస్థాపనతో పాటు అమ్మవారికి పంచలోహ విగ్రహ ప్రాణప్రతిష్ఠ నిర్వహికార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం 1గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్దఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

విద్యారంగ పరిరక్షణకు పోరాటాలు: ఏఐఎస్ఎఫ్


పత్తికొండలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


దేవనకొండలో..

పత్తికొండటౌన్: పాలకుల వ్యతిరేక విధానాలతో ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం అవుతోందని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు కృష్ణయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సీపీఐ కార్యాలయ ఆవరణలో ఏఐఎస్ఎఫ్ పతాకాన్ని కృష్ణయ్య ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేట్‌పరం చేస్తే ఊరుకోమన్నారు. హాస్టళ్లను మూసివేస్తే పేద విద్యార్థులు చదువుకు దూరం కావాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కారుమంచి, సీపీఐ మండల కార్యదర్శి కారన్న, మధుసూదన్‌రెడ్డి, వెంకటరాముడు, ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి ఉపేంద్ర, నవీన్, రాజశేఖర్, విష్ణు, నాగేష్, విజయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జెండాను రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు నర్సారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సారావు, జిల్లా కార్యవర్గసభ్యులు జనార్దన్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల ఏఐఎస్ఎఫ్ నిరంతర పోరాటం చేస్తోందన్నారు. విద్యార్థులు కలసి రావాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, రాహుల్‌బాషా, మహేష్, వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రంగనాథస్వామి ప్రాకారోత్సవం


పూజల చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మద్దికెర: పెరవలి గ్రామంలోని రంగనాథస్వామి ఆలయంలో శనివారం ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం మూలవిరాట్ రంగనాథస్వామికి విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన పారా రామన్న కుటుంబీకులు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం నూతనంగా నిర్మించిన పల్లకిలో రంగనాథస్వామి శ్రీదేవి, భూదేవి సమేత ఉత్సవమూర్తులను ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బారిక అంజినయ్య, సభ్యులు సత్యనారాయణ, రంగస్వామి, తిమ్మప్పగౌడ్, నాగేష్, ప్రతాప్, ఆలయ సిబ్బంది మద్దిలేటి, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

తుగ్గలి: బసవేశ్వరస్వామి విగ్రహాల ప్రతిష్ఠ హోమం కాల్చి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జొన్నగిరిలో వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు వివిధ దేవాలయాల్లో యజ్ఞయాగాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు రక్షా కంకణం కట్టుకొని నియమనిష్ఠలతో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠ చేసే విగ్రహాలను వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, వీఆర్వో జయరామిరెడ్డి, గోపినాథ్‌శెట్టి, హేమ్లానాయక్, తిమ్మయ్య, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

పత్తికొండటౌన్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా ఆదివారం మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు టౌన్ ఫీడర్ కింద విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రామాంజనేయులు తెలిపారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఉదయం 6గంటల నుంచి 10గంటలకు దూదేకొండ ఫీడర్‌కు, 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు హోసూరు ఫీడర్‌కు త్రీఫేజ్ సప్లయ్ ఇస్తున్నట్లు, దీనిని రైతులు గమనించాలని ఆయన సూచించారు.

సీతారామలక్ష్మణులకు పూజలు


పూజలు చేస్తున్న సర్పంచ్ దంపతులు

మద్దికెర: మద్దికెర గ్రామంలోని శీనప్పబావి వీధిలోని ఆంజనేయస్వామి ఎఆలయంలో గోపుర కలశ ప్రతిష్ఠ శనివారం కన్నుల పండుగగా జరిగింది. సర్పంచ్ సుధాకర్, లక్ష్మీదేవి దంపతులు సీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ సుధాకర్ దంపతులు సొంత నిధులతో నిర్మించిన గోపురానికి కలశ ప్రతిష్ఠ చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు మూలవిరాట్ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలను చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం అంజనేయస్వామి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ దేవాలయాలు అభివృద్ధి చెదాలంటే దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు.

వెలమకూరులో కలశ ప్రతిష్ఠ

దేవనకొండ: మండలంలోని వెలమకూరు గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంపై శిఖర కలశప్రతిష్ఠ, నవగ్రహాల, దేవతల యంత్ర విగ్రహాల ప్రతిష్ఠ శనివారం వేద పండితులు మంత్రోచ్చరణల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి పూర్ణాహుతి, కలశోద్వాసన, గోకాక్షజ్వాల దర్శనం, మంగళహారతి, తీర్థప్రసాదాలు, మధ్యాహ్నం లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

‘ఉపాధి నిధులతో క్రీడా మైదానాల అభివృద్ధి’

తుగ్గలి: మండలంలోని జిల్లాపరిషత్ పాఠశాల క్రీడామైదానాల అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం కింద పనులు చేపడుతున్నామని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తుగ్గలి, జొన్నగిరి, రామలింగాయపల్లె, ఎద్దులదొడ్డి, పెండేకల్లు ఆర్ఎస్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ కోర్టులు ఏర్పాటు చయడంతో పాటు గుంతలను పూడ్చి శుభ్రం చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ.4.57 లక్షలు మంజూరయ్యాయని, కొన్ని పాఠశాలల్లో పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో కూడా వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు.

పెరవలిలో అన్నదానం

మద్దికెర: పెరవలిలోని రంగనాథస్వామి దేవాలయంలో పారారామన్న, పారా ఆదిలక్ష్మమ్మ కుటుంబీకులు పారా విశ్వనాథ్ (చిట్టెన్న) శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు జగదీష్, నరేంద్ర, రమేష్, పారా రవి పాల్గొన్నారు.

‘అన్నదానం గొప్పది’

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని మద్దికెర గ్రామానికి చెందిన తిమ్మయ్యశెట్టి, మద్దికెర రైల్వేస్టేషన్ మాస్టర్ లింగన్న గౌడ్ అన్నారు. శనివారం మద్దికెర రైల్వేస్టేషన్‌లో కసాపురానికి వెళ్లి వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసంలో నాలుగు వారాల పాటు రైల్వేస్టేషన్ ఆవరణంలో భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌శెట్టి, ప్రసాద్ గుప్తా, విశ్వనాథ్‌శెట్టి, శంకరయ్య, శేఖర్, వీరేష్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదం పంపిణీ

మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన ప్రముఖ విరాళదాత పారారామన్న, పారా ఆదిలక్ష్మమ్మ జ్ఞాపకార్థకంగా కసాపురం నెట్టికంఠ ఆంజనేయస్వామి ఆలయంలో మూడువేలమందికి పైగా భక్తులకు ప్రసాదాన్ని పారారామచంద్రప్రసాద్ కుమారుడు పారా జయవర్దన్ పంపిణీ చేశారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ


ప్రతిష్ఠించిన ధ్వజ స్తంభం

దేవనకొండ: మండలంలోని సింగాపురం గ్రామంలో శనివారం వేదపండితుల మంత్రోచ్చరణల మధ్య అభయాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ, శిఖర కలశ ప్రతిష్ఠ బొడ్డురాయిని గ్రామస్థులు వైభవంగా ప్రతిష్ఠించారు. అలాగే పూర్ణాహుతి, కలశోద్వాసన, మూర్తులకు గోకాక్షజ్వాల దర్శనం, మంగళహారతి, యంత్రపుష్పం, తీర్థప్రసాదం కార్యక్రమాలు జరిగాయి. ఆలయంలో గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తుగ్గలి, ఆస్పరి జడ్పీటీసీలు వరలక్ష్మి, కప్పట్రాళ్ల బొజ్జమ్మ, ఎంపీటీసీ రామారావునాయుడు, టీడీపీ నాయకులు అలారుదిన్నె మల్లయ్య పాల్గొన్నారు.

పనివారి నివేదికల నిర్వహణపై శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీపీ రాఘవేంద్ర

దేవనకొండ: సీఎల్ఆర్సీ భవనంలో పనివారి నివేదికల నిర్వహణపై శనివారం కోడుమూరు, పత్తికొండ క్లస్టర్ స్థాయిలోని ఎన్ఆర్ఈజీఎస్ క్షేత్రస్థాయి సిబ్బందికి ఏపీడీ నాగరాఘవేంద్ర, పద్మావతి, కోర్సు డైరెక్టర్ సుజాత ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్, ఏపీవోలు మద్దిలేటి, కృష్ణమోహన్, వెంకటరమణ శిక్షణ ఇచ్చారు. పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా డ్వామా పీడీ ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో జరిగే ప్రతి పనికి గ్రామసభ తీర్మానం పని ప్రారంభం నుంచి ముగిసే వరకు చేయవలసిన డాక్యుమెంట్ ఫైలింగ్ పైన సూచనలు, సలహాలను వారు తెలియజేశారు. కార్యక్రమంలో పత్తికొండ, దేవనకొండ, తుగ్గలి, మద్దికెర, కోడుమూరు, క్రిష్ణగిరి, ప్యాపిలి, డోన్ మండలాలకు చెందిన ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పత్తికొండ మండల అధికారులు

అధికారి	హోదా	నెంబర్
పుల్లయ్య	తహసీల్దార్	9490286868
శ్రీదేవి	ఎంపీడీవో	7331164041
కబీర్	ఎంఈవో	9885953098
మద్దిలేటి	ఏపీవో	7702073944
నారాయణనాయక్	ఏడీఏ	8886613957
రాజాకిషోర్	ఏవో	8886613958
విక్రమసింహ	సీఐ	9440795536
మధుసూదన్	ఎస్ఐ	9440768613
చంద్రశేఖర్	ఎక్సైజ్ సీఐ	9440902581
ఎలిషా జయరాం	ఈవోఆర్డీ	9000495549
కృష్ణకుమార్	పంచాయితీ ఈవో	9848385674

నేడు చౌడేశ్వరి ఆలయంలో చండీయాగం

పత్తికొండ: పత్తికొండ చౌడేశ్వరీ ఆలయంలో ఆదివారం చండీయాగం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వాహకులు కుమార్, గోపాల్‌లు తెలిపారు. కార్యక్రమాల్లో భాగంగా ఉదయం ప్రత్యేక పూజలు, 9 గంటలకు చండీయాగం, 11గంటలకు రాజ గోపుర కళశస్థాపనతో పాటు అమ్మవారికి పంచలోహ విగ్రహ ప్రాణప్రతిష్ఠ నిర్వహికార్యక్రమాలు ఉంటాయన్నారు. అనంతరం 1గంటలకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఉంటుందని భక్తులు పెద్దఎత్తున పూజా కార్యక్రమాల్లో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని వారు కోరారు.

విద్యారంగ పరిరక్షణకు పోరాటాలు: ఏఐఎస్‌ఎఫ్



పత్తికొండలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు



దేవనకొండలో..

పత్తికొండటౌన్: పాలకుల వ్యతిరేక విధానాలతో ప్రభుత్వ విద్యారంగం నిర్వీర్యం అవుతోందని, ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించుకునేందుకు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్‌ఎఫ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు కృష్ణయ్య విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఏఐఎస్‌ఎఫ్ ఆవిర్భావ వేడుకలు శనివారం పట్టణంలో ఘనంగా జరిగాయి. వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక సీపీఐ కార్యాలయ ఆవరణలో ఏఐఎస్‌ఎఫ్ పతాకాన్ని కృష్ణయ్య ఎగురవేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రైవేట్‌పరం చేస్తే ఊరుకోమన్నారు. హాస్టళ్లను మూసివేస్తే పేద విద్యార్థులు చదువుకు దూరం కావాల్సిందేనని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐఎస్‌ఎఫ్ నియోజకవర్గ కార్యదర్శి హనుమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి కారుమంచి, సీపీఐ మండల కార్యదర్శి కారన్న, మధుసూదన్‌రెడ్డి, వెంకటరాముడు, ఏఐఎస్‌ఎఫ్ పట్టణ కార్యదర్శి ఉపేంద్ర, నవీన్, రాజశేఖర్, విష్ణు, నాగేష్, విజయ్, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దేవనకొండలో..

స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏఐఎస్‌ఎఫ్ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన ఏఐఎస్‌ఎఫ్ 82వ వార్షికోత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్‌ఎఫ్ జెండాను రాష్ట్ర కమిటీ మాజీ సభ్యుడు నర్సారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నర్సారావు, జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్దన్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పట్ల ఏఐఎస్‌ఎఫ్ నిరంతర పోరాటం చేస్తోందన్నారు. విద్యార్థులు కలిసి రావాలని కోరారు. ప్రభుత్వ కళాశాలల్లో మౌలిక వసతులను కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు శ్రీనివాసులు, రాహుల్‌బాషా, మహేష్, వెంకటేశ్వర్లు, మురళి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా రంగనాథస్వామి ప్రాకారోత్సవం



పూజలు చేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

మద్దికెర: పెరవలి గ్రామంలోని రంగనాథస్వామి ఆలయంలో శనివారం ప్రాకారోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం మూలవిరాట్ రంగనాథస్వామికి విశేష పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. అనంతరం గ్రామానికి చెందిన పారా రామన్న కుటుంబీకులు అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం నూతనంగా నిర్మించిన పల్లకిలో రంగనాథస్వామి శ్రీదేవి, భూదేవి సమేత ఉత్సవమూర్తులను ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ బారిక అంజినయ్య, సభ్యులు సత్యనారాయణ, రంగస్వామి, తిమ్మప్పగౌడ్, నాగేష్, ప్రతాప్, ఆలయ సిబ్బంది మద్దిలేటి, రఘు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

తుగ్గలి: బసవేశ్వరస్వామి విగ్రహాల ప్రతిష్ఠ హోమం కాళ్ళి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జొన్నగిరిలో వేణుగోపాలస్వామి ఆలయంతో పాటు వివిధ దేవాలయాల్లో యజ్ఞయాగాలు చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భక్తులు రక్షాకంకణం కట్టుకొని నియమనిష్ఠలతో పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతిష్ఠ చేసే విగ్రహాలను వీధుల్లో ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీదేవి, వీఆర్వో జయరామిరెడ్డి, గోపీనాథ్‌శెట్టి, హేమ్లానాయక్, తిమ్మయ్య, లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

పత్తికొండటౌన్: ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుల కారణంగా ఆదివారం మధ్యాహ్నం 1గంట నుంచి సాయంత్రం 6 గంటల వరకు టౌన్ ఫీడర్ కింద విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ రామాంజనేయులు తెలిపారు. శనివారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ ఉదయం 6గంటల నుంచి 10గంటలకు దూదేకొండ ఫీడర్‌కు, 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు హోసూరు ఫీడర్‌కు త్రీఫేజ్ సప్లయ్ ఇస్తున్నట్లు, దీనిని రైతులు గమనించాలని ఆయన సూచించారు.

సీతారామలక్ష్మణులకు పూజలు



పూజలు చేస్తున్న సర్పంచ్ దంపతులు

మద్దికెర: మద్దికెర గ్రామంలోని శీనప్పబావి వీధిలోని ఆంజనేయస్వామి ఆలయంలో గోపుర కళశ ప్రతిష్ఠ శనివారం కన్నుల పండుగగా జరిగింది. సర్పంచ్ సుధాకర్, లక్ష్మీదేవి దంపతులు సీతారామలక్ష్మణులకు ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ సుధాకర్ దంపతులు సొంత నిధులతో నిర్మించిన గోపురానికి కళశ ప్రతిష్ఠ చేశారు. అనంతరం ప్రధాన అర్చకులు మూలవిరాట్ ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలను చేశారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. సాయంత్రం ఆంజనేయస్వామి చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. సర్పంచ్ మాట్లాడుతూ దేవాలయాలు అభివృద్ధి చెందాలంటే దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు.

వెలమకూరులో కలశ ప్రతిష్ఠ

దేవనకొండ: మండలంలోని వెలమకూరు గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంపై శిఖర కలశప్రతిష్ఠ, నవగ్రహాల, దేవతల యంత్ర విగ్రహాల ప్రతిష్ఠ శనివారం వేద పండితులు మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా స్వామివారికి పూర్ణాహుతి, కలశోద్వాసన, గోక్షజ్వాల దర్శనం, మంగళహారతి, తీర్థప్రసాదాలు, మధ్యాహ్నం లక్ష్మీవెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

'ఉపాధి నిధులతో క్రీడా మైదానాల అభివృద్ధి'

తుగ్గలి: మండలంలోని జిల్లాపరిషత్ పాఠశాల క్రీడామైదానాల అభివృద్ధి కోసం ఉపాధి హామీ పథకం కింద పనులు చేపడుతున్నామని ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ తుగ్గలి, జొన్నగిరి, రామలింగాయపల్లె, ఎద్దులదొడ్డి, పెండేకల్లు ఆర్‌ఎస్‌లోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ కోర్టులు ఏర్పాటు చయడంతో పాటు గుంతలను పూడ్చి శుభ్రం చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో పాఠశాలకు రూ.4.57 లక్షలు మంజూరయ్యాయని, కొన్ని పాఠశాలల్లో పనులు ప్రారంభమయ్యాయని, మిగిలిన పాఠశాలల్లో కూడా వెంటనే పనులు ప్రారంభించాలని సూచించారు.

పెరవలిలో అన్నదానం

మద్దికెర: పెరవలిలోని రంగనాథస్వామి దేవాలయంలో పారారామన్న, పారా ఆదిలక్ష్మమ్మ కుటుంబీకులు పారా విశ్వనాథ్ (చిట్టెన్న) శనివారం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు జగదీష్, నరేంద్ర, రమేష్, పారా రవి పాల్గొన్నారు.

'అన్నదానం గొప్పది'

అన్ని దానాల కన్నా అన్నదానం ఎంతో గొప్పదని మద్దికెర గ్రామానికి చెందిన తిమ్మయ్య శెట్టి, మద్దికెర రైల్వేస్టేషన్ మాస్టర్ లింగన్నగౌడ్ అన్నారు. శనివారం మద్దికెర రైల్వేస్టేషన్‌లో కసాపురానికి వెళ్లి వచ్చే భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణమాసంలో నాలుగు వారాల పాటు రైల్వేస్టేషన్ ఆవరణంలో భోజన వసతి కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపాల్‌శెట్టి, ప్రసాద్ గుప్తా, విశ్వనాథ్‌శెట్టి, శంకరయ్య, శేఖర్, వీరేష్, బన్ని తదితరులు పాల్గొన్నారు.

ప్రసాదం పంపిణీ

మండలంలోని పెరవలి గ్రామానికి చెందిన ప్రముఖ విరాళదాత పారారామన్న, పారా ఆదిలక్ష్మమ్మ జ్ఞాపకార్థంగా కసాపురం నెట్టికంఠ ఆంజనేయస్వామి ఆలయంలో మూడువేలమందికి పైగా భక్తులకు ప్రసాదాన్ని పారారామచంద్రప్రసాద్ కుమారుడు పారా జయవర్ధన్ పంపిణీ చేశారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



ప్రతిష్ఠించిన ధ్వజ స్తంభం

దేవనకొండ: మండలంలోని సింగాపురం గ్రామంలో శనివారం వేదపండితుల మంత్రోచ్ఛరణల మధ్య అభయాంజనేయస్వామి ఆలయంలో ధ్వజస్తంభ, శిఖర కళశ ప్రతిష్ఠ బొడ్డురాయిని గ్రామస్థులు వైభవంగా ప్రతిష్ఠించారు. అలాగే పూర్ణాహుతి, కలశోద్వాసన, మూర్తులకు గోక్షజ్వాల దర్శనం, మంగళహారతి, యంత్రపుష్పం, తీర్థప్రసాదం కార్యక్రమాలు జరిగాయి. ఆలయంలో గ్రామస్థులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులకు మధ్యాహ్నం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో తుగ్గలి, ఆస్పరి జడ్పీటీసీలు వరలక్ష్మి, కప్పట్రాళ్ళ బొజ్జమ్మ, ఎంపీటీసీ రామారావునాయుడు, టీడీపీ నాయకులు అలారుదిన్నె మల్లయ్య పాల్గొన్నారు.

పనివారి నివేదికల నిర్వహణపై శిక్షణ



సమావేశంలో మాట్లాడుతున్న ఏడీపీ రాఘవేంద్ర

దేవనకొండ: సీఎల్ఆర్‌సీ భవనంలో పనివారి నివేదికల నిర్వహణపై శనివారం కోడుమూరు, పత్తికొండ క్లస్టర్ స్థాయిలోని ఎన్ఆర్‌ఈజీఎస్ క్షేత్రస్థాయి సిబ్బందికి ఏపీడీ నాగరాఘవేంద్ర, పద్మావతి, కోర్సు డైరెక్టర్ సుజాత ఆధ్వర్యంలో రిసోర్స్ పర్సన్స్ ఏపీవోలు మద్దిలేటి, కృష్ణమోహన్, వెంకటరమణ శిక్షణ ఇచ్చారు. పంచాయతీరాజ్ కమిషనర్, జిల్లా డ్వామా పీడీ ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో జరిగే ప్రతి పనికి గ్రామసభ తీర్మానం పని ప్రారంభం నుంచి ముగిసే వరకు చేయవలసిన డాక్యుమెంట్ ఫైలింగ్ పైన సూచనలు, సలహాలను వారు తెలియజేశారు. కార్యక్రమంలో పత్తికొండ, దేవనకొండ, తుగ్గలి, మద్దికెర, కోడుమూరు, క్రిష్ణగిరి, ప్యాపిలి, డోన్ మండలాలకు చెందిన ఈసీలు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

పత్తికొండ మండల అధికారులు

అధికారి	హోదా	నెంబర్
పుల్లయ్య	తహసీల్దార్	9490286868
శ్రీదేవి	ఎంపీడీవో	7331164041
కబీర్	ఎంఈవో	9885953098
మద్దిలేటి	ఏపీవో	7702073944
నారాయణనాయక్	ఏడీఏ	8886613957
రాజాకిషోర్	ఏవో	8886613958
విక్రమసింహ	సీఐ	9440795536
మధుసూదన్	ఎస్ఐ	9440768613
చంద్రశేఖర్	ఎక్సైజ్ సీఐ	9440902581
ఎలిషా జయరాం	ఈవోఆర్డీ	9000495549
కృష్ణకుమార్	పంచాయితీ ఈవో	9848385674

‘152 మందిపై విద్యుత్ చౌర్యం కేసులు నమోదు’

గోనెగండ్ల: మండలలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ అధికారులు విద్యుత్ చౌర్యంపై దాడులు చేశారు. ఇందులో 152 మందిపై విద్యుత్ చౌర్యం కేసులు నమోదు చేసినట్లు ఏఈ ఉలిగప్ప తెలిపారు. చౌర్యానికి పాల్పడ్డ వారి నుంచి జరిమాన వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో పత్తికొండ, ఆలూరు, ప్రాంతాలకు చెందిన విద్యుత్ అధికారులు పాల్గొన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

మజరా గ్రామాలు మారేదెన్నడు..?

తరాలు మారాయి.. నాగరికత మారింది.. ప్రజలూ మరారు... కానీ మజరా గ్రామాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవటం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు కేవలం పంచాయతీల వైపే చూస్తూ మజరా గ్రామాలను పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.


సిరాలదొడ్డి ప్రధాన రహదారి దుస్థితి


గుడికల్లు గ్రామంలో డ్రైనేజీ ఇలా..

● అభివృద్ధికి నోచుకోని వైనం..
● పత్తాలేని ప్రజాప్రతినిధులు, అధికారులు

ఎమ్మిగనూరు రూరల్: ప్రభుత్వాలు మారినా గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మాత్రం మారడంలేదు. ఏ గ్రామంలో చూసినా తాగునీటి సమస్య, మురిగు కాలువలు, విద్యుత్, సాగునీరు, ప్రభుత్వ గృహాలు, రోడ్లు, పెన్షన్లు వంటి సమస్యలు నేటికి ప్రజలను వేధిస్తూనే ఉన్నాయి. ఎమ్మిగనూరు మండలంలో 16 పంచాయతీలు ఉండగా 15 మజరా గ్రామాలు ఉన్నాయి. ఇందులో 74,195 జనాభా ఉండగా, 46,812 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు నాయకులు హామీలపై హామీలు ఇచ్చి ఓట్లు దండుకుంటున్నారే తప్ప ఏనాడూ సమస్యలను పరిష్కరించిన దాఖలాలు కనిపించడంలేదు.

ఇవీ సమస్యలు..

సిరాలదొడ్డి, దైవందిన్నె, వెంకటగిరి, ఎస్. నాగలాపురం, కందనాతి, కడివెళ్ల, తిమ్మాపురం, బసాపురం గ్రామాల్లో అంతర్గత రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే ఆయా గ్రామాల ప్రజలు బురదలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కందనాతి, కడివెళ్ల, పార్లపల్లి, కొటేకల్, బనవాసి, మల్కాపురం తదితర గ్రామాలతో పాటు మిగతా గ్రామాల్లో తాగునీటి సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. ఎస్.నాగలాపురం ఎస్ఎస్ ట్యాంకు నుంచి వేయాల్సిన పైపులైన్ నిర్మాణం ఆగిపోవటంతో తాగునీరు అందటం లేదు. మల్కాపురం, కొటేకల్, దేవిబెట్ట, బోడబండ, టీఎస్.కూలూరు తిమ్మాపురం గ్రామాల ప్రజలను ఫ్లోరైడ్ వేదిస్తోంది. సిరాలదొడ్డి గ్రామంలో దాదాపు ఏడు బోర్లు ఉండగా అందులో ఒక్కటి కూడా పని చేయటంలేదు. గ్రామానికి సరైన రహదారి కూడా లేదు. అలాగే ఎన్టీఆర్ గృహాల పరిస్థితి చెప్పనలవికాదు. గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లులు సరిగా అందక అల్లాడిపోతున్నారు.

ఎల్లెల్సీకి అందని సాగునీరు

మండలంలో వేల ఎకరాల ఎల్లెల్సీ ఆయకట్టు ఉన్నా ప్రతి ఏడాది చివరి భూములకు సాగునీరు అందడంలేదు. ఈ సారి అధికారులు తాగేందుకు మాత్రమే ఎల్లెల్సీకి నీటిని వదలడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.

అధికారులు పట్టించుకోవటం లేదు

గ్రామాభివృద్ధి కోసం ఎన్ని నిధులు కేటాయించినా మజరా గ్రామాల ప్రజలకు అందడంలేదు. అధికారులు మజరా గ్రామాలవైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలి
- రాముడు, వెంకటగిరి.

రహదారిలేక ఇబ్బందులు పడుతున్నాం



ఎమ్మిగనూరు-కర్నూలు ప్రధాన రహదారి నుంచి సిరాలదొడ్డి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా రాళ్లుతేలి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలి.
- చిన్న, సిరాలదొడ్డి

రెండో విడత పల్లెపిలుపు మజరా గ్రామాల్లోనే



కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లెపిలుపు రెండో విడతలో మజరా గ్రామాల్లో నిర్వహిస్తున్నాం. ఎన్నికల కోడ్ అనంతరం మజరా గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తాం.
- వెంకటరమణ, ఈవోఆర్డీ, ఎమ్మిగనూరు

పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికలు, కుచేలుడు వేషధా రణతో ఆలరించారు. ఉట్టి కొట్టడం, కోలాటం ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ అల్తాఫ్ మాట్లాడుతూ దుష్ఠ శిక్షణ, శిష్ఠ రక్షణ చేయడానికి అవతరించిన అవతారమే కృష్ణా అవతారమని పేర్కొన్నారు.డీన్ ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.


రవీంద్ర భారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో..

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమం విశేషంగా ఆలరించింది. కరస్పాడెంట్ శ్రీదేవి, హెచ్ఎం భాస్కర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో పారిశుధ్య నిర్వహణ లేక దోమలు వ్యాప్తిచెంది ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతి పట్టణంలో విషజ్వరాలు శీర్షికన శనివారం సంచికలో కథనం ప్రచురించింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ కాలనీ, శాంతి నగర్, టీచర్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. చెత్తా, చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లారు. కాలనీల్లో ప్రజలు చికున్ గన్యా, డెంగీ వ్యాధులతో బాధపడుతున్నా వైద్యాధికారులు మాత్రం స్పందించ కపోవటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతునానరు.

వర్షం కోసం పూజలు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని 11వ వార్డులో వర్షం కోసం ప్రజలు శనివారం పూజలు నిర్వహించారు. తుంగభద్ర నది నుంచి తీసుకోచ్చిన జలాలను ఆంజనేయస్వామి, ఈశ్వరస్వామి, గాలెమ్మ అవ్వ తదితర దేవతామూర్తులకు అభిషేకం చేశారు.

ఎమ్మిగనూరు కోర్టును పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టును హైకోర్టు న్యాయమూర్తి హెచ్.వి బట్టా పరిశీలించారు. శనివారం ఆదోనిలో కొత్తగా నిర్మించబోయే కోర్టు స్థలం పరిశీలనకు వచ్చిన ఆయన ఎమ్మిగనూరు కోర్టుకు వచ్చారు. న్యాయవాదులు తమకు కోర్టులో మౌలిక వసతులు కల్పించడంతో పాటు భవనాన్ని ఏర్పాటు చేయాలని, గోనెగండ్ల జుడీషియల్‌ను ఎమ్మిగనూరుకు మార్చాలని హైకోర్టు న్యాయమూర్తిని ఈ కార్యక్రమంలో , జిల్లా జడ్జి అనుమప చక్రవర్తి, జడ్జీలు శ్రీనివాస్, వాసుదేవ్, శివకుమార్, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు లక్ష్మినారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి గురురాజారావు, సీనియర్ న్యాయవాది ముజురహుల్ హక్, రషీద్, పార్లపల్లి జయన్న, నర్సారెడ్డి, వలి, హనుమంతు, సల్మాన్, నాగరాజు, డీటీ లక్ష్మణ్‌దాసు, ఆర్అండ్‌బి జేఈ శ్రీనివాసులు, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి హెచ్.వి బట్ట

‘మంటలు వ్యాపిస్తే అప్రమత్తంగా ఉండాలి’


అగ్ని ప్రమాదంపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ఎమ్మిగనూరు టౌన్: ఇళ్లలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక ఇన్‌చార్జీ ఎస్ఎఫ్‌వో ముత్తన్నగౌడు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని గుడ్‌బెస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ వినియోగించే విధానం గురించి వివరించారు. బాషా, రంగస్వామి, సందీప్‌కుమార్, సుధాకర్, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

‘నేడు నీటి సరఫరా బంద్’

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని వెంకటాపురం కాలనీ, టీబీపీ కాలనీ, యూ ఇందిరానగర్‌కాలనీ, మిలిటరీ కాలనీలకు ఆదివారం నీటి సరఫరా బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పెద్ద పార్కు వద్ద పైపులైన్ వాల్వ్ పనులు చేస్తున్నందున సరఫరా నిలిపివేశామని, సోమవారం నుంచి ఉదయం యధావిధిగా నీటి సరఫరా చేస్తామని ప్రజలు సహకరించాలని కోరారు.

‘సేవాదృక్పథం కలిగి ఉండాలి’

ఎమ్మిగనూరు టౌన్: ప్రతి ఒక్కరు సేవా దృక్పథం కలిగి ఉండాలని గ్రామీణ వైద్యుడు మల్లారి నీలకంఠ పేర్కొన్నారు. శనివారం గురు రాఘవేంద్రస్వామి అనాథ పిల్లల ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేశారు. సంపాదనలో కొంతమేర సేవలకు వెచ్చించాలన్నారు. మల్లారి భుజంగరావు పాల్గొన్నారు.

‘బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు’

ఎమ్మిగనూరు టౌన్: గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్‌చార్జీ సీఐ మహేష్‌కుమార్, ఎస్ఐ సరస్వతి హెచ్చరించారు. శనివారం నందవరం మండలం ఇబ్రహీంపురం కొట్టాలలో బోయ మద్దిలేటి మద్యం అమ్ముతుండగా దాడులు చేసి ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపామన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం

ఎమ్మిగనూరు టౌన్/నందవరం: ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో ఏఐఎస్ఎఫ్ మాజీ సహాయ కార్యదర్శి శ్రీనివాసులనాయుడు జెండా ఆవిష్కరించారు. రంగన్న, రంగస్వామి, విజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నందవరంలో..

సీపీఐ మండల కార్యదర్శి పంపన్నగౌడు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయనతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు విజేంద్ర మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ భారత స్వాతంత్ర్య యుద్ధంలో అలుపెరుగని పోరాటం చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, వసతి గృహాల్లో సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. నవీన్, చాంద్, గిరి, శేఖర్, నరసింహులు, వీరేష్, రాము పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అండగా నిలవాలి

ఎమ్మిగనూరు: దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం. 5,8వ తరగతుల్లో డిటెన్షన్ ప్రవేశ పెట్టే ప్రయ్నాలకు నిరసిస్తూ ఎస్‌టీఎఫ్ఐ చేసే పోరాటాలకు ఉపాధ్యాయులు అండగా నిలవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యల్లప్ప పిలుపునిచ్చారు. శనివారం ఎస్‌టీఎఫ్ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) అవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పార్కు రోడ్‌లోని కార్యాలయం వద్ద ఎస్‌టీఎఫ్ఐ జెండాను సినీయర్ యూటీఎఫ్ నాయకుడు బీజీ మాదన్న ఎగురవేశారు. దేశంలోని విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేఖంగా ఉద్యమించడానికి 2000 ఆగస్టు 12న ఎస్‌టీఎఫ్ఐ అవిర్భవించిందన్నారు. విద్యాహక్కు చట్టం కోసం పోరాడి చట్టం పార్లమెంట్ ఆమోదించేలా కృషి చేసిందన్నారు. పాపయ్య, రాజు, లతీఫ్, రవికుమార్, నరసింహులు, భాస్కర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

'152 మందిపై విద్యుత్ చౌర్యం కేసులు నమోదు'

గోనెగండ్ల: మండలలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ అధికారులు విద్యుత్ చౌర్యంపై దాడులు చేశారు. ఇందులో 152 మందిపై విద్యుత్ చౌర్యం కేసులు నమోదు చేసినట్లు ఏఈ ఉలిగప్ప తెలిపారు. చౌర్యానికి పాల్పడ్డ వారి నుంచి జరిమాన వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ దాడుల్లో పత్తికొండ, ఆలూరు, ప్రాంతాలకు చెందిన విద్యుత్ అధికారులు పాల్గొన్నారు. విద్యుత్ చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.

మజరా గ్రామాలు మారేదెన్నడు..?

తరాలు మారాయి.. నాగరికత మారింది.. ప్రజలూ మరారు... కానీ మజరా గ్రామాలు మాత్రం అభివృద్ధికి నోచుకోవటం లేదు. ప్రజాప్రతినిధులు, అధికారులు కేవలం పంచాయతీల వైపే చూస్తూ మజరా గ్రామాలను పట్టించుకోవటం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతున్నారు.



సిరాలదొడ్డి ప్రధాన రహదారి దుస్థితి



గుడికల్లు గ్రామంలో డ్రైనేజీ ఇలా..

- **అభివృద్ధికి నోచుకోని వైనం..**
- **పత్తాలేని ప్రజాప్రతినిధులు, అధికారులు**

ఎమ్మిగనూరు రూరల్: ప్రభుత్వాలు మారినా గ్రామీణ ప్రాంతాల రూపురేఖలు మాత్రం మారడంలేదు. ఏ గ్రామంలో చూసినా తాగునీటి సమస్య, మురిగు కాలువలు, విద్యుత్, సాగునీరు, ప్రభుత్వ గృహాలు, రోడ్లు, పెన్షన్లు వంటి సమస్యలు నేటికి ప్రజలను వేధిస్తూనే ఉన్నాయి. ఎమ్మిగనూరు మండలంలో 16 పంచాయతీలు ఉండగా 15 మజరా గ్రామాలు ఉన్నాయి. ఇందులో 74,195 జనాభా ఉండగా, 46,812 మంది ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు నాయకులు హామీలపై హామీలు ఇచ్చి ఓట్లు దండుకుంటున్నారే తప్ప ఏనాడూ సమస్యలను పరిష్కరించిన దాఖలాలు కనిపించడంలేదు.

ఇవీ సమస్యలు..

సిరాలదొడ్డి, దైవందిన్నె, వెంకటగిరి, ఎస్. నాగలాపురం, కందనాతి, కడివెళ్ల, తిమ్మాపురం, బసాపురం గ్రామాల్లో అంతర్గత రహదారులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే ఆయా గ్రామాల ప్రజలు బురదలోనే నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. కందనాతి, కడివెళ్ల, పార్లపల్లి, కొటేకల్, బనవాసి, మల్కాపురం తదితర గ్రామాలతో పాటు మిగతా గ్రామాల్లో తాగునీటి సమస్య ప్రజలను తీవ్రంగా వేధిస్తోంది. ఎస్.నాగలాపురం ఎస్ఎస్ ట్యాంకు నుంచి వేయాల్సిన పైపులైన్ నిర్మాణం ఆగిపోవటంతో తాగునీరు అందటం లేదు. మల్కాపురం, కొటేకల్, దేవిబెట్ట, బోడబండ, టీఎస్.కూలూరు తిమ్మాపురం గ్రామాల ప్రజలను ఫ్లోరైడ్ వేదిస్తోంది. సిరాలదొడ్డి గ్రామంలో దాదాపు ఏడు బోర్లు ఉండగా అందులో ఒక్కటి కూడా పని చేయటంలేదు. గ్రామానికి సరైన రహదారి కూడా లేదు. అలాగే ఎన్టీఆర్ గృహాల పరిస్థితి చెప్పనలవికాదు. గృహాలు నిర్మించుకున్న వారికి బిల్లులు సరిగా అందక అల్లాడిపోతున్నారు.

ఎల్లెల్సీకి అందని సాగునీరు

మండలంలో వేల ఎకరాల ఎల్లెల్సీ ఆయకట్టు ఉన్నా ప్రతి ఏడాది చివరి భూములకు సాగునీరు అందడంలేదు. ఈ సారి అధికారులు తాగేందుకు మాత్రమే ఎల్లెల్సీకి నీటిని వదలడంతో రైతులకు దిక్కుతోచని పరిస్థితి ఏర్పడింది.

అధికారులు పట్టించుకోవటం లేదు

గ్రామాభివృద్ధి కోసం ఎన్ని నిధులు కేటాయించినా మజరా గ్రామాల ప్రజలకు అందడంలేదు. అధికారులు మజరా గ్రామాలవైపు కన్నెత్తి కూడా చూడడంలేదు. ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించాలి

- రాముడు, వెంకటగిరి.

రహదారిలేక ఇబ్బందులు పడుతున్నాం



ఎమ్మిగనూరు-కర్నూలు ప్రధాన రహదారి నుంచి సిరాలదొడ్డి గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డు పూర్తిగా రాళ్లతేలి అధ్వానంగా మారింది. అధికారులు స్పందించి సీసీ రోడ్డు నిర్మించాలి.

- చిన్న, సిరాలదొడ్డి

రెండో విడత పల్లెపిలుపు మజరా గ్రామాల్లోనే



కలెక్టర్ ఆదేశాల మేరకు పల్లెపిలుపు రెండో విడతలో మజరా గ్రామాల్లో నిర్వహిస్తున్నాం. ఎన్నికల కోడ్ అనంతరం మజరా గ్రామాల్లో పర్యటించి సమస్యలను పరిష్కరిస్తాం.

- వెంకటరమణ, ఈవోఆర్డీ, ఎమ్మిగనూరు

'మంటలు వ్యాపిస్తే అప్రమత్తంగా ఉండాలి'



అగ్ని ప్రమాదంపై అవగాహాన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

ఎమ్మిగనూరు టౌన్: ఇళ్లలో ప్రమాదవశాత్తు మంటలు వ్యాపించినప్పుడు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక ఇన్‌చార్జీ ఎస్ఎఫ్‌వో ముత్తన్నగౌడు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని గుడ్‌బెస్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో అగ్ని ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గ్యాస్ సిలిండర్ వినియోగించే విధానం గురించి వివరించారు. బాషా, రంగస్వామి, సందీప్‌కుమార్, సుధాకర్, విశ్వనాథరెడ్డి పాల్గొన్నారు.

'నేడు నీటి సరఫరా బంద్'

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని వెంకటాపురం కాలనీ, టీబీపీ కాలనీ, యూ ఇందిరానగర్‌కాలనీ, మిలిటరీ కాలనీలకు ఆదివారం నీటి సరఫరా బంద్ చేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి తెలిపారు. పెద్ద పార్కు వద్ద పైపులైన్ వాల్వ్ పనులు చేస్తున్నందున సరఫరా నిలిపివేశామని, సోమవారం నుంచి ఉదయం యధావిధిగా నీటి సరఫరా చేస్తామని ప్రజలు సహకరించాలని కోరారు.

'సేవాధృక్పథం కలిగి ఉండాలి'

ఎమ్మిగనూరు టౌన్: ప్రతి ఒక్కరు సేవా ధృక్పథం కలిగి ఉండాలని గ్రామీణ వైద్యుడు మల్లారి నీలకంఠ పేర్కొన్నారు. శనివారం గురు రాఘవేంద్రస్వామి అనాథ పిల్లల ఆశ్రమంలో పిల్లలకు అన్నదానం చేశారు. సంపాదనలో కొంతమేర సేవలకు వెచ్చించాలన్నారు. మల్లారి భుజంగరావు పాల్గొన్నారు.

'బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు'

ఎమ్మిగనూరు టౌన్: గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ ఇన్‌చార్జ్ సీఐ మహేష్‌కుమార్, ఎస్ఐ సరస్వతి హెచ్చరించారు. శనివారం నందవరం మండలం ఇబ్రహీంపురం కొట్టాలలో బోయ మద్దిలేటి మద్యం అమ్ముతుండగా దాడులు చేసి ఎనిమిది మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితునిపై కేసు నమోదు చేసి, రిమాండ్‌కు పంపామన్నారు.

ఘనంగా ఏఐఎస్ఎఫ్ వార్షికోత్సవం

ఎమ్మిగనూరు టౌన్/నందవరం: ఏఐఎస్ఎఫ్ 82వ వార్షికోత్సవం శనివారం నిర్వహించారు. బాలుర జూనియర్ కళాశాల ఆవరణంలో ఏఐఎస్ఎఫ్ మాజీ సహాయ కార్యదర్శి శ్రీనివాసులనాయుడు జెండా ఆవిష్కరించారు. రంగన్న, రంగస్వామి, విజేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

నందవరంలో..

సీపీఐ మండల కార్యదర్శి పంపన్నగౌడు జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయనతో పాటు జిల్లా ఉపాధ్యక్షుడు విజేంద్ర మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్ భారత స్వాతంత్ర్య యుద్ధంలో అలుపెరుగుని పోరాటం చేసిందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో, వసతి గృహాల్లో సమస్యల కోసం నిరంతరం పోరాటం చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నారన్నారు. నవీన్, చాంద్, గిరి, శేఖర్, నరసింహులు, వీరేష్, రాము పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు అండగా నిలవాలి

ఎమ్మిగనూరు: దేశవ్యాప్తంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం. 5,8వ తరగతుల్లో డిటెన్షన్ ప్రవేశ పెట్టే ప్రయ్నాలకు నిరసిస్తూ ఎస్‌టీఎఫ్ఐ చేసే పోరాటాలకు ఉపాధ్యాయులు అండగా నిలవాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి యల్లప్ప పిలుపునిచ్చారు. శనివారం ఎస్‌టీఎఫ్ఐ (స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా) అవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. పార్కు రోడ్‌లోని కార్యాలయం వద్ద ఎస్‌టీఎఫ్ఐ జెండాను సినీయర్ యూటీఎఫ్ నాయకుడు బీజీ మాదన్న ఎగురవేశారు. దేశంలోని విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేఖంగా ఉద్యమించడానికి 2000 ఆగస్టు 12న ఎస్‌టీఎఫ్ఐ అవిర్భవించిందన్నారు. విద్యాహక్కు చట్టం కోసం పోరాడి చట్టం పార్లమెంట్ ఆమోదించేలా కృషి చేసిందన్నారు. పాపయ్య, రాజు, లతీఫ్, రవికుమార్, నరసింహులు, భాస్కర్, రాజశేఖర్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో కృష్ణాషటమి వేడుకలు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని రవీంద్ర భారతి పాఠశాలలో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు కృష్ణుడు, గోపికలు, కుచేలుడు వేషధా రణతో ఆలరించారు. ఉట్టి కొట్టడం, కోలాటం ఆకట్టుకున్నాయి. ప్రిన్సిపాల్ అల్తాఫ్ మాట్లాడుతూ దుష్ఠ శిక్షణ, శిష్ఠ రక్షణ చేయడానికి అవతరించిన అవతారమే కృష్ణా అవతారమని పేర్కొన్నారు.డీన్ ప్రభాకర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.



రవీంద్ర భారతి పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు

లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో..

పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో శనివారం కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఉట్టి కొట్టే కార్యక్రమం విశేషంగా ఆలరించింది. కరస్పాడెంట్ శ్రీదేవి, హెచ్ఎం భాస్కర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పారిశుధ్య పనులు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలో పారిశుధ్య నిర్వహణ లేక దోమలు వ్యాప్తిచెంది ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారు. ఈ విషయంపై ఆంధ్రజ్యోతి పట్టణంలో విషజ్వరాలు శీర్షికన శనివారం సంచికలో కథనం ప్రచురించింది. స్పందించిన మున్సిపల్ కమిషనర్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎస్సీ కాలనీ, శాంతి నగర్, టీచర్స్ కాలనీ, తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. చెత్తా, చెదారాన్ని తొలగించి బ్లీచింగ్ పౌడరు చల్లారు. కాలనీల్లో ప్రజలు చికున్ గన్యా, డెంగీ వ్యాధులతో బాధపడుతున్నా వైద్యాధికారులు మాత్రం స్పందించ కపోవటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని కోరుతునానరు.

వర్షం కోసం పూజలు

ఎమ్మిగనూరు టౌన్: పట్టణంలోని 11వ వార్డులో వర్షం కోసం ప్రజలు శనివారం పూజలు నిర్వహించారు. తుంగభద్ర నది నుంచి తీసుకోచ్చిన జలాలను ఆంజనేయస్వామి, ఈశ్వరస్వామి, గాలెమ్మ అవ్వ తదితర దేవతామూర్తులకు అభిషేకం చేశారు.

ఎమ్మిగనూరు కోర్టును పరిశీలించిన హైకోర్టు న్యాయమూర్తి

ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టును హైకోర్టు న్యాయమూర్తి హెచ్.వి బట్టా పరిశీలించారు. శనివారం ఆదోనిలో కొత్తగా నిర్మించబోయే కోర్టు స్థలం పరిశీలనకు వచ్చిన ఆయన ఎమ్మిగనూరు కోర్టుకు వచ్చారు. న్యాయవాదులు తమకు కోర్టులో మౌలిక వసతులు కల్పించడంతో పాటు భవనాన్ని ఏర్పాటు చేయాలని, గోనెగండ్ల జుడీషియల్‌ను ఎమ్మిగనూరుకు మార్చాలని హైకోర్టు న్యాయమూర్తిని ఈ కార్యక్రమంలో , జిల్లా జడ్జి అనుమప చక్రవర్తి, జడ్జీలు శ్రీనివాస్, వాసుదేవ్, శివకుమార్, బార్ అసోసి యేషన్ అధ్యక్షుడు లక్ష్మినారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి గురురాజారావు, సీనియర్ న్యాయవాది ముజురహుల్ హక్, రషీద్, పార్లపల్లి జయన్న, నర్సారెడ్డి, వలి, హనుమంతు, సల్మాన్, నాగరాజు, డీటీ లక్ష్మణ్‌దాసు, ఆర్‌అండ్‌బి జేఈ శ్రీనివాసులు, పోలీసు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న హైకోర్టు న్యాయమూర్తి హెచ్.వి బట్ట